శ్రీ

ఆంధ్రసాహిత్య
పరిషత్పత్రిక.

కాకినాడ.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

19 వ సంపుటము
(ప్రమోదూత నామసంవత్సరము)

(Journal of the Telugu Academy.)

1930—31.

విషయసూచిక.

ప్రమోదూత నామసంవత్సరము.

ఆంధ్రసాహిత్య

పరిషత్పత్త్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౧౯ { ప్రమోదూతనామసంవత్సరము. చైత్ర వైశాఖమాసములు. } సంచిక ౧

విజ్ఞప్తి.

పరిషత్పత్త్రికకు శుక్లసంవత్సరముతోఁ బదునెనిమిదివత్సరములు నిండినవి. బాల్యము తీరి నూత్నయౌవనముచే నలరారుచున్నది. సరససాంగత్యంబును నానాశాఖాపారీణత్వమును గలిగి సహృదయామోదసంధాయిని యగునని వేఱ చెప్పనవసరము లేదు. పదునెనిమిదవసంపుటమునఁ గాళిందీకన్యాపరిణయము నందలి ద్వితీయభాగమును, ఆంధ్రధాతుమాలను బ్రకటించితిమి. ఈ పందొమ్మిదవసంపుటమున వసంతకవికృత రసాభరణమును, ఆంధ్రీకృతరసమంజరిని, షోడశకుమారచరిత్రమును బ్రకటింపఁదలఁచితిమి. షోడశకుమారచరిత్ర మసంపూర్ణముగ నుండుటచే మాయొద్దనున్న భాగములనే పరిష్కరించి పాఠకలోకమున కీయ సమకట్టితిమి. మఱియొక నూతనవిషయము:- శిష్టు కృష్ణమూర్తి శాస్త్రికవిచే రచియింపఁబడిన కారికావళినుండి చిన్నయసూరి తన వ్యాకరణసూత్రముల రచియించె నని పలువురు తలంచుచున్నారు. మదరాసులో నారాయణవసము వకుళాభరణముగారివలనఁ జిన్నయసూరిగారిచే రచియింపఁబడిన సంస్కృతసూత్రాంధ్ర వ్యాకరణమును, బాలవ్యాకరణసూత్రములకంటె విపుల మగు నాంధ్రశబ్దానుశాసనమను హాంధ్రవ్యాకరణసూత్రములను సంగ్రహింపఁగలిగితిమి. వానిని గూడ నీసంపుటముననే ప్రకటించుచున్నాము. పాఠకమహాశయు లందఱును మాపత్త్రికయందుఁ బూర్వముకంటె నత్యధిక మగు నభిమానమునుఁ గనఁబఱచి మమ్ములను బ్రోత్సహింతు రని విశ్వసించుచున్నాము.

వ॥ అ॥

అచ్యుతరాయ లెవ్వరు ?

సాహిత్యవిద్యాప్రవీణ, బులుసు వేంకటరమణయ్యగారు,
విజయనగరము.

విజయవిలాసప్రబంధకర్త యగు చేమకూర వేంకటకవి తనవిజయవిలాసగ్రంథమునఁ గృతిపతివంశమును వర్ణించుచుఁ గృతిపతిపితామహుఁ డగు చెవ్వప్పనాయకు నభివర్ణించుసమయమున-

గీ. తీవి నచ్యుతరాయలదేవి యైన, తిరుమలాంబకుఁ జెలియలై తేజరిల్లు
మూర్తమాంబను బెండ్లియై కీర్తి వెలయు, చెవ్వవిభుఁడు మహోన్నతశ్రీఁ జెలంగ.

అని చెప్పెను. ఇందువలన నచ్యుతరాయఁడు చాల గొప్పరాజనియు, నతనికిఁ దోడియల్లుఁ డగుటవలనఁ జెవ్వరాజునకుఁ గీర్తిప్రతిష్ఠలు కలిగిన వనియుఁ దెలియుచున్నది. కావున నచ్యుతరాయలు పేరెన్నికఁ గన్నవాఁడును జెవ్వనాయకుని బంధుకోటిలోనివాఁడును గావలయును.

శ్రీకృష్ణదేవరాయల యనంతరము దక్షిణాంధ్రదేశమును బరిపాలింప నాయకరాజులు నియమింపఁబడిరి. వా రందఱును శూద్రకులజులు; ఈయంశమును వేంకటకవియే-

"ప్రకటశ్రీహరియంఘ్రిఁ బుట్టి హరిమూర్ధంబెక్కి యాపాదమ
స్తకముల్ వర్ణనకెక్కుతల్లి సహజోదంచత్కులోత్పన్ననా
యకరత్నం బని యచ్యుతేంద్రరఘునాథాధీశ్వరస్వామికిన్
సకలైశ్వర్యములన్ నిజేశువలనన్ సంధిల్లఁగాఁ జేయుతన్.

అని కంఠోక్తిగఁ బల్కియున్నాఁడు.

చెవ్వప్పనాయకుని తోడియల్లుఁ డగు నచ్యుతరాయ లెవ్వరని ప్రశ్న కలుగక మానదు. ఆంధ్రసార్వభౌముఁ డగు శ్రీకృష్ణదేవరాయలకు సవతితమ్ముఁ డగు నచ్యుతదేవరాయలే యీయచ్యుతరాయ లని శ్రీలక్ష్మణరావుపంతులుగారి "ఆంధ్రవిజ్ఞానసర్వస్వము"[The Telugu Encyclopaedia]నందుఁ గలదు. మఱియు శ్రీలక్ష్మణరావుగారు రచించిన "మహమ్మదీయమహాయుగము"నందుఁ గూడ నిట్లే కల దని జ్ఞాపకము. ఈరీతినే బంధుత్వముం గలిపి నచోఁ గృష్ణరాయని జన్మవృత్తాంతమునందలి పుక్కిటిపురాణమును నమ్మి,

అతనితమ్ముఁ డగునచ్యుతదేవరాయలుకూడ పట్టివాఁడే యని యంగీకరింపవలసి వచ్చుచున్నది.

మఱియు మహమ్మదీయమహాయుగము చివర శ్రీలక్ష్మణరావుగారు శ్రీకృష్ణదేవరాయలతల్లి కులకాంతయే కాని భోగకాంత కాదని నిరూపించుచు దానికిఁ బ్రమాణముగఁ దమకు లభించిన "అచ్యుతరామాభ్యుదయ" మను గీర్వాణకావ్యమునందలి శ్లోకముల నిచ్చిరి. ఆయచ్యుతరాయలే యీయచ్యుతదేవరాయ లనియుఁ జెవ్వప్పనాయకుని తోడియల్లుఁ డనియు వారు వ్రాసిరి. అచ్యుతరామాభ్యుదయముం బట్టి చూచినచో నచ్యుతదేవరాయలతల్లి* సవతులు ముగ్గురిలోను జాల నుత్తమురా లనియుఁ, బట్టపుదేవి యనియుఁ దెలియుచున్నది. అట్టి దేవేరికొడుకు కోకనాయకవంశచూడామణికిఁ దోడియల్లుఁ డగుట పొసఁగునా ?

వీరేశలింగముపంతులుగారు తమకవులచరిత్రమున, చేమకూర వేంకటకవివిషయమున వ్రాయుచుఁ జెవ్వప్పనాయకుని తోడియల్లుఁ డగునచ్యుతరాయలు కృష్ణదేవరాయలకుమారుఁ డని వ్రాసిరి. కృష్ణదేవరాయల జననవృత్తాంతమున సందేహ ముండుటచే రాజు లెవ్వరును దమకన్యకల నాతని కీయనందున నతఁ డోకనాయకరమణీమణిని బెండ్లియాడె ననియు, నామెయం దతనికచ్యుతరాయ లనుకొడుకు కల్గె ననియు వా రాశయపడిరి.

కాని యిది సరిగా నుండునట్లు తోఁపదు. కృష్ణరాయఁడు క్షత్రియుఁడే యని ప్రమాణములు చాలఁ గలవు. అట్లు కృష్ణరాయనిజననవిషయమున సందేహము లున్నను, కృష్ణరాయులకుఁ బురుషసంతాన మున్న దనుటలోఁ బ్రమాణము లల్పములు. ఒకకుమారుఁడు కల్గెననియు, నతఁడు పిన్నవయసునందే మరణించె ననియు, నతనిమరణమునకుఁ దిమ్మరుసుమంత్రియు నతనికుమారుఁడును గారకు లని ప్రవాదము కల్గె ననియు, గొన్నిచరిత్రలవలన మనకుఁ దెలియుచున్నది. ఏ మయినను శ్రీకృష్ణదేవరాయల కున్న దనుకొన్న పురుషసంతాన మొక్కటియు బాల్యమునందే నష్టమైన దనుట నిశ్చయము. ఇట్టియెడ నచ్యుతరాయలు కృష్ణరాయని కొడుకగుట యుఁ, జెవ్వప్పనాయకుఁ డతని తోడియల్లుఁ డగుటయు సంభవింప దని చెప్పవచ్చును.

*నరసరాజు భార్యలు 1. తిప్పాంబ. 2. నాగాంబ. 3. ఓబాంబ, అందోబాంబయే పట్టపుదేవి. మా. మహమ్మదీయమహాయుగము.

రాజు నాల్గుజాతులవనితలను బెండ్లియాడుట పురాణధర్మశాస్త్రప్రసిద్ధ మగుటచే నచ్యుతరాయలతండ్రి క్షత్రియుఁ డైనను, శూద్రభార్యయం దతని కచ్యుతరాయలు కలుగుట విరుద్ధము కా నేర దని కొందఱయాశయము కావచ్చును. కాని క్షత్రియుఁడు నాల్గుజాతులస్త్రీలను బెండ్లియాడుట కధికారము లేదు. క్షత్రియుఁడు బ్రాహ్మణవనితను బెండ్లియాడరాదు. బ్రాహ్మణునికే యట్టిహక్కు కలదు. క్షత్రియుఁడు క్షత్రియాదిజాతిత్రితయజాతకన్యలం బెండ్లియాడవచ్చు నని యందు రేమో? అట్లు జరుగువివాహములు గ్రంథస్థములే కాని యాచారమున నేకాలమునఁ గలవో మన మెఱుఁగము. మనకు లభించిన చారిత్రకవిషయములలో నట్టివి యున్నటులు మనము చూడలేదు. కావున దానిని బ్రమాణముగఁ దీసికొనుట సరికాదు.

మఱి యొకవాదము- చెవ్వప్పనాయకుఁడు నాయకకులజుఁ డైనను, రాజ్యనిర్వహణముం జేయుచుండుట నతఁడు క్షత్రియసమానుఁడు కావున నతఁడు మూఁడుజాతులస్త్రీలను బెండ్లియాడవచ్చు నేమో యని- కాని, రాజ్యనిర్వహణమాత్రమున శూద్రుఁడు క్షత్రియుఁ డగుట సంభవించునా? అపుడు క్షత్రియవనితలఁ బెండ్లియాడ వీలగునా? ఆంధ్ర దేశమున రెడ్డిప్రభుత్వకాలమున రెడ్డిరా జెవ్వరైన క్షత్రియవనితను గాని, వైశ్యవనితను గాని పరిణయమాడినట్లు మనము చెప్పఁగలుగుదుమా? ఇయ్యది యుక్తికిఁ గాని యనుభవమునకుఁ గాని, సరిపడలేదు. ఇంతకుఁ బూర్వము నిరూపింపఁబడిన వాదమునఁ బురాణాదు లొకటి రెం డనుకూలించునేమో కాని యిం దట్టి గ్రంథస్థప్రమాణమును లేదు. కావున, నీవాదమును సరిగా లేదని తోఁచుచున్నది.

పైకారణములఁబట్టి విజయవిలాసకృతిభర్త యగురఘునాథనాయకుని తాత యగుచెవ్వప్పనాయకుఁడు కృష్ణరాయనితమ్ముని తోడియల్లుఁ డని చెప్పి యచ్యుతదేవరాయలకుఁ గళంక మారోపించుట, కృష్ణరాయని జననవృత్తాంతమున సందేహము నకారణముగఁ జొప్పించుట బాగులేదు, గావఁ, జేమకూర వేంకటకవిగారి యచ్యుతరాయ లచ్యుతదేవరాయలకంటె భిన్నుఁ డని చెప్పవలెను.

దక్షిణాంధ్రరాజులచరిత్ర నాకు లభింపకపోవుటచే వారిలో (నాయకరాజులలో) నచ్యుతరాయ లనునాతఁ డొకఁ డున్నాఁడో లేఁడో నిశ్చయము

గఁ జెప్పఁజాలను. కాని విజయవిలాసముఁబట్టి వేఱొకఁ డుండియుండవలెనని తోఁచక మానదు. అతఁ డొకగొప్పనాయకరాజై యుండవలెను.

కావునఁ బాఠకు లగుపండిత ప్రకాండులు దక్షిణాంధ్ర నాయకరాజుల చరిత్రను బాగుగ విమర్శించి ప్రమాణముల సేకరించి, అనేకవిధములగు దుర భిప్రాయములకుఁ దావు నిచ్చి, మనలను వంచించి యజ్ఞాతవాస మొనర్చు నా యచ్యుతరాయ లెవ్వరో, యతఁ డేకాలమునాఁటివాఁడో విమర్శించి యీ యాంధ్రసాహిత్యపరిషత్పత్రికయందే యొకవ్యాసమును బ్రకటింపవలె నని వినయపూర్వకముగ వేఁడుకొనుచున్నాను.

కవితాశక్తి.

కవిభూషణ:—శతావధాని దోమా వేంకటస్వామిగుప్తగారు.

మ. కవితాశక్తి నుతించి పల్కుటకు శక్యంబౌనె యెవ్వారి కా
భవజూటాటవికాస్థలీప్రవిలుఠత్స్వర్వాహినీవేగసం
భవదుత్తుంగఘుమంఘుమారవముతో వాదంబు గావించు మే
ల్జవముం జెంది సభాస్థలీబుధులకున్ సంతోషముం గొల్పుటన్. ౧

మ. కవితాశక్తి నుతించి పల్కుటకు శక్యంబౌనె యెవ్వారి కైం
ద్రవనోదారసుధాసరోవరసువర్ణాబ్జావళీకర్ణికా
ళివినిర్యన్మకరందబిందువితతిన్ లెక్కింపఁ బోనట్టి మే
ల్పవులం దేల్చి సుధీజనంబుల కొగిన్ సంతోషముం గూర్చుటన్. ౨

మ. కవితాశక్తి నుతించి పల్కుటకు శక్యంబౌనె యెవ్వారికే
నవురా! నాఁగ దిగంతకాంతశరచంద్రాహీనడిండీరకీ
ర్తి వెసం గూర్చి ధరావరోత్తమశిరశ్శ్రేణీమణీమాన్యతం
భువినిం గొల్పి యముక్తినిం బరమునం బూన్చిం దగం జేర్చుటన్. ౩

మ. కవితాపద్మముఖీమనోహరుఁడు పీఁకన్ స్వీయమాహాత్మ్యతమం
దువహిం జెందక యుం దిరస్కృతి గనుం బో! యేఁడో యవ్వాఁడు తా
భువి నేళాతపవారణంబుగను బ్రోపుం జేయువాఁ డౌత మా
నవునాయుంచు ను లెక్కకుం గొనఁడు; నుత్యంబుల్ కవిత్వోద్ధతుల్. ౪

శా. కైతంబందలి యందచందముల వేడ్కం జెందుచుం జొక్కి యుం
జేతోమోదము నొందువారలకు నీసింభూష్మరప్రావృతో
క్త్వీతాటంకపతీకవిత్వ మెదకున్ జెక్కింపుగాదన్నచో
బాతిల్లంగవితామహత్త్వ మెవరున్ వర్ణింపఁగా నేర్తురే. ౫

ఉ. లలితకళావతంస మయి ప్రాజ్ఞజనాళికి సన్నుతంబునై
విలసదపూర్వనాకపదవీవనికాకనకాబ్జకర్ణికా
గళదమృతోపమానమనుగణ్యతఁ జెందుకవిత్వకీర్తికిన్
విలువగ నెల్లసంపదలు వేచ్చియు నేని క్రయంబుఁ దీర్తుమే? ౬

శా. సామ్ముల్ గోరదు సీర లారయదు నేసిద్ధాంతగేహమ్ము సి
ద్ధమ్ముం జేయఁ బనుండదున్ బొరుగువాదాలుండ నైనన్ సమ
స్తమ్మున్ లోఁబడఁ జేసి సర్వదిగుదాత్తవ్యాప్తసత్కీర్తిలా
భమ్ముం గొల్పును; గైతఁ బోలె సుఖలాభం బేది సంధించెడిన్. ౭

మ. ధనమున్నన్ నిహసౌఖ్యలాభముల నందన్వచ్చు; దానంబు లి
చ్చిన ఖర్చౌ, దనమున్నచోఁ బరమునం జెందందగున్ ముక్తి; కా
ని నిగారంపుఁగవిత్వమెంతయును నిర్ణిద్రైహికాముష్మికో
దునిరాకమ్య సుఖంబులం గొలుపు నుశ్లోకంబు సంధించియున్. ౮

శా. బాలుండుం బసరంబుఁ బాము పని భావంబందు గానంబులోఁ
లీలన్ గాంచి ముదంబునొందు; నయినం జెన్నౌ కవిత్వప్రభా
శీలం బాసకలంబెఱుంగు ప్రభువే శ్రీకంఠుఁడేనిం గడున్
వాలాయం బిదమిత్థమంచుఁ బలుకన్ వర్తిల్లనే శక్యమై? ౯

(ఈపద్యము లపుడపుడు రచించినవి.)

మారుతి స్తవరాజము.

శతావధానులు, రామకృష్ణ సీతారామసోదరకవులు. గజ్జలకొండ.

శ్రీరఘురామపాదసరసీరుహభృంగపతీ! సమస్తదే
వారిచమూసమూహకుధరాధిపహేతి! మహోన్నతాకృతీ!
దూరితభక్తభీతి! పరితోషితవారిజసూతి! నిత్యశృం
గారవిభూతి! భాస్వరదఖండకృపామతి! ప్రోవుమారుతీ! ౧

ఉ. ఆతతభక్తిమ్రొక్కెద దయారతి! భూమిసుతాముఖాంబు
జద్యోతి! రణావనీవిజితశూరతతీ! దశకంధరాద్రిభి
ద్ధేతి! నిరస్తసంసృతి! నగేశసమాకృతి! శ్రీమదంజనా
సూతి! యశోవిభూతి! పరిశుద్ధమతీ! రిపుఘాతి! మారుతీ! ౨

ఉ. ధీర! యుమాకుమార! వనధిప్రతిమానగభీర! దుష్టసం
హార! మరుత్కిశోర! కలుషానలవార్షికధార! సత్యసం
చార! సువర్చలాహృదయసారసబంభర! సర్వసద్గుణా
ధార! యశోకకాననవిదార! మహారణశూర! మారుతీ! 3

ఉ. సంగరరంగదుర్మదనిశాచరశూర శిరస్సరోజసా
రంగ! దయాంతరంగ! పరరాజవిభూతితమఃపతంగ! వ
జ్రాంగ! మహాసురాళిదురహంకృతిభంగ! యుమాముఖాబ్జసా
రంగ! నిజాశ్రితాఘపవనార్భకపాళిభుజంగ! మారుతీ! ౪

ఉ. బాల! కృపాలవాల! పరిపంథిగణాటవికీల! దుర్మదా
భీల! జగద్విశాల! పృథివీవరసన్నుత సత్యశీల! ధీ
లోల! ధృతోగ్రశైల! బుధలోకమనోరథపాల! దీర్ఘలాం
గూల! ధగద్ధగద్ధగితకోటిదివాకరపాల! మారుతీ! ౫

ఉ. అక్షకుమారముఖ్యదనుజావళిగంధగజేంద్రబాలహ
ర్యక్ష! ధరాత్మజాధిపపదాంబుజసేవనదక్ష! భక్తసం
రక్ష! కృపాకటాక్ష! ఖరరాజచమూపతిశిక్ష! వానరా
ధ్యక్ష! సమస్తభక్తనికరావనినిస్తులదీక్ష! మారుతీ! ౬

ఉ. ధన్య ! సమస్త దానవవిదారణదక్షకపీశలోక మా
ర్ధన్య ! జగచ్ఛరణ్య ! మునిరాట్కులమాన్య ! మహాఘవహ్నిప
ర్జన్య ! అగణ్యపుణ్య ! పరిరక్షితవారిజగర్భదేవరా
జన్య ! వశీకృతారిమదసైన్య ! విశోషితదైన్య ! మారుతీ ! ౭

ఉ. దండము నీకు దీనజనతాఘనతాపవితానకంజవే
దండ ! ప్రచండవేగపరితశ్శకలీకృతభూతకాండ ! బ్ర
హ్మాండకటాహపూర్ణభయదాకృతికాంతి వినిర్జితోగ్రమా
ర్తాండ ! మునీంద్రవంద్యతరుణారుణపద్వసజాండ ! మారుతీ ! ౮

ఉ. హృద్యకవిత్వవేద్య ! విబుధేశభవామయపాళిదేవతా
వైద్య ! దశాననాద్యసురవర్గరణాగ్రనిశాతమార్గణా
ఛేద్య ! విదారితారిజనవిస్మృతమారణవిద్య ! పండితా
రాధ్య ! సుధారసోపమవిరాజితవాగనవద్య ! మారుతీ ! ౯

ఉ. వానరశూర ! శూరగణవర్ణితదోర్యుగసార ! సారవి
జ్ఞానవిచార ! చారకులనాయకభంజనధీర ! ధీరదై
త్యానలవర్షధార ! కుధరాత్మజనందితవీర ! వీరగా
రీనకుమార ! మారజనకేడ్యవచోమృతసార ! మారుతీ ! ౧౦

గ్రంథస్వీకారము.

(1) ఆంధ్రభారతకవితావిమర్శనము:- (Studies in Andhra Bharata) కోరాడ రామకృష్ణయ్య ఎం. ఏ. గారిచే రచియింపఁబడినది. ఆంధ్రపత్రికా ముద్రణాలయమున- ముద్రింపఁబడినది. వెల 2—0—0

ఈగ్రంథము మద్రాసువిశ్వకళాపరిషత్తులో గ్రంథకర్తగా రొనర్చిన పరిశోధనఫలిత మని పీఠికయందుఁ దెల్పఁబడినది. ఆంధ్రవాఙ్మయమున మహాభారత మగ్రస్థానము నలంకరించుచున్నది. భాషాస్వరూపనిర్ణయమందును శైలియందును,రచనానైపుణ్యమునందును నమూల్యమై ప్రబంధకవులకుమార్గదర్శకమై ప్రమాణగ్రంథముగ నొప్పుచున్నది. అట్టిగ్రంథమును బాగుగ విమర్శించి నన్నయతిక్కనలనాఁటి యాంధ్ర భాషాస్వరూపమును నిర్ణయింపవలసియున్నది. వారిగ్రంథరచనాపద్ధతుల నెటులు తరువాతిప్రబంధకవు లనుకరించిరో, మహాభారతమున కట్టిలోకోత్తర ప్రశస్తి యెందువలనఁ గలిగినదో భాషాభిమానము గల ప్రతియాంధ్రుఁడును జర్చించి తెలిసికొనవలసియున్నది. మ॥ సూర్యనారాయణశాస్త్రిగారు రచియించిన మహాభారతవిమర్శన మను గ్రంథము వావిళ్లవారిచే ముద్రింపఁబడియున్నది. కాని యందు విపుల మగు చర్చ గానరాదు. గ్రంథకర్తగారు తాము విశ్వకళాపరిషత్తునందుఁ బరిశోధనల జరుపుచు భారత విమర్శనమును రచియించుచు విపుల మగుగ్రంథమును మనకొసఁగినందులకు మన మభినందింపవలసియున్నది.

ఈగ్రంథమునఁ బ్రథమాధ్యాయమున భారతమునకుఁ బూర్వవాఙ్మయస్వరూపము చర్చింపఁబడినది. శాసనములందలి యాంధ్రభాషాస్వరూపము నిరూపింపఁబడినది. కాని నన్నయకుఁ బూర్వమునఁ గలగ్రంథములు మన కెవ్వియును లభించియుండలేదు. అట్టిగ్రంథములెవ్వియును లేవని యనేకులు విశ్వసించుచున్నారు. నన్నెచోడఁడు నన్నయకుఁ బూర్వుఁడని కొందఱును, అర్వాచీనుఁడని కొందఱును వాదములు సలుపుచున్నారు. శాసనములు భాషాస్వరూపనిర్ణయమునం దుపకారకములనీ మన మంగీకరింపవలసియున్నది. అయినను గేవలము వానిమీఁదనే యాధారపడి భాషాస్వరూపనిర్ధారణ మొనర్చుట సమంజసము కాదని మాయభిప్రాయము. తాళపత్రగ్రంథములయందును మన

కట్టువిషమసమస్యయే యుదయించుచున్నది. ప్రాచీనగ్రంథములయందలి ప్రయోగముల వైచిత్ర్యము భాషాస్వరూపమో, లేఖకప్రమాదమో యిదమిత్థమని నిర్ణయింప వలను లేదు. ప్రథమాధ్యాయమున గ్రంథకర్త చర్చించినవిషయములు విమర్శనీయములు. తెలుఁగువారు మధ్యపరగణాలలోని తేల్ నామకనదీప్రాంతవాసు లగుటచే నాపేరు వచ్చినదనియుఁ, దరువాత, త్రిలింగ, త్రినగ శబ్దములనుండి యుత్పత్తి కల్పింపఁబడిన దనియు వ్రాసినవిషయము ప్రమాణములపై నాధారపడియుండ లేదు.

రెండవ యధ్యాయమున భారతరచనాకాలమున మతస్థితి దెలుపఁబడినది. జైనబౌద్ధమతవిజృంభణము నడచి హిందూమత పునరుద్ధారణమునకై చోళులు, పల్లవులు మొదలగువారు ప్రయత్నములు సల్పినకాలమునందు భారతాంధ్రీకరణ మొనర్పఁబడిన దనియు, నన్నయ మూల మగు సంస్కృత భారతమునకంటెఁ దనయాంధ్రీకరణమున వైదికమతమును విశేషముగఁ బ్రశంసించె ననియు నిరూపింపఁబడినది. అరణ్యపర్వశేషభాగము, ఎఱ్ఱాప్రెగడ స్వతంత్రకవిత్వమా లేక శిథిలభాగపూరణమా యను విషయమును జర్చించి గ్రంథకర్త యెఱ్ఱాప్రెగడ తనకవిత్వమునందుఁ దిక్కన ననుసరించిన సందర్భములఁ బొందుపఱిచి, యారణ్యపర్వభాగము, ఎఱ్ఱాప్రెగడ స్వతంత్రవిరచితమే కాని శిథిలభాగపూరణము గానేర దని నిర్ణయించియున్నారు.

మూఁడు నాలుగు అధ్యాయములందుఁ దిక్కనకవిత్వ విమర్శన మొనర్పఁబడినది. తిక్కనశైలి, రసపోషణము, భావములు, పాత్రోచితసంభాషణాదికములు విరాటపర్వమునుండి యుదాహరణములతోఁ జర్చింపఁబడినవి. మూఁడవయధ్యాయమున తిక్కన యాంధ్రీకరణపద్ధతి వివరింపఁబడినది. గ్రంథకర్తకు విరాటపర్వము దక్క ప్రమాణ మగుసంస్కృత భారతము లభింపమింజేసి విరాటపర్వమునుండియే యుదాహరణములఁ గైకొంటి నని పీఠికయందుఁ దెలిపియున్నాఁడు. తిక్కనార్యుని యాంధ్రీకరణమునకును సంస్కృతభారతమునకును జాల వ్యత్యాసము గలదు. అట్లె యాంధ్రమునఁ గల యాంధ్రీకరణము లన్నియు స్వతంత్రములే. శ్రీనాథుని శృంగారనైషధరచనాతత్త్వమును గాంచిన నిది విస్పష్ట మగును. భావం బుపలక్షించియు, రసంబు పోషించియు,... ... ...ఔచిత్యం బాదరించియు, ననౌచిత్యంబు పరిహరించియు,. ......' రచించితి నని నైషధమున శ్రీనాథుఁడు చెప్పుకొనియు

న్నాఁడు. తిక్కనసోమయాజియు మూలగ్రంథమును దన యిష్టానుసారము రసపోషణమునకై మార్చి యాంధ్రమహాభారతమును రచించినాఁడు. మూలమగుసంస్కృతభారతము ప్రథమమున 28000 శ్లోకములు గలిగి జయమను పేరితో వ్యవహరింపఁబడుటయు, తరువాత భారతము మహాభారతమునై లక్షయునిరువదినైదువేలశ్లోకములై యుండుటయు మనకు విదితమే. భారత మన్ని పెక్కుమార్పులను జెంది, నైజస్వరూప మెట్టిదియో తెలియుటకు వీలులేనిస్థితిలోనుండుట భారతీయుల దురదృష్ట మనియే చెప్పనగును. శ్లోకములుమాత్రమేగాక యధ్యాయములును జేర్పఁబడినవి. మూలభారతమును సంస్కరించి ప్రకటించుటకై పూనాపట్టణమున భండార్కరుసమితివారిచేఁ బ్రయత్నమొనర్చఁబడుచున్నది. రామకృష్ణయ్యగారు తిక్కనయాంధ్రీకరణమును విమర్శింపుచు, సంస్కృతభారతమునందలి కథాభాగమును మార్చినస్థలములనందును తిక్కన రచనానైపుణ్యము వెల్లడియగుచున్నదని నిరూపించుటకు విశేషశ్రమపడియున్నారు. కొన్నితావులఁ దిక్కనయాంధ్రీకరణము ననుసరించి మూలభారతము దాక్షిణాత్యప్రతుల సంస్కరింపఁబడిన దని నిర్ధారణము మొనర్చినారు. ఇవి యతిశయోక్తు లనియే చెప్పవలసియున్నది.

మూలభారతమును మార్చిన ప్రతిఘట్టమునందును దిక్కనయే యతిశయించె నని మనము నిరూపింప నవసరము లేదు. సంస్కృతభారతకవుల యుద్దేశమును తిక్కనయుద్దేశము నొక్కటి గావు. తిక్కనయాంధ్రీకరణము, హృద్యమై హృదయంగమమై పొలుపారుచున్న దనుటయే మనకుఁ గావలసినది. తిక్కనకవిత్వమునుగూర్చి యాంధ్రలోకమున వేఱభిప్రాయము లే దని కంఠోక్తిగాఁ జెప్పవచ్చును.

నాల్గవయధ్యాయమున గ్రంథకర్త తిక్కన కళాచాతుర్యమును విశదీకరించుటకై ప్రయత్నమొనర్చియున్నారు. తిక్కన రచియించిన భారతాంధ్రీకరణము నందు, విరాటపర్వ మగ్రస్థానము నలంకరించుననుటలో సందియము లేదు. కాని మిగిలినభాగములనుండి కూడ నుదాహరణములఁ గైకొనినబాగుగనుండియుండు నని తోఁచెడిని. తిక్కనయందు మనము ముఖ్యముగ గమనింపవలసిన విషయములగు, నాటకరచన ననుసరించు భావప్రకటనము, కథావస్తుసంఘటనము, ఔచిత్యప్రదర్శనము, నవవిధభావప్రదర్శనముల కనుకూలమగు

శైలియు, పాత్రపోషణమును మహాభారతమునం దంతయు సంపూర్ణముగఁ బ్రదర్శింపఁబడియున్నది.

మఱియొక విషయము:—వాగనుశాసనుఁ డగు నన్నయభట్టు కవిబ్రహ్మనాఁబను తిక్కన సోమయాజి వీరలలో నెవర గ్రగణ్యులను విషయమున భిన్నాభిప్రాయము గలదు. ఎఱ్ఱాప్రెగడకు వీరిరువురకు దరువాతి స్థానమొసంగి యున్నారు. ఆంధ్ర భారత కవితావిమర్శన మనుపేరి గ్రంథమును రచింపుచుఁ దిక్కనకవిత్వ విమర్శనము మాత్రము విపులముగ నొనర్చుటచే గ్రంథప్రాశస్త్యమున కొక్కింత కొఱంత వాటిల్లిన దని చెప్పక తప్పదు. నన్నయ యెఱ్ఱాప్రెగడలకును నిగ్రంథమునఁ దగినస్థాన మీయ వలసియున్నది. అదెట్లున్నను, ఈ గ్రంథమును రచించి యాంధ్రలోకమున కుపకారమొనర్చిన గ్రంథకర్త ప్రయత్నము సర్వజనాదరణీయ మనియే చెప్ప నగును.

(2) స్వప్నయాత్ర—ఇది 168 పుటల (క్రౌను) అఖ్యాయిక. కడప మ్యునిసిపల్ హైస్కూలునందుఁ బ్రధానాంధ్రపండితులు జనమంచి శేషాద్రిశర్మ గారిచే రచియింపఁబడినది. ఇందలికథ, స్వప్నమూలకము. "ప్రస్తుత మీ గ్రంథకర్తను గృపాపరతంత్రుఁ డైన శ్యామసుందర చక్రవర్తి హిమాలయమునకు బిలుచుకొనిపోయి యందుఁ గల మహనీయస్థలములం జూపి యందు మహర్షులు సంభాషించున ట్లొనర్చి దానిమూలమునఁ దనభక్తులకుం గలసందేహంబు తొలఁగజేసెను. పామరులు నస్తివిషయములు సత్యములు గా వనియు, మాయావులు పల్కుమాటలు విశ్వాస ముంచఁదగినవి కా వనియు వానిని నమ్మిన బాగుపడఁ జాల రనియు స్పష్టము గావించెను.........మహామునుల సంభాషణములే యిందుఁ గలముఖ్యవిషయములు. వారి యాశయములే యిందుఁగలవు......మొత్తముమీఁద నీయాఖ్యాయిక భక్తిని మతాభిమానమును గలిగించును. అని "కాశ్యపుఁడు" గ్రంథప్రారంభమున వ్రాసియున్నాఁడు. వెల 1-0-0. చెన్నపురము, వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండు సన్సువారి యొద్ద దొరకును.

(3) నీతిసింధువు—ఈయాఖ్యాయికను, పై శేషాద్రిశర్మగారే రచియించిరి. పై వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండు సన్సువారే ప్రకటించిరి. 167 పుటలు (క్రౌను) 12 తరంగములుగలది (నవల), "కాశీనగరమున హనుమద్ఘ

ట్టమున నివసించిన నామిత్రులు బ్రహ్మశ్రీ రాదకొండ అన్నయ్యశాస్త్రిగారు కొన్ని యాఖ్యాయికలను వ్రాయ నన్నుఁ బ్రోత్సహించుటయే గాక వానికి వలయు సాధనముల వ్రాసియుఁ బంపిరి. అందొక్క కథ నాశ్రయించి దీనిని వ్రాసి నీతిసింధు వని నామకరణము చేసితిని. ఇందుఁ బ్రధానముగా స్వేచ్ఛాచారపరాయణులు తుదకు దుఃఖముల పాలగుదు రనియు శాస్త్రాచారముల నవలంబించి సత్యసంధులై తగువారు గౌరవము నొందుదు రనియు నీతిద్వయము పొడకట్టు." అని శర్మగారు తమ నవీనసమాలోచనములో లిఖించిరి. ఏవో కొన్ని పేరులు మార్పఁబడినవి, గాని కథ యంతయు జరిగినదేనఁట. నలువది యేండ్లకు నించుమించుగాఁ దగుకాలమునఁ గలకథయఁట- వెల రు 1-0-0.

(4) ఆంధ్ర వాఙ్మయసూచిక — (ముద్రితాముద్రిత గ్రంథములపట్టిక) ఆంధ్రగ్రంథమాల- ౧౧-వ గ్రంథము. బ్ర॥ శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు ప్రకటించినది. ఆ 1927 సంవత్సరము చివరవఱకు ముద్రితములయిన ఆంధ్రగ్రంథములయు, ఆంధ్రసాహిత్య పరిషత్తు పుస్తకభాండాగారమున, తంజావూరు సరస్వతీ పుస్తకభాండాగారమున, చెన్నపుర ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమునఁ గల యముద్రితాంధ్రగ్రంథముల యకారాదిసూచికయు నిందుఁ జేర్పఁబడినది. దీనికి నాగేశ్వరరావుపంతులుగారు వ్రాసిన బ్రహ్మాండమైన 108 పుటలపీఠిక యలంకారముగా నున్నది. ముద్రితగ్రంథములకును ముద్రితగ్రంథకర్తలకును అకారాది సూచిక గలదు. గ్రంథముల విషయవిభాగము చేయఁబడినది. ఈ గ్రంథ మాంధ్రలోకమునకు నిధివంటిది. వెల 2-0-0 చెన్నపురి, ఆంధ్రపత్రికాకార్యాలయమున దొరకును.

(5) ధర్మపాలుఁడు — ద్వితీయభాగము, ఆంధ్రప్రచారిణీగ్రంథమాల ౬౧వ గ్రంథము. చరిత్రాత్మకమైననవల. రాఖాలదాసబంధోపాధ్యాయవిరచితమునకు వేమల సత్యనారాయణశాస్త్రిగారి యాంధ్రీకరణము. వెల ౧-౮-౦

(6) రహస్యశోధనము—(డిటెక్టివునవల) ఆంధ్రప్రచారిణీగ్రంథమాల ౬౨ వ గ్రంథము. భూతగృహమును రచించిన గుంటి సుబ్రహ్మణ్యశర్మగారు, (కళ్యాణమర్గము) గ్రంథకర్త. వెల 1-8-0 ఇదియును పైగ్రంథమును పిఠాపురములో ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయములో దొరకును.

(7) ఆండాళ్ తిరుక్కళ్యాణము—శ్రీవ్రతము- తిరుప్పావై-, తులసీపూజ- విద్వాన్ నారాయణవనము కూరత్తాళ్వారయ్యంగారిచే విరచితము.

ఇది యొక సమరస గ్రంథము; నీతిదాయకము. ఇందుఁ ఐకమత్యము, పాతివ్రత్యము, స్వాతంత్ర్యము, దేవభక్తి, చరిత్ర, భారతీయుని దేశసంబంధము, మొదలగు విషయములు గాటపట్టయి భక్తిరసంబును దెలుపుచున్నది- దీనియందంతర్లక్ష్యము జనులలోఁ గలిసికొలుకనము, పనిచేయనివారిని బనికిఁబురికొల్పుట, ఐహికవిషయము, భాగవతసేవామూలకముగా భగవత్సేవ... ఇది యాబాలగోపాలము చదువఁ దగినది. ఆండాళ్ తిరుక్కల్యాణము వచనము, శ్రీవ్రతము పద్యములు-తులసీపూజ కల్యాణిరాగముతోడి ద్విపద. వెల 0-4-0 కావలసినవారికి నారాయణవనము పశుపాభరణముగారియొద్ద- 22 పచ్చప్పమొదలివీధి, కోమలేశ్వరముపేట చెన్నపురిలో దొరకును.

(8) గణోదయము—(హరివిలాసము) అను నీలాపనిందానివారణము. ఇది గోదావరిజిల్లాలోని కొమరిపురి (రామచంద్రపురము తాలూకాలోనిది), నివాసులు, "అభినవపోతరాజు బిరుదాంకితులు శ్రీమాన్ చిలకమర్తి నారాయణకవిగారిచే రచియింపఁబడినది. ఈకవి పందొమ్మిదవ శతాబ్దములో నున్నవాఁడు. ఈగణోదయమే కాక యీకవి భాగవతదశమస్కంధపూర్వభాగము (యక్షగానము) శ్రీవేణుగోపబాలశతకమును గూడ రచించెను. ఈయన సంచారకవి. అందందు వీరు వినిన గ్రామ్యదేశీయపదముల నక్కడక్కడఁ దమకవిత్వములోఁ జేర్చిరి. మఱియు వీరు చాటుధార లనేకములు రచించిరి. తమపొలములో తృణరాజి యధికముగా నున్నదని యధికారులతోఁ జెప్పు సంబంధమున, తృణరాజిసీసమాలిక యనిచెప్పిరి. 20 చరణములలో "అమడ తుత్తురు కౌడ యుత్తపత్తి గురుకు గాడిదె గడపరి కాకివేప" ఇట్లు తృణరాజిపేరులతో నిండియున్నది. గణోదయము కవిత్వము ఆంధ్రగీర్వాణ పదములు సమానముగాఁ గలిగి యమకములలో నిండియున్నది. భాష చక్కగానున్నది. మూఁడాశ్వాసములు. సుమారు మున్నూఱుపద్యములు గలవు. మచ్చునకై కొన్ని పద్యములు :—

క. నందా వినఁగందాఁ గన, నందా నీమతికి నవ్వ నందా ధరకుం
గుందా పొందా నేయిది, కందా నిందాను నీలకందాఘనచా.

శా. ఘంటాకాహళశంఖదుందుభిమృదంగధ్వానముల్ హెచ్చి మి
న్నంటం దత్పురి రాజమార్గమున నొయ్యారంబు దీపింప నా
వెంటన్వచ్చెడి దంభవేషహరిఁ బ్రాహ్మీణ్యాళిబుతోఁ గాంచె మ
క్షోణిం గప్పున నుంచు మేటి యనురాగంబుప్పొంగై తగన్.

ఉ. తప్పున నెప్పుడుప్పరిన తప్పని యప్పరమేశు గొప్పగాఁ
జెప్పిన మెప్పుగాదు మఱి చెప్పనిచొప్పది రప్పుపోదు నీ
వొప్పులకుప్పవౌచు నెద నొప్పక యాతనిఁ ద్రిప్పఁ దప్పఁగాఁ
గప్పవశంబె కప్పినను గప్పునె యిప్పని దెప్ప నేటికిఁ.

చ. తనతనయామణి స్తనిని దానవవైరికి నాతఁ డిచ్చు న
వ్వనరుహపత్రలోచనుఁ డవారితదోషముచేతఁ గ్రమ్మరన్
జనపతి కమ్మహేంద్రము నొసంగి సరోరుహనేత్రఁ గైకొనన్
ఘనుల విరోధ మెగ్గగుచుఁ గన్పడకుండఁగ రిత్తవోవునే.

(9) వేణుగోపబాలశతకము—ఇదియును బైనారాయణకవి రచించినది యే. వేణుగోపాలశతకము, రామలింగశతకములవంటిది. దీనికిఁ దూటిశతకము మడుగుశతకము ననుపేరులు గలవు. చాటుధారగాఁ జెప్పినాఁ డనుకొను తృణారాచ సీసమాలిక నీశతకములో 88 పద్యములు క్రిందఁ జేర్పఁ బడినది. శతకమును రచించుటకుఁ గారణము లగు రెండుపద్యములు మచ్చుచూపుచుఁడు.

సీ. తొలుతఁ గాశ్యపుఁడేల తుల్యానదిని దెచ్చె నీయూరఁ గాఁపురం బేలవచ్చె
నేట మాతాత యిల్లేల గల్గఁగ మెచ్చె దానికై యేల మాతండ్రి నచ్చె
స్థలదాత యేటిలో స్థల మేల మాకిచ్చె నింటి చెంగట మడుగేల హెచ్చె
నింటిస్థలంబేల యేటను బడఁజొచ్చె మేటినీరున నేల మెరక విచ్చె
నేమి యంటినో నీమన సేలవిచ్చె, నేటిలో నీరు మాఱయుష్ట నేల వ్రచ్చెఁ
గాన నాయందు నీకేల కరుణవిచ్చెఁ, గోమరపురిపాల శ్రీవేణుగోపబాల.

సీ. అతిభీతి మతికిఁ జేయఁ దోషంగనీయేలు మడుగుతో మత్తిమత్తిమాకుఁ బోరు
మున్నీరు తెగఁబాఱు మొనసియుండులనీరు గగనమంటునుదరంగములబారు
భూరిప్రవాహంబు లూరిలోనికిఁ జేరుఁ గనుఁగొనభయదమైకాంచుహోరు
తొల్లి యెందును లేదు తూటిలోఁ గలతీరు నిగిడి మమ్ములఁ జేరనీయదూరు
వీరు గనకున్న లేరు వేమాఱు నేరు, వారు మీరును రక్షింపఁబోరు రారు
వసుధ నెవ్వారుఁ గారు నీవంటివారు, కోమరపురిపాల శ్రీవేణుగోపబాల.

ఈ రెండుపుస్తకములును గాకినాడవాస్తవ్యులు అమరవాది వేంకటాచార్యులుగా రొసంగినవి.

కవిదర్పణచ్ఛందము.

(కీ. శే. పక్కి వేంకటనరసయ్యకవిరచితము.)

-కుప్పిలి నరసింహము-

ఈకవితల్లజుఁడు క్రీ. శ. 1800 ప్రాంతమున విజయనగరమునకుఁ జేరువనున్న కోరాడగ్రామములో జన్మమునొందెను. ఇతఁడు శిష్టకరణసంజాతుఁడు; భారద్వాజసగోత్రుఁడు; నారాయణమంత్రిపుత్రుఁడు. కోరాడలోఁ బ్రాథమికవిద్య ముగిసినతోడనే విశాఖపట్టణములోని యల్లిపురముఁ జేరెను. అచట మహామహోపాధ్యాయ శ్రీపరవస్తు వేంకటరంగాచార్యులయ్యవారులుంగారి జనకులు, సర్వశబ్దసంబోధినీకర్తలునగు శ్రీమాన్ శ్రీనివాసాచార్యులయ్యవారులుంగారి నాశ్రయించి సంస్కృతాంధ్రములయం దత్యంతపాండిత్యము సంపాదించెను. మాతృభాష యగునాంధ్రభాషతోఁ గూడ బహుభాషల నభ్యసించినభాషాభిమాని. ఇతఁడు వైష్ణవమతాభిమాని; తనగ్రంథముల నన్నింటిని భద్రాద్రిరఘురాముని కంకిత మొసఁగెను. ఈతనికవిత్వము సలక్షణమై, మృదుమధురమై, మనోహరముగ నుండును. ఇక్కవివిరచియించినకృతులు:-1. శకుంతలాపరిణయము, 2. అమరపదకల్పద్రుమము, 3. నారాయణస్తవము, 4. మదనసాయకాపరిణయము, 5. నారాయణశతకము, 6. కుమారీశతకము- ఈవిద్వత్కవిగ్రంథముల నన్నింటిని నాంధ్రు లెఱుఁగకపోయినను కుమారీశతకమును మాత్ర మెఱుఁగని వా రుండరు. కవిదర్పణచ్ఛందమునఁ గవి తనసూక్ష్మబుద్ధిఁజూపించెను. ఇయ్యది ప్రాథమికవిద్యార్థుల కనువుపడని దైనను పండితులకుఁ బ్రౌఢిఁజూపకమానదు. విశాఖపట్టణ క్రైస్తవోన్నతపాఠశాలప్రధానాంధ్రోపాధ్యాయుఁడై యుండి తనగ్రంథముల నాంధ్రసారస్వతమున కర్పించి క్రీ. శ. 1860 ప్రాంతమున వేంకటనరసకవి కీర్తిశేషుఁడయ్యెను.

క్రీ. శ. 1836 న మనకవిరచియించిన శాకుంతలాపరిణయాద్యనేకగ్రంథముల నిటీవల వారికుమారుఁడు, కీర్తిశేషుఁడు నగు పక్కి సూర్యనారాయణగారచ్చొత్తించిరి. ఈసూర్యనారాయణగారాంగ్లమునఁ బ్రవేశపరీక్షఁ దేలి గీర్వాణాంధ్రములఁ గూడ నభ్యసించిరి. వీరికిఁ బుత్రసంతతి లేదు. సూర్యనారాయణగారిభార్యయుఁ బుత్రికయు మాత్ర మిప్పటివఱకు నల్లిపురమున సజీవులై యున్నారు.

కవిదర్పణచ్ఛందము.

క. వనచరవనచరవిప్రా
వనిపద్వయబుద్ధకలికివరపురహరవా
గినమోమావాగవికవి
శనిఫణియుగగురుబుధకుజచంద్రులఁ దలఁతున్. ౧

గీ. అనుచు దేవతారాధన మాచరించి
సారమతిఁ బక్కి-వేంకటనారసింహా
నామధేయుండఁ గవిదర్పణం బనంగ
ఛంద మొనరింతు సంక్షేపసరణిఁ దెలియ. ౨

ఆ. పొల్లు సున్న దీర్ఘములు గల్గువర్ణముల్
గురువు లండ్రు లఘు లగును గడమవి
గురువు గయనఁగా లఘువు లయనందగు
వగణహాగణము లగు లఘుగలమ్ములు. 3

గీ. ఆదిమధ్యాంతముల లఘుల్ యరతలకును
గురులు భ-జ-సలకునుమనల్ గురులఘువులు
భ-ర-త-నల-నగ-సలలింద్రులరయ న-హాలు
రవులు పదునాల్గురిందు వేర్పఱుపనేల. ౪

గీ. ఇంద్రులాఱుగు రిను లిద్ద ఱెసఁగుసీస
మునఁ జొకం డిద్దఱింద్రు లింకిద్దఱినులు
తేఁటగీతికి నత్రయుగ్విసురనాథు
లేగు రినుఁ లాఁటవెలఁది వల్లి రుతిగలను. ౫

గీ. గగభజసనలముల త్రిశరగణములుగ
నారిటను నలజములొందు నంత్యగురువు
నసమజగణంబు లేదు ప్రాసాన్వితంబు
కందము పరచతుర్థాదిఁ గదియు విరతి. ౬

గీ. భరసభారలగంబు లుత్పలము, నజభ
జాజరలుచంపకము, మసజసతతగలు,
సభరనమయవల్ శార్దూలజ్జదశమిహి
రత్రయోదశయతులు సప్రాసకములు. ౭

సీ. తలకట్టు దీర్ఘమై తెల్వోత్వంబు లొక్కటి గుడి బుత్వ మేత్వంబు నడరునొకట
గొమ్ము నోత్వంబుఁ జేకూడునొక్కటిగాఁగ యతులకుస్వరబంధమమరునిట్లు
ద్విత్వంబు లుండిన విడరాదు ప్రాసకు లడలు లళల్ ప్రాసలను సమంబు
యతులలోపలనయహలునణల్ శడలైక్యములురోదనాహ్వానములును గాన
సంశయంబులు ప్లుతములు సమను స్వప్ర
తిప్రనిర్ధురధిన్యపాతివ్యపాభ్యు
దాజవాపిపరాపరు లరయఁ గచట
తపలు నుపసర్గవర్గముల్ తత్క్రమమున. ౮

సీ. అచ్చచ్చుతో స్వరయతి యనునాసికల్ గాకవర్గములు వర్గయతిప్రాగ
నుస్వారవర్గబిందుయతి యంతమఃతోడ పుఫుబుభులుమువర్ణమునకుఁబోలై
యతిదీర్ఘమైన కృష్ణాప్లుతం బచ్చుతోఁ బ్రాదికీడుపసర్గలందు రెండు
ద్విత్వంబు లసమానవృత్తి సంయుక్తంబు చఛజఝశషసలు సరసయతులు
మిగులు లెక్కటు లొక్కలై మెఱయుచుండుఁ
బ్రాసయతియగుఁ జెలువారు ప్రాసమున్న
నియమలు బువడియటందురు బుత్వమునకు
పచలు లడలు రలలభేదఫణితిఁదనరు. ౯

గీ. పదకవిత్వంబునకుఁ దాళఫణితి యతులు
ప్రాసములుగాని గణము నిర్ణయము లేదు
కడమ వృత్తాదు లాయాయిగతులఁబట్టి
తేఁటగా లక్షణంబులఁ దెలియవచ్చు. ౧౦

కీర్తిశేషులు రాయిసాహేబు గుమ్ముడూరి వేంకట రంగారావుపంతులుగారు, ఎం. ఏ.

రాయిసాహేబు గుమ్ముడూరి వేంకటరంగారావుపంతులుగారు తిరువలిక్కేణిలో మే నెల ది 20 తేదీని వైకుంఠపదప్రాప్తి నొందిరని వినుటకు మిగుల దుఃఖించుచున్నారము. వీరు ఆంధ్ర సాహిత్యపరిషత్తు చెన్నపురిలోనున్నపుడు 1917 సంవత్సరము మొదలు పరిషత్తు కాకినాడకు మార్పఁబడు వఱకుఁ సుమారు పదిసంవత్సరములు దానికిఁ గార్యదర్శులుగా నుండిరి. పరిషత్తుపై వీరికిఁ జాలఁ బ్రీతి. కావుననే యొక్కనాఁడు కీ॥ శే॥ శ్రీశ్రీ బొబ్బిలి మహారాజావారిని దీసికొనివచ్చి పరిషత్కార్యస్థానము, నదిచేయు పనులు చూపి చెప్పిరి. తరువాత వారు పదివేలరూపాయలు దయచేసిరి. వీ రాంగ్లభాషనువలెనే యాంధ్ర భాషను గూడ సమానగౌరవముతోఁ బాటించి యనవరతమును రెండు గ్రంథములను జదువుచుండువారు. ఆంధ్ర భాషయందు చక్కని పాండిత్యముగలవారు. కావుననే చిరకాలము మద్రాసు విశ్వవిద్యాలయములో కళాశాలతరగతుల కాంధ్ర పాఠ్యపుస్తకనిర్ణాయకసభకుఁ గార్యదర్శిగానుండిరి. ఆపరిచయముననే మైసూరు విశ్వవిద్యాలయమునను బెనారస్ హిందూ విశ్వవిద్యాలయముననుగూడ వీరాంధ్ర గ్రంథనిర్ణయసభలయందు సభ్యులై యాయాతరగతులకుఁ బుస్తకముల నిర్ణయించుచుఁ బరీక్షాపత్రములనంపుచు నుండువారు. వీరాశ్రితవత్సలులు. ఆశ్రయించినవారి కన్నివిధములఁదగుసహాయము చేయువారు. చెన్నపురిలో వీరెఱుంగని పెద్దయుద్యోగులు గృహస్థులును లేరని చెప్పవచ్చును. ఇతరుల కెవ్వరితో నేమి కార్య మున్నను దాము వారియొద్దఁ జెప్పి కార్యసానుకూలముం జేయించువారు. తిరువలిక్కేణి హిందూహైస్కూలునకుఁ గార్యదర్శులుగానుండిరి. విద్యావిషయమున విద్యార్థులకు వీరుచేయుచుండిన సహాయ మత్యధికము. పండితపక్షపాతి. చెన్నపురిభూస్వాముల సంఘమునకుఁ గార్యదర్శిగానుండిరి. కావుననే సమస్త భూపాలురును వీరికిఁ బరిచయులైయుండిరి. జీవదయాపరులు. వీరి యింట రమారమి 10-12 గోవులుండెడివి. లేచినది మొదలు పరుండువఱకు వారికి గోసేవ ముఖ్యకృత్యము. ఒక్కదానిని విక్రయించువారుకారు. కొనినవాఁడు దానిని బాధించుననియుఁ దిన్నగా మే

పడఁడనియు వారిభయము. జీవదయగలవారుకావుననే మద్రాసులో జంతుహింసానివారక సంఘపత్త్రమున వెలువడుచుండు నొక పత్త్రికలోని యాంధ్రభాగమునకు వీరు ప్రకాశకులుగానుండి తాము వ్యాసములు వ్రాయువారు. బంధుప్రియులు. స్నేహపాత్త్రులు అగుటచేతనే వీరి యరుగులమీఁదికి నిత్యమును, స్వతంత్త్రులు, నధికోన్నతోద్యోగులు ధనికులునగు వారెందఱో వచ్చివృత్తాంతపత్త్రికలను జదువుచు వారితోఁ గలసి యానందించి పోవుచుండువారు. వీరికొక్క తమ్ముఁడును, చెల్లెలును గలరు. మేనల్లుండ్రున్నారు. చాలకాలము క్రిందటనే కళత్త్రవిహీనమైనది. సంతానములేదు. వీరైనను 50 సంవత్సరములు దాటినవారుగాని వృద్ధులుగారు. వీరి యకాలమరణ మన్నితరగతులవారికిని శోకదాయకమైన దని చెప్పవలెనంటె నిపుడు విశేషించి వ్రాయఁజాలము. వీరిబంధువుల కాశ్వాసమును, వీరియాత్మకు శాంతియు శ్రియఃపతి దయచేయుఁగాక.

ఓమ్.

శుభమస్తు.

నలకీర్తికౌముదీ.

— ద్వితీయః సర్గః —

శ్లో. అథాత్తదూతోక్త్యా నిషధాధినాథః పురం విదర్భాధిపతేః ప్రపేదే
ముక్తాఫలస్రగ్భిశ్చిత్రరథ్యాం శశీ సనక్షత్రగణా మివ ద్యామ్. ౧
ప్రతప్తకార్తస్వరవేశ్మజాలాం మహేన్ద్రనీలోపలహర్మ్యమాలామ్
చంద్రాశ్మసౌధాంతరలోలదోలాం విశాలచామీకరచన్ద్రశాలామ్. ౨
సువర్ణహర్మ్యాగ్రచరోడుచక్రాం అర్కేన్దుమార్గాయితజాలరంధ్రామ్
విచిత్రరత్నోచ్ఛ్రితశక్రచాప నీకాశచామీకరతోరణాన్తామ్. ౩
విచిత్రరత్నాభరణేన్దుకాన్త ముఖంచ కాఞ్చీకమనీయశోభామ్
లసత్పతాకామలకాభిరామాం రామా మివాశేషమనోభిరామామ్. ౪
తత్రేన్దుకాన్తోపలబద్ధకుడ్య మేకత్ర నీలాశ్మనిబద్ధభిత్తి
అన్యత్ర తేజస్తిమిరాయమాణం మహేన్ద్రచాపద్యుతితోరణాఢ్యమ్. ౫
చన్ద్రాశ్మనీలోపలశాతకుమ్భ స్తమ్భోల్లసత్కృత్రిమపుత్రికాభిః
సభాసమానం ధృతదీపికాభ రైచ్ఛిష్ట సాన్తఃపురవేశ్మ రాజ్ఞః. ౬
రాజోర్ద్ధరాకేన్దుసమప్రకాశో మధ్యసభం మధ్యగతాం సఖీనామ్
తత్రోడుమధ్యోజ్జ్వలభామధిద్యు దదర్శ భైమీ మివ రోహిణీం సః. ౭
కచాలిబృన్దోల్లసదాస్యపద్మా మిన్దీవరాభాక్షియుగోడుదన్తామ్
నాభ్యాలవాలోద్భవరోమరాజ లతాగ్రసౌవర్ణ్యఫలస్తనీం తామ్. ౮
బాలా మబాలేన్దుముఖీం తదర్ధఫాలాం తదస్తస్థలలాటికానామ్
కామస్య సాక్షా దివ రాజ్యలక్ష్మీం లక్ష్మీం నృపాబ్ధిప్రభవా మివాన్యామ్.
విధుం విధాతా విదధే కి మాస్య మస్యా స్సమగ్రోత్థిత ముజ్జ్వలాభమ్
ఆహ్లాదకత్వం మనస స్త్రిలోకీ లోకస్య యాయా త్కథమన్యథేదమ్. ౧౦
ప్రతిశ్రుతార్థాకరణే మహాఘ మాలోచ్య భైమీ మభికోపి పశ్చాత్
అన్తర్హితో సా వశరీరిణీవ తా మిత్యవోచ ద్ధిమశైలధైర్యః. ౧౧

సురేశకీనాశ హుతాశపాశినామామృతాశా అపి ముక్తదారాః
అత్యప్సరస్త్వామధికా ధరిత్రీం ప్రాప్తా వదామః కిము తేద్య భాగ్యమ్.
ఏతే మహాన్త స్సురలోకనాథాః అద్యాశు నాథీభవితుం తవోత్కాః
తత్త్రైక మిష్టం త్వమభీష్టలబ్ధ్యై వృణీష్వ దేవోత్తమ మాస్తలాభే. ౧౩

ఇన్ద్రం వృణీషే యది లోకనాథ మేష్యత్యపేన్ద్రి స్తవ దేవరత్వమ్
గుణౌఘరత్నాఢ్యనృపాబ్ధిపుత్ర్యాః పుత్రీ పయోధే రపి యాతృభావమ్.
సర్వాన్తరస్థం యది కాంక్షసేగ్నిం పుత్రః కుమార స్సురసైన్యపాలః
భవిష్యసి త్వం సదృశీచ తాభ్యాం స్వాహాస్వధాభ్యా మతిదివ్యకాన్తే.
దేవం వృణీషే యది ధర్మరాజం భవిష్యత స్తే శ్వశురా దివాకృత్
సంజ్ఞాచ దేవీ భిషజౌ సురాణాం మత్తేభకుమ్భ స్తని దేవరౌ చ. ౧౬
అపాంపతిం కామయసే యది త్వ మబ్జాక్షి చన్ద్రాశ్మవినిర్మితేషు
సౌధేషు నీలోపలకుట్టిమేషు విహార మేష్య స్యుడుపుష్పవత్సు. ౧౭
మృదూద్ధతోద్వారిజశీతవాతవీతేష్టసంభోగపరిశ్రమేషు
కల్పద్రుమాలాకలితేషు తేన సమం చ దేవోపవనేషు నిత్యమ్. ౧౮
యః కశ్చి దేతేషు వృత స్త్వయా చేన్మహేన్ద్రముఖ్యే ష్వమరేషు హైమి
పాతాళభూస్వర్గనివాసినీభ్య స్త్వముత్తమా భామిని సున్దరీభ్యః. ౧౯
స్వస్సున్దరీయౌవనభుక్త్వకామ్యలావణ్యత స్త్వత్యమరీపురాభూః
స్వప్రాప్త్యురుప్రేమసురప్రభావా దాయుష్మతో ష్యత్యమరీ భవాద్య. ౨౦
నిశమ్య వాచం తదుదీరితాం సా స్ఫుటాక్షరాం సుస్థిరచిత్తవృత్తిః
అదృశ్యమానం మనసా విచిన్త్య కించి ద్విభుతున్ స్తముబాచ భైమీ. ౨౧
కిం కామయేహం కమనీయరూప వక్ష్యామి తం తే శశిశుభ్రకీర్తిమ్
కో వా భవాన్మే వద వాక్పటుత్వే వాచస్పతి ర్వాథ పతంజలి ర్వా. ౨౨
తమేతి పృష్టోపి పునఃపున స్స తానేవ దేవాన్ ప్రశశంస రాజా
కరోషి మచ్ఛృత్యతిథిం స్వవృత్తం న త్వం పున స్సేతి జగాద భూయః.
ప్రశ్నో కృతా త్వద్విషయా మయైషా ప్రత్యుత్తరం తే మరగోచరం యత్
పృచ్ఛామ్యహం త్వాం నవిరుద్ధవాదం వదామ్యుదన్తం శ్రుణుభో మదీయమ్
సదావిశుద్ధం చ కళాభిరామం సత్సజ్జలాభా దతిశోభమానమ్
రాజాన మాప్తుం విబుధం మదీయం చేతో భృశం కామయతే హినాన్యమ్.

తాం శ్లిష్టవాచం స జగాద భూయః పాణిగ్రహా స్తే శశినో హ్యలభ్యాః
నరస్య బాలే మరకామితాయాః నాగ్నాః కురాజస్య మితాయుషస్స్యాత్.
మనోనలం కామయతే మదీయ మితి బ్రువన్తీం స జగాద రాజా
గృహ్ణాసి పాణిం యది పావకస్య మనోరథో మే ఫలితోద్య జాతః. ౨౮
వదన్త మేవం పునరాహ భైమీ మహేన్ద్రముఖ్యా మహితప్రభావాః
నమోస్తు తేభ్యో ఖలవందితేభ్యో మత్ప్రాణనాథస్తు స వైరసేనిః. ౨౯
నిశమ్య తత్త ద్గదితం యువాయం హ్యాప్తాన్తరజ్ఞోపి విశుద్ధబుద్ధిః
విచిన్త్య కించి న్మనసా బభాషే భూయోపి భూమీంద్రసుతాం స రాజా.
నలోమితాయు స్మితసమ్ప దేకలోకేశ్వర స్తే మృతపా హ్యమర్త్యాః
అక్షయ్యసంపద్బహులోకనాథా శ్చిన్త్యం త్వయై వాత్రహి తారతమ్యమ్.
నలోపి నాలం నలినాక్షి... దేవేషు వైరం విరచయ్య యాతుమ్
సౌఖ్యం వదస్వ త్వ మరాళకేళి సుఖీ కుత స్స్యా ద్బలవద్విరోధీ. 3౦
శాపం ప్రదాతుం చ విధాతు మేనం రాజ్యచ్యుతం భ్రష్టసమస్తకృత్యమ్
అలం భవేయుః కుపితా నలం తే తేషా మశక్యం వద కిం త్రిలోక్యామ్.
బ్రువన్త మేవం సభయాహ భైమీ భూయోపి రత్నస్య చ కాఞ్చనస్య
శోభా నహా స్స్యాన్మ్యవి కాచమన్యో రోన్యగస్తు శోభాం వదకిం తనోతి.
పులోమపుత్రీ మనుహాయ శక్రో న మానుషీం ప్రార్థయితుం కిలార్హః
ఆఘ్రాయ జాతీకుసుమం షడంఘ్రి రపేక్షతే కిం ను వదస్వ తుమ్బీమ్.
ప్రతీక్షమాణాసు సదాప్సరస్సు న మానుషీం యాచితు మర్హతీంద్రః
మదన్ధపూర్ణే ష్వరవిన్దబృన్దే ష్విన్దిన్దిరో వాఞ్ఛతి కిం వ దాన్యమ్. 3౨
గృహ్ణాతి పాణిం స నలో నచే న్మే పూరేచ వారాం జ్వలితేనలే వా
త్యక్ష్యామి పీత్వాపి విషం శరీరం స్పృశామి నాన్యం కృతసంవి దేషా.
శ్రు త్వేతి వాచం తదుదీరితాం స స్సురేశ్వరాణా ముపసృత్య పార్శ్వమ్
చకార తత్ప్రచ్ఛత్యతిథిం నలో థ యాథాతథం స్వస్రుత భైమ్యుదన్తమ్.
సురాః పురైవ స్రుతభైమ్యుదన్తా దూతీముఖా త్తేథ నలాదపీమం
శ్రుత్వా మతిం చక్రు రవాప్త జాలా స్తద్వఞ్చనార్థం కపటం విధాతుమ్.
అథా ప్యనుజ్ఞాప్య సురేశ్వరేణ నలాయ దేవాస్త్వనలప్రధానాః
బభూవు రన్యోన్యకృతాత్త సంజ్ఞాః నలీకృతాః స్వాకృతిభిః ప్రభావాత్. 3౪

దేవర్షిసంశ్రావితభీమపుత్రీ స్వయంవరాఖ్యక్షణవీక్షణోత్కాః
విచిత్రరత్నాభరణోజ్జ్వలాఙ్గా స్తత స్సువస్త్రాదృతదివ్యరూపాః. ౪౦
భోగస్థమణ్యుజ్జ్వలమౌళిరత్నా భోగీశ్వరా వాసుకితక్షకాద్యాః
భోగైశ్శుభై ర్భోగవతీ సపత్నీం ప్రాపుః పురీం భీమమహీమఘోనః. ౪౧
ద్వీపాధినాథా బహవోఽథ భీమపురీ మనేకద్వీపయూథరథ్యామ్
అసంఖ్యసాఙ్గధ్వజినీసమేతా స్సంస్తూయమానా బహుబన్దిబృన్దైః. ౪౨
నరేన్ద్రపుత్రా నలినాభవక్త్రా స్సర్వే యువాన శ్శతపత్రనేత్రాః
నిజాఙ్గసఙ్గర్జితపుష్పచాపాః పురీ మవాపు శ్శతశ స్సువంశ్యాః. ౪౩
సంహూయ సర్వేపి తథా త్రిలోకీలోకేశ్వరా స్తత్ర సమగ్రసైన్యాః
ఆస న్వతేయు ర్న యథా ధరిత్ర్యాం తిలావికీర్ణా జనతోపరి ప్రాక్. ౪౪
సమేయుషః స్వాం నగరీం సమస్తా న్నరేన్ద్రపుత్రా నభిగమ్య భీమః
సంపూజ్య రాజా శిబిరేషు పశ్చాత్ క్లృప్తోపచారేషు నివేశ్య తుష్టః. ౪౫
సభాం మ స్తమ్భసహస్రజుష్టాం రాజా ససభ్యై రనుగమ్యమానః
విచిత్రరత్నస్థగితాన్తరాళసౌవర్ణవేదీం తత అవివేశ. ౪౬
స్వర్ణస్థలీసాన్ధ్యపయోదరమ్యే నవాధికాభోజ్జ్వలరత్నతారే
ప్రధానవర్గగ్రహమణ్డలే సా రాజా సభావిష్ణుపదే రరాజ. ౪౭
రాజా సభామధ్యగత స్తతోఽహ కులాని శీలాని వదే దమీషాం
సమాగతానాం చరితాని చేహ కోఽద్యేతి చిన్తాకులవృత్తి... ౪౮
సర్వా విధాత్రాచ్యుతముఖ్యదేవా స్సమేయుషః కుణ్డిన మేకదైవ
నాథాం త్రిలోక్యా శ్శతసో విలోక్య వాగ్దేవతా మిత్యవదం స్తదానీమ్. ౪౯
వార్తా మిమాం వాణి శృణుష్వ భామా భీమాత్మజా భూ దగరాజకన్యా
హరో నలః పాపహరాభిధానో లోకేశ్వరో భూతికృతాఙ్గరాగః. ౫౦
స్వయంవరార్థం విహితోద్యమేన పిత్రా తదీయేన జగత్యధీశాః
ప్రాప్తాః కృతాహూతయ ఇంద్రముఖ్యా స్సురా నరేంద్రాశ్చ పురీం ఫణీంద్రాః.
యూ హ్యాద్య దేవి త్వ మితోధరిత్రీం కులాని శీలా న్యభిధాతు మేషామ్
రాజ్ఞాం చరిత్రాణిచ రాజపుత్ర్యై స్వశ్రేయసే స్యాక్షి మహాత్ప్రశంసా. ౫౧
సంవర్ణ్య రాజ్ఞ స్సముపాగతాం స్తా న్నలేన భైమీం సహ సంఘటయ్య
నిర్వర్త్య కళ్యాణమహం మహాన్తం స్వభర్తృపార్శ్వం పునరా శ్రయైహి,

తతః కణాదాక్షపదప్రణీతవిద్యారదాలిద్వయదీపితాశా
శ్రుతిస్మృతిద్వన్ద్వనిజాక్షియుగ్మా మునీరితవ్యాకరణస్ఫురద్వాక్. ౧౪
సఙ్గీతసాహిత్యలసత్కుచోచ్చా త్రయీమయోన్నేయవలిత్రయాన్తా
సాంఖ్యోరుయుగ్మాద్వయవాదపాదా మధ్యేసభం సావతతార బాలా. ౧౫
స్వకాన్తిపూరప్రసరప్రకాశదిక్చక్రవాళాం ధృతహస్తవేత్రామ్
సభాన్తరజ్యోత్స్నితమన్దహాసాం స్వర్ణప్రవాళాయితకర్ణనాళామ్. ౧౬
గృహీతసౌవర్ణవిచిత్రరత్నప్రభాపరిద్యోతితపాదుకాన్తామ్
విస్మయే వీక్ష్య విభు స్సభాన్తస్సంసూతసత్కల్పలతాయమానామ్. ౧౭
స్థిత్వా ముహూర్తం తదవస్థయా సా పురస్స్ఫురన్మూర్తి మమూం విలోక్య
త్వమాగతా సీహ కుతోద్య మాతః పవిత్రితం మద్గృహ మిత్యువాచ.

స్వర్గాద్గతాఙ్గ మపహాతు మశక్య మీశం
ముక్త్వా కథంచన శివాసి కి మాగతేహ
పత్యుర్ముఖాబ్జగణసంచరణచ్యుతేవ
త్వం నిర్గతా భువ మితోద్య సరస్వతీ (వా.) ౧౯
త్వ మబ్ధిజా వా ప్రవిహాయ విష్ణుం ప్రాప్తాసి భూలోకవిలోకనోత్కా
ఉతాగతా కిం ను మదీయభాగ్యలక్ష్మీ ర్మనః పూరయితుం మమత్వమ్. ౨౦
సా శారదా శారదచన్ద్రచన్ద్రికా స్మితాఙ్కురాభావిశదాం విభోస్సభామ్
ప్రకుర్వతీ భూపతి మి త్యువాచ స్తువన్త మిత్యాస్యనివిష్టలోచనమ్. ౨౧
రాజన్ పద్మభవాదిసర్వవిబుధై స్సంప్రార్థితా ప్రేషితా
నామ్నాహం చతురాస్యహంసవరగా దేవాఙ్గనాన్వాగతా
భూత్వా త్వద్దుహితు స్సఖీచ వరణే రాజ్ఞాం సురాణా మహం
వంశాని ప్రథితాని శీలచరితా న్యావర్ణయామి ప్రభో. ౨౨
మూర్తా థ సా తద్గృహదేవ తేవ వాణ్యేవ మాఖ్యాయ కరే గృహీత్వా
భైమీం నిశాన్తాన్తర మావివేశ వధూషు వధ్వోహి వసన్తి లోకే. ౨౩
భైమీం తతో జీవసువ శ్చిరన్త్య సౌవర్ణవేద్యంతరరత్నపీఠే
నివేశ్య తాం చమ్పకతైలపాత్రం పురో నిధాయా శిష మేవ మూచుః. ౨౪
అనేకరత్నాకరమేఖలా త్వం తం సప్తరత్నాకరమేఖలాయాః
పతిం పతిం ప్రాప్నుహి పార్వతీవ శివం శివం స్యాదుమపార్థకాలే. ౨౫

వళీతుసిద్ధార్థకమిశ్రదూర్వాయవాఙ్కురైస్సార్ధ మమూ శ్చిరంట్యః
నిచిక్షిపు స్తైల ముపాత్తబాణకౌక్షేయకాయ్యాః శిరసి ప్రహృష్టాః. ౧౬
లోధ్రపిష్టపరిమార్జితతైలా మఙ్గరాగపరిలిప్తనిజాఙ్గామ్
...వినిన్యు రథ మజ్జనగేహం యోషిత స్సువదనా స్సహతూర్యమ్.
తాం రత్నపీఠే వినివేశ్య తత్ర భైమీం చలత్కుణ్డలమణ్డితాస్యాః
నార్యః కరావర్జితశాతకుమ్భకుమ్భస్థతోయైః స్నపయాంబభూవుః. ౧౭
సఖ్య స్తతః క్షౌమనివాసినీం తాం సౌవర్ణపీఠే వినివేశ్య భైమీమ్
విభూషణై స్థాపితరత్నదీప్తైః విభూషయాంచక్రు రలం ప్రగల్భాః. ౧౯
సఖ్యా కయాచి త్ప్రథమం ప్రయత్నా త్స్వరాఙ్గకల్పే మృగనాభిలిప్తః
భ్రూదమ్భకామప్రణతా స్తరస్థశిలీముఖాభా స్తిలక స్తదాస్యే. ౨౦
స్వకాయకార్ష్ణ్యాపనోదనాయ ప్రసక్తస్ఫురత్స్వర్ణకకైతకాలిః
భోగస్థరత్నాయితపుష్పమాలా విభాతి వేణీ భుజగీవ భైమ్యాః. ౨౧
నాసావిభూషార్పితవక్రహీర బాలేన్దునాస్త్రీకరక్తశస్త్రా
వళిత్రయా దఙ్గలినోదనోత్థా త్సా ముష్టిమధ్యేతి బభూవ బుద్ధా. ౨౨
తత్పాదా మణికుట్టిమాటనపరిశ్రాన్తా వమన్తా నవం
రక్తం యావకదమ్భతో మణిలసన్మఞ్జీరనాదచ్ఛలాత్
క్రోశన్తా చ విలోక్య భిన్నహృదయా ధాత్రీ నఖాంశూత్కర
శ్రీగన్ధద్రుమపల్లవా నభినవా నగ్రే స్పృశతీవ హి. ౨౩
భృఙ్గానవాప్తిప్రతిపన్నఖేదా కృత్వావనే గన్ధఫలీ తపోలమ్
తన్నాసికాభూ దనుమాతగన్ధా స్వపార్శ్వనేత్రీకృతభృఙ్గసేవ్యా. ౨౪
స్నాతా ఘటాంభ పరిముక్తపయోభి రాప్త
కౌశేయకాశకుసుమా లసదాస్యపద్మా
ఆముక్తమౌక్తిక విభూషణసస్యపూర్ణా
భాతీవ భీమతనయా శరదుర్వ రేయమ్. ౨౫
అలఙ్కృతా స్వర్ణవిభూషణై రలం రత్నోజ్జ్వలద్భిః నిజగాత్రశోభితైః
విష్ణో ర్జగన్మోహనవేషధారిణో మూర్తి ర్ద్వితీ యేవ రరాజ భీమజా. ౨౬
వధ్వో జీవసువః ప్రఫుల్లనయనా వృద్ధా శ్చిరంట్య శ్శుభాః
భైమీం పాణియుగేన వన్దితపదాం మన్దాక్షసన్నాననామ్

ఉత్థాప్య ప్రమదప్రపూర్ణమనసో మూర్ధన్యుపాఘ్రాయ తాం
కల్యాణం సముపైహి సాంప్రత మితి ప్రోచు శ్శుభాస్త్వాశిషః. ౨౨
తథాభూసురేభ్యో బహుభ్యశ్చ భైమీసురేభ్యోమహద్భ్యస్సమస్త్రాత్యపీత్య
సకాశే లసత్కాశనీకాశకాన్తిం ఘనానీలవేణీం వవన్దేథ వాణీమ్. ౨౩
సా మన్దస్మితతర్జితాతివిశదజ్యోత్స్నాస్ఫురచ్ఛారదా
భైమీం శారదపుణ్డరీకవదనాం విశ్రాణువాక్సారదామ్
తా మూచే శిరసాభివాదనపదాం మన్దస్మితాం శారదా
బాలే త్వా మభియాతు సర్వజగతీసామ్రాజ్యలక్ష్మీః స్వయమ్. ౨౪

ఇతి శ్రీనలకీర్తికౌముద్యాఖ్యే లక్ష్మీపదలాఞ్ఛనే అగస్త్యకృతౌ మహాకావ్యే ద్వితీయః సర్గః.

చతుర్థః సర్గః

తతః ప్రయాతేష్వఖిలేషు తేషు సురేషు భూపేషుచ పన్నగేషు
నలో వ్యవాస శ్వశురాలయే సౌ మాసం నవోఢాం స్వవశం నినీషుః. ౧
తత శ్శుభంయా దివసే సదారః ప్రస్థాపితో సౌ శ్వశురేణ రాజా
పద్యా త్రిరాత్రం వసతౌ సహైవ క్రమేణ కళ్యాణపురీ మగా త్స్వామ్.
అధీతవేదా నలరాజధాన్యాం ద్విజా ఉతఖ్యానుజలబ్ధవర్ణాః
స్వస్సా మహీస్థా అపి భాన్తి కల్పద్రుమాయమానాస్స్వవనీపకానామ్. ౩
యాత్ర క్షత్త్రియై రుత్తమవంశజాతైః పూర్ణా పరప్రాణ రిరక్షుభిః పూః
ప్రాణా న్విముచ్యాపి నిజా న్మహద్భి ర్కీర్తిం ప్రపన్నే ష్వభయప్రదై శ్చ. ౪
వైశ్యా విపణ్యార్పితచిత్రరత్నప్రభాసముద్ద్యోతితభానుభాసః
సహస్రభానుం బహుచిత్రభానుం కుర్వన్తి పుర్యాం నిషధేశ్వరస్య. ౫
కళ్యాణపుర్యా త్తమధర్మముఖ్య త్రివర్గశుశ్రూషణతత్పరై ర్వా
పూర్ణా కులాచారరతై ర్మహద్భిః శ్రియా సదాభూద్వృషలైర్వృషాన్తైః.
యత్ర ధ్వజానాం పటమారుతేన శీతేన సౌధాగ్రసముచ్ఛ్రితానామ్
అధ్వశ్రమా హేళిహయా వినేతుం శ్రాంతాః క్షణం తత్ర హి విశ్రమన్తి.
ప్రాప్య క్షణం స్ఫాటికహర్మ్యమాలాం భూత్వేన్దుగౌరా హరిదశ్వవాహాః
నీలోపలాసక్తలసౌధభాజః ప్రాపుః పున ర్యత్ర నిజాఙ్గకాన్తిమ్. ౬

నీలాశ్మసోపానితదీర్ఘికాసు కహ్లారనీలోత్పలవారిజానామ్
సావర్ణ్యభాజాం మకరన్దగన్ధ మాఘ్రాయ జానన్తి హి యత్ర భృఙ్గాః. ౯
సౌధాగ్రసంస్థాః శశభృన్మణీనాం విధుం స్వవక్త్రేన్దుసమం విధాతుమ్
యత్రాఙ్గనాస్తత్పరభాగతోఽత్రా కుర్వన్తి కస్తూరికయా కళఙ్కమ్. ౧౦
యత్సౌధవాతాయనరన్ధ్రమార్గాద్గచ్ఛఞ్ఛశీ నిత్యమథో త్రిశఙ్కోః
తత్రస్థదీపాగ్రమషీవినీలమధ్యోఽస్య నపఙ్కా న్న శశాన్న చిహ్నాత్. ౧౧
ఆశాన్తభాక్స్ఫాటికసౌధశుభ్రభాసో మహత్యాః కపటాన్నలస్య
పురీ సురాణాం నగరీం గరీయస్యలం హసన్తీవ విభాతి యోర్వ్యామ్. ౧౨
వనౌకసారాత్యధికా శ్రియా యా సురేష్టదైర్భూమిసురై రుపేతా
చలత్పతాకాపటపాణినా ద్యాం కళ్యాణపు ర్యాహ్వయతే స్మ యోద్ధుమ్.
ఖేయస్థపాథఃప్రతిబిమ్బితోడుగణోచ్చకార్తస్వరసారసాలా
యా పూర్ణల సోజ్జ్వలహేమహర్మ్యా రసాతలేలాద్యుగతీవ రేజే. ౧౪
సైన్యైః స్వకీయైః శ్వశురార్పితైశ్చ పదాతివాజీభరథాఙ్గపూర్ణైః.
అతీతసంఖ్యై రభినన్ద్యమానో నలో విశత్తాం నగరీం నృపైశ్చ. ౧౫
తా వీక్షితుం మణాన మర్కక పఙ్క్త్యం త్యక్త్వా తదైవోజ్ఝితసర్వఖేలాః
అభ్రేషు సౌదామనికా ఇవాశు హర్మ్యేషు చక్రుః పద మాయతాక్ష్యః.
కాచిన్మృగాక్షీ నయనం పురస్తాద్వామేతరం సంభ్రమతోఽఞ్జనాక్తమ్
విధాయ తద్వాఞ్ఛితవామనేత్రా జగామ వాతాయనసన్నికర్షమ్. ౧౭
మార్గే రయాత్కాచి దలం ప్రజన్తీ తమాలపత్త్రం మృగనాభిక్లృప్తమ్
చకారపూర్ణప్రతిబిమ్బితాస్యే పాణ్యర్పితే దర్పణ ఏవ బాలా. ౧౮
ప్రసాధికా మప్రతిపాల్య కాచిత్పాటీర పఙ్కాఙ్కితపాదపద్మా
జతుద్రవేణారచితాఙ్గరాగా వినిర్యయౌ సంభ్రమతోఽమ్బుజాక్షీ. ౧౯
స్నాతోత్థితామ్బుఃకణసిక్తమూర్తి స్సఖేవ కాచి త్వరసః ప్రయాన్తీ
స్వేదామ్బుబిన్దుచ్ఛురితేవ రేజే సన్దర్శనాత్ప్రాక్ప్రణతు రస్య. ౨౦
పథి ప్రజన్త్యా త్వరయా కయాచి ద్గతి ప్రకమ్పాత్ శ్లథకేశపాశః
అగ్రాహి తద్దర్శనజోత్కయా ద్రాగ్బద్ధుం కృతానాదరయా కరేణ. ౨౧
రయా ద్గతే ర్విశ్లథనీవివాసః కాచి ద్గృహీత్వా నిబిడం కరేణ
అహ్నాయ వాతాయనమార్గ మన్యా జగామ తద్దర్శనజాతహర్షా. ౨౨

(52) వచననైషధము- గ్రం. సం. 263.

ఇది దాక్షిణాత్యుఁడు వ్రాసినవచనము. దక్షిణదేశమునం దున్నయూంధ్రుఁడే కావచ్చును. భాష గ్రామ్యము గా నున్నది. కథ కేవలభారతములోనిదే కాదు నైషధకథకూడఁ గొంత చేర్చినాఁడు; అటవనైషధకథ కూడఁ జేరియున్నదేమో యన్నట్లున్నది. గ్రంథము పెద్దదియే కాని సంపూర్ణము గాదు; ఉన్న దున్నట్లు కొంతభాగము చూపఁబడును.

"అదింన్ని మీారుంన్ను కూడి వుండ్డేటప్పుడు అది చెప్పగా మీాకు సకలమున్ను తెలియపోసుంన్నది. ఓనళమహారాజా! మీారు శీఘ్రముగా పోతే దానికి ప్రాణము నిలుచును, ల్యాకపోతే నిలువచాలదు కాబట్టి అతిశీఘ్రముగా మీారు పోండ్డని చెప్పి ఆనళమహారాజు దగ్గర వుత్తరవు తీసుకొని ఆఅంసము తనకూటముతో కూడా యెగరి ఆకాశమార్గముగా పోయి బ్రహ్మాయొక్క మానస సరస్సులో పోయి చేరెను వింట్టిరా ధర్మనందనా! అవతల ఆనళమహారాజు అంసను అంప్పించ్చివేశిఁ మన్మథుని కోపించ్చుకొని విరహతాపము తాళజాలక అలిసి క్రిందపడి నిద్రపోయేటప్పుడు మన్మదుడు వచ్చి తంన్ను దమయంతితో కూడా చేరుకొన్నట్టుగా స్వప్నంకని లేచి కలగనినామని లేచి చూచి వఖరితోనుంన్ను మాటాడగనే మన్మథబాణములు చురుకు చురుకుమని నాటేట్టందుచేతను నింద్దావ్యాకులముతో- అంన్నమూ హారనిద్ర ల్యాకనే హరికీర్తనము చేసుకొనుచుంన్ను వఖక్షణం వఖయుగముగా కాలం దొబ్బుకొని నళమహారాజు వుండ్డెను...."

"వోయి ఋషులార నేను నాపురుషుడుంన్ను నాబిడ్యలుంన్ను కూడుకొని వుండ్డేద్దానికి యెన్నిదినాలు చెల్లు నని అడుగగ మునీశ్వరులు యోచన చేశి అంమ్మా దమయంత్తి యింక్కా మూడుసంవ్వత్సరములు పోయిన వెనుక నీవున్ను నీపురుషుడుంన్ను నీబిడ్యలుంన్ను చేరివుంద్దురు. అప్పుడు మేము చెప్పినమాటను నీవు తలచుకొపోసునావు" ఈవాక్యములు కడపటనున్నవి తరువాతకథ లేదు. 79 పుటలు- కవిపేరు తెలియదు.

(53) తపతీసంవరణోపాఖ్యానము- గ్రం. సం. 292.

పద్యకావ్యము- కొట్ర నరసింహకవివిరచితము. చతుర్థాశ్వాసము చివర గద్య మిట్లున్నది.

"ఇది శ్రీనరసింహావర ప్రసాదలబ్ధవాగ్విచిత్ర కౌశికసగోత్రపవిత్ర

కౌత్ర నారాయణార్యపుత్ర నయగుణవిధేయ నరసింహనామధేయ ప్రణీతం బైన సంవరణోపాఖ్యానం బను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము."

అద్దంకి గంగాధరకవికృత తపతీసంవరణోపాఖ్యాన మొక్కటి కాకినాడ సుజనరంజనీముద్రాక్షరశాలలో నచ్చుపడినది గలదు. ఇందు నడుమనడుమఁ గొన్ని పత్రములు లేవు. ప్రారంభము కనఁబడదు. కవిత్వము 'సరసమైనది. ఉన్నపత్రములు వరుసగా లేవు. కొంతిభాగము శిథిలమైనది. కొన్నిపద్యములు మచ్చుచూపఁబడును.

ను. మధురంబై యతిశీతమై విమలమై మందానిలాలోలమై
సుధతో సాటువమై మనోహరమునై శుద్ధంబునై యొప్పు నీ
పథికవ్రాతవిదాహతాపహరణప్రావీణ్యతోయంబు త్వ
ద్విధ మెవ్వారు నుతింపనోపుదురు కావేరీ నదీరత్నమా.

•చ. ఖరకరధాటికి న్వెఱచి కాదె హిమంబు కురంగలాంఛనా
గురుకుచశైలదుర్గములఁ గూపముల న్నణి స్రుక్కునీడలన్
శరణము నొందె నట్టియెడ సందియమైనఁ దుషారవేళ లం
దరయఁగ నందు వేఁడి మెనయం బని యేమి జగత్ప్రసిద్ధిగన్.

మ. హితునిం గన్గొని పక్షై నాపురికి నీవే తెంచి యిక్కార్యమున్
మతిదోఁప న్రుచిమంతుతోఁ దెలిపి హేమంబు ల్సుచేలంబులు
న్వితత శ్రీయుత రత్నభూషణములు న్విఖ్యాత తత్తద్వి చిత్రో
చితవస్తూత్తర మిచ్చి పంపు మని పంచెం గౌతుకావాప్తుఁడై.

క. యమునానది పుణ్యనికా, యమునా నది యింపెసంగ నంభోనిధి సం
భ్రమదా భ్రమదాపహావి, భ్రమదారితదురితదావపావక యగుచున్

ఉ. అంతఁ బురంబు వెల్వడి నిరంతరభూసురకోటి సంతతా
క్రాంతము రాజమార్గపరికల్పితభూరితరాన్నసత్రసం
ధ్ధాంతము వేదశాస్త్రనిజతత్త్వనిశాంతము చోళమండల
ప్రాంతము సహ్యజాసలిలభావుకవంతముఁ గాంచె వేడుకన్.

(54) ప్రపన్నజనచింతామణి. గ్రం. సం. 331.

ఇది యొకపద్యకావ్యము- కవిపేరు తెలియఁజేయు భాగము లేదు. ఇందు పరబ్రహ్మలక్షణ వినిర్ణయ ప్రకరణము, పూర్ణాచార్యావతార ప్రకరణము, సంప్రదాయ రత్నాకరప్రకరణము నని కొన్నిభాగములు గలవు-

విశిష్టాద్వైతమతసంప్రదాయము తెల్పఁబడినది. కవిత్వము సొగసైనది గాదు. ఒక్కొక్క ప్రకరణమున 50, 60, 80 పద్యములు గలవు. అన్నియుఁ గందములే.

క. కదలక నిలిచినవారికిఁ, గొదవేమియు లేదు శౌరి కొనసాగించున్
మదిలోఁ దలఁచిన కోర్కులు, తుదముట్టఁగఁ జేయునతఁడు తోడాసింపన్
క. ఎఱిఁగించెద బరవస్తును, దిరుమలయం దవతరించెఁ దిరుమలపతిచేఁ
బెరుఁగును సాదము నందిన, పెరియగు గోవిందులకును బెరియన్నకునూ.
క. కూడారగించెఁ దిరువడి, తోడను సహభోజనంబు దొలఁగక శబరిన్
జాడలు మెన్నక యామెచె, వేడుకతో నారగించె విష్ణుఁడు ప్రీతిన్
క. పరవస్తగు రంగేశులు, చరణద్వయ మైనవారు శఠ వైరులు త
చ్చరణులు యతిరాజులు త, చ్చరణులుపరయోగివారిచరణులుజియ్యరూ.
క. ఉండఁదగుచోటు గురువరు, నండను నెపుడుండఁ దగును నది మే లదిలే
కుండిన హరిసన్నిధిలో, నుండుట గుణ మితరచోట్ల నుండఁగఁ జెప్పరూ..
క. తనుబాధింతురు రాజులు, ధన మిన్నని దొంగవాండ్రు దాయాదులు స్త్రీ
జనములు మందులు పెట్టెదు, రనయము కామాదిలోభ మైనది ధనమూ.

కడపట కులశేఖరాళ్వారుల ముకుందమాలయు, అష్టశ్లోకియుఁ మొద లగునవి గలవు.

(55) చాటుధారాపద్యములు

ఈపద్యములు గ్రం. సం. 2531 భాగవతములో ౮౨వ పత్రము తరువాయిని శ్రీమన్నన్నగురుభ్యోనమః అని యొకపత్రములో వ్రాయఁబడియున్నవి. గ్రంథభాగములోఁ గలసిపోయినవే గాని క్రొత్తగాఁ జేర్చినవి కావు.

సీ. "శ్రీకరకవిభటాశ్రితజనావళులకు విరివిగా సిరులూరు వెల్లటూరు
తాంబూలకదళీకాజంబీరతతులచే విజ్రుంభించుచుఁ గేరు వెల్లటూరు
ద్విజరాజపట్టాభ్యదసుజనవ్రజమునకు వేల్పుగి ద్దనమీఱు వెల్లటూరు
సతతంబు దేవతాసంతర్పణంబుల వేడుకల్చేకూరు వెల్లటూరు
అట్టి వెల్లటూరు కధిపతులైనట్టి, కమలకాళిపతుల గరుడవృషభ
గమనులను పినాకఘనశార్ఙ్గహస్తుల, శూలికేశవులను జాలఁ దలఁతు.
క. పురుషోత్తమ లక్ష్మీపతి, సరసిజభవ వామదేవ సంస్తుత్యహరీ
నరసఖ శౌరి జనార్దన, గరుడగమన పాండురంగ కలుషవిభంగా.

క. శ్రీమానినీమనోహర, దామోదర వాసుదేవ దశరథతనయా
కామితఫలదాయక ని, న్నేమమున వినుతింతు విజనవేములచెన్నా.
క. వర్ణించెద హరిభక్తిని, బ్రార్థించెద నీదుదివ్యపాదాబ్జంబుల్
కర్తయు నీవని సతతముఁ, గీర్తించెద వెల్లటూరి కేశవమూర్తీ.
క. కమలాప్తుని శిష్యుఁడవై, కమలాప్తుని వంశ్యుఁడైన ఘనునకు సీతా
ప్రమద సుఖం బెఱిఁగింపవె, యమడాలలో వెలసినట్టి యంజనితనయా.
గీ. దహనమిత్రపుత్ర తపననందనమిత్ర, శక్రరిపులఁ బట్టి విక్రమమున
భంగపఱిచినట్టి బలవంతుఁడవు నీవ, యమడవాళ్ళనుండు నాంజనేయ.
క. కోటిమదనసౌందర్య ని, శాటభయద శూలహస్తశార్ఙ్గధరసఖా
పాటించి నిన్నుఁ బొగడెదఁ, దాటిపరితి రామలింగ ధవళశుభాంగా.
క. కంతుని జనక మురాంతక, శాంతహృదయ తావకాంఘ్రి జలజంబులు నే
సంతతమును మదిలోపలఁ, జింతించెదఁ దాటిపర్తి చింతలరాయా.
శ్లో. వ్యాసం వసిష్ఠనప్తారం శక్తేఃపౌత్ర మకల్మషమ్
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్.
శ్లో. మునిం స్నిగ్ధాంబుదాభాసం వేదవ్యాస మకల్మషమ్
వేదావాసం సరస్వత్యా వాసం వ్యాసం నమామ్యహమ్.
శ్రీవేదవ్యాసభగవాన్ నారాయణాయనమః
శ్లో. తత్త్వవిద్యాపయఃపూర వర్ధితచ్ఛాత్రబాలకమ్
రాగయోగసుధాతార్క్ష్య సుబ్రహ్మణ్యగురుంభజే.
క. విద్వన్నజకంఠీరవుఁ, డద్వైతవిచారి వర్ణితాధికగుణసం
పద్విభవమతోద్ధరుఁ డ, స్మద్వరగురు సుబ్బయోగిమండను గొలుతున్.
శ్రీమదస్మద్గురుభ్యోనమః"- అనికలవు.

(56) పృథుచరిత్రము- గ్రం. సం. 531.

ఈప్రబంధ మెన్నియాశ్వాసములదో కాని పరిషద్గ్రంథాలయములో నున్నది యసంపూర్ణగ్రంథము- తృతీయాశ్వాసములోఁ గొంతభాగమును జతుర్థాశ్వాసములోఁ గొంతభాగమును మాత్రము కలవు. తృతీయాశ్వాసాంతగద్య మిట్లున్నది.

"ఇది శ్రీమత్పంచాక్షరీపంచదశాక్షరీమంత్రప్రసాదాసాదితైకసంథాగ్రహణనవ్యకావ్యవిద్యావధాన షట్సహస్రసులప్రధానప్రధాన హరితహరితస

గోత్రపవిత్ర చరిత్రప్రభట్ట పట్టమట్టపోతనామాత్యపౌత్ర పెద్దనామాత్యపుత్ర సారసారస్వతవిభ్రాజి సరస్వతిసోమయాజిప్రణీతం బైనభృగుచరిత్రంబనుమహాప్రబంధంబునందు తృతీయాశ్వాసము-

క. శ్రీమద్గంగాజూటీ, హైమవతీభానునిమితమహత్త్వగుణమయ
తా్వమితమూర్త్యనుషంగా, ప్రేమాంచితశిఖితురంగ భీమయలింగా!

ఇది చతుర్థాశ్వాసాదిపద్యము. కృతి భీమలింగేశ్వరస్వామి కీయఁబడినది. ఈకవి గోదావరీమండలములోనివాఁ డనుకొనవచ్చును. కృతిద్రాక్షారామభీమలింగమున కిచ్చుటయుఁ దత్సమీపమునసే వెలువలపల్లిలో పట్టమట్టవా రుండుటయు దానికిఁ గారణము. పట్టమట్ట సోమనాథకవి యనునతఁడు స్కాందపురాణములోని సూతసంహితను దెనిఁగించి బిక్కవోలిప్రభు వగుకామారెడ్డి కంకితముచేసెను. సోమనాథకవియు సోమయాజియు జ్ఞాతులే యని తోఁచుచున్నది. సూతసంహితను గృతినొందిన కామారెడ్డి షట్చక్రవర్తిచరిత్రమును రచించిన మల్లారెడ్డియన్న. ఈమల్లారెడ్డియే శివధర్మోత్తరమను గ్రంథమును రచించి తనయన్న కామారెడ్డికిఁ గృతియిచ్చెను. కామారెడ్డికాలము కవులచరిత్రమునకుఁ దెలియలేదఁట. మల్లారెడ్డి ఇబ్రాహింకాలములోనివాఁడనియు ౧౫౫౦- ౧౫౮౧ సం॥ లో నుండుననియు నిర్ణయించియే యున్నది. కావున కాలనిర్ణయములోఁ జిక్కు లేదు. బిక్కవోలును గోదావరిజిల్లాలోని భిక్కోలని కవులచరిత్ర మనుకొనుచున్నది. రాజమహేంద్రవరమును బాలించిన వీరభద్రరెడ్డి మొదలైనరెడ్లసంబంధుఁ డనితోఁచుచున్నదనుచున్నది. అది నిజాం రాజ్యములోని సిద్ధరామేశ్వరక్షేత్రమునకుఁ జేరిన బిక్కవోలు గాని యీబిక్కోలు గాదు. దోమకొండసంస్థానాధీశ కామినేనివంశసంభూత రాజామల్లారెడ్డికవిప్రణీత శివధర్మోత్తరము పీఠికఁ జదివినఁ దేటపడును. దానిని శ్రీరాజా మహారణ నీరవంత్ బహద్దరుగారు దోమకొండ సంస్థానాధిపు లచ్చువేయించి ప్రకటించిరి. మల్లారెడ్డి షట్చక్రవర్తిచరిత్రను రచించినపిమ్మట రచించిన దగుటచే శివధర్మోత్తరము విషయమును బలువురు తెలిసికొనుటకు వలనుపడలేదు.

సరస్వతీసోమయాజి గోత్రసూత్రాదులు పైగద్యమువలననే స్పష్టమగుచున్నవి. కవిత్వము రసవంతమైనది. చూడుఁడు-

మ. అనలం బున్నది నీకుమండలములో నవ్వేఁడి లేకున్న నీ
తనుమధ్యంబున లాంఛనచ్ఛలమునం దద్ధూమ ముప్పొంగునో
వనితామానసదేహదుస్సహతరజ్వాలాశిఖావైఖరుల్
గనునో నీయమృతస్వరూపకరముల్ కాకోలకంఠాకృతుల్.

ఉ. ఏమని దూఱుదాన జగదీశ్వర నిన్ను సముద్రనేమిమ
స్వామినిగా మహాఘనులఁ గన్నదిగా కమలాసపత్నిగా
సోముని మూర్తిగా యనక చూచెద వాగ్రహదృష్టి నయ్యయో
కాముని తల్లిఁ జెప్పెడిదిగాక నృపాలుర నేల చెప్పఁగన్.

ఉ. అత్త సుధాబ్ధిపుత్రికిని నాయమకోడలికొమ్మ శారదా
మత్తచకోరనేత్రికిని మైత్రియ కాని విరోధ మెయ్యెడన్
హత్తగఁ జేయఁ డీధరకు నాదిమభూపతి ప్రజ్ఞ యెట్టిదో
చిత్తజమిత్రశత్రులకుఁ జేయు మహత్తరమిత్రభావముల్.

ఉ. సారసజీవనంబులను సర్వజగజ్జనజీవనంబులన్
నీరసతీవ్రధామములఁ నిష్ఠురతం దపియింపఁ జేయఁగా
సారసబంధుశబ్దమును సర్వజగజ్జనబంధుశబ్దమున్
సూరున కింకఁ జెల్ల దనఁ జొచ్చిరి వేసవి నెల్లవారలున్.

ఈపృథుచరిత్రము సంపూర్ణప్రతి యున్నవారు పరిషత్తునకుఁ బ్రతి వ్రాసికొనుట కొక్కసారి పంపఁగోరెదము.

(57) ముక్తిచింతామణి- గ్రం. సం. 539.

ఇది యొక్క వేదాంతపద్యగ్రంథము. మూఁడాశ్వాసములు. కవి అండలూరి మల్లికార్జునకవి- గద్యము. "ఇది శ్రీమదఖిల విద్వత్కవిజేగీయమాన సరసకవితావిచిత్రాండలూరి శరభనార్యపుత్ర సమధిగతవీరశైవాచారవిధాన మల్లికార్జునాభిధానప్రణీతంబైన ముక్తిచింతామణి యను వేదాంతప్రబంధంబునందు రాజయోగనిరూపణం బన్నది సర్వంబును దృతీయాశ్వాసము."

ఈగ్రంథమును సృష్టికరణకులజుఁడును ముఖీకాశీపతిపృథ్వీమండలరమణాలబ్ధవిభవుఁడు నగు కృష్ణమంత్రి కంకిత మిచ్చెను. ముఖీకాశీపతిపృథ్వీరమణుఁడు శృంగవరపుకోటప్రభువు. శృంగవరపుకోట విశాఖపట్టణమండలములో నున్నది. ఈకృష్ణమంత్రి, పాత్రుని కృష్ణమంత్రి కావచ్చును. గ్రంథప్రారంభము:—

ఉ. శ్రీకుచకుంకుమం బెదను జెందఁగ డెందమునందుఁ జెందున
స్తోకదయారసంబు పయిదోఁచె ననం దగుభక్తలోక ర
క్షాకరుఁ డిందిరాధరుఁడు శాశ్వతవైభవలక్ష్మి నిచ్చి సు
శ్లోకుని గృష్ణమంత్రి నతిశోభనదృష్టిఁ గృతార్థుఁ జేయుతన్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా- అని- కృత్యాదిపద్యములు విడువఁబడినవి. ప్రథమాశ్వాసాంతమునందు-

చ. అతిబలభీమ సృష్టికరణాన్వయవారిధిసోమ కీర్తి గుం
భితకకుబంత బంధుకవిమిత్రవనాంత వసంబు సాధువ
ర్ణితకృతధర్మ షడ్గుణవినిర్జితశాత్రవమర్మ మేరుప
ర్వతసమధైర్య కాశిపతిరాజహితాదృతకార్యధీమణీ.
ఘనవైభవసాంద్ర సృష్టికరణకులేంద్రా! అను మొదలగునవి కలవు.

క. శ్రీముఖకాశీపతిపృథ్వీమండలరమణలబ్ధవిభవైశ్వర్యో
ద్దాముఖనీపంకజనీ, స్వామిఘృణీకృష్ణమంత్రి సామంతగుణీ.

ఇది ద్వితీయాశ్వాసాదిపద్యము. ఆశ్వాసాంతపద్యములు లేవు.
తృతీయాశ్వాసాదినిగూడ "శ్రీముఖకాశీపతి" యనుపద్యమే కలదు.
తృతీయాశ్వాసాంతపద్యములును లేవు. కవిత్వము మచ్చుచూడుఁడు.

గీ. అన్యసాధనంబు లన్నిటికన్నను, బోధనంబు మోక్షసాధనంబు
పాకమునకు వహ్నిపగిది నీజ్ఞానంబు, గలుగకున్న ముక్తిగలుగ దనఘ.

చ. వెలుచ ఘటాదులందుఁ బ్రతిబింబితమైన నభంబు మాడ్కి లో
నిలిచి యుపాధిసంగతి ననేకవిధంబుల భిన్నమూర్తియై
చెలఁగి శివుండు ప్రొద్దులు నశించినఁ గేవలుఁడై చిదాత్మయై
యలరుటఁజేసి యాశివుని కన్య మొకించుక లేదు చూడఁగన్.

చ. మనసు నివృత్తిగాక లవమాత్రము చిత్తము శుద్ధిగాదు లో
నానరఁగఁ జిత్తశుద్ధి గనకుండిన జ్ఞానము లేదు జ్ఞానమా
త్మను సమకూడకున్నఁ బరతత్త్వముఁ గానరు తత్త్వ మబ్బకం
గనుఁగొనరాత్మ నాత్మకడగానక ముక్తులుగారు మెవ్వరున్.

రౌద్రి సం॥ అధికఆశ్వీయుజ బ ౧౦ ఆ॥ వరకు మలాల పాపయ్య వ్రాసెను.

(58) ఆంధ్రకుసుమావళి—గ్రం. సం. 552.

వారణాసి వేంకటరాయకవిప్రణీతము.

ప్రారంభపద్యములంబట్టి కవియుద్దేశము తెలియును.

క. శ్రీకంఠ భక్తవత్సల, లోకైకస్తుత్యనామ లోకాతీతా
శ్రీకశిమికోటపురహర, శ్రీకర త్రిపురాంతకాఖ్య శివశివలింగా !

గీ. పొసఁగ నాంధ్రశబ్దపుష్పంబు లొకకొన్ని, పద్యరూపగుచ్ఛపటలిఁ జేసి
యదియు మీకు మదికి నర్పణచేయుదుఁ, జిత్తజారి దీనిఁ జిత్తగింపు.

గీ. ఆంధ్రకుసుమావళియనునట్టి పేరఁ, దెనుఁగు భేదములొకకొన్ని తేటపఱుతుఁ
గోరి సత్కవిపల్కు లాధారముగను, దేవ నీదగుకరుణచేఁ దెలిసినట్లు.

గీ. ఆంధ్రశబ్దశాస్త్ర మనువార్ధినేర్పాటు, చేయనోరుల కెట్లుచెల్లనేర్చు
వల్లసానిపెద్ద నన్నయభట్టాది, శబ్దవేత్తలకును జనును గాక.

గీ. తొలుత సంజ్ఞల నొకకొన్ని దెలిపిపిదప, సంధిభేదంబులొకకొన్ని జూడదెలిపి
శబ్దసంగతు లెఱిఁగినసరణిఁ జెప్పి, యందుమార్గంబుఁ జెప్పెదనరసికొనుఁడి.

ఈకవిగద్యము—

"ఇది శ్రీమద్గౌతమసగోత్ర వారణాసిలక్ష్మీనృసింహార్యతనూభవ వేంకటరాయనామధేయప్రణీతంబైన యాంధ్రకుసుమావళి యనుశబ్దశాస్త్రంబునందు సంజ్ఞాపరిచ్ఛేద సంధిపరిచ్ఛేద శబ్దపరిచ్ఛేదంబులు సర్వంబును నేకాశ్వాసము" మచ్చుపద్యములు—

గీ. దీర్ఘవర్ణమందుఁ దేరిచూడంగను, సున్న లేనియట్లు నున్నయట్లు
నర్థబిందు వనఁగ నరసున్న యనఁగను, పేర నిదియుఁ జెల్లు భేర్మిరుద్ర.

క. పుల్లింగశబ్దజాలము, చెల్లు మహాత్తులనఁగ మఱి శ్రీజడపశ్వా
ద్యుల్లసిత శబ్దజాలము, నెల్లెడ నమహత్తులనఁగ నీక్రియఁ జెల్లున్.

క. నీవును వచ్చితి వనఁగను, వావిరి మఱియొకఁడు వేఱె వచ్చినయట్లే
నీవును జనుమని యనఁగను, భావంబున వేఱె యొకని బంపెదననుటన్.

"శేనాధిపత్యం శేషాచార్యులు నల సం॥ జేష్ట బ ౧ లక్ష్మీం వారం నరికి యీకుసుమావళిలో నక ప్రకరణాం వ్రాసె నని తెలియగలందులకు సుజనులయినవారిని ప్రార్థిస్తాను" అని చివరనున్నది.

శ్రీరస్తు.

రసాభరణము.

ప్రథమాశ్వాసము. *

శ్లో. శృంగారహాస్యకరుణా రౌద్రవీరభయానకాః
బీభత్సాద్భుతశాంతాఖ్యా రసాః పూర్వైరుదాహృతాః.

సీ. చారుశృంగారరసస్థాయి రతి యగు హాస్యరసస్థాయి హాస మరయఁ
గరుణరసస్థాయి పరఁగ శోకంబు రౌద్రస్థాయి క్రోధమై తనరుచుండు
వీరరసస్థాయి వెలయు నుత్సాహంబు తలఁప భయానకస్థాయి భయము
ప్రకట జుగుప్స బీభత్సరసస్థాయి విపులాద్భుతస్థాయి విస్మయంబు
విమలశాంతరసస్థాయి శమ మనంగ, నిట్లు నవరసములకు నూహింపఁగలిగి
యుచితస్థాయిభావంబు లతిశయిల్లుఁ, బ్రసవఫలరాసులకుఁ బాదపంబులట్లు.

క. రత్యాది నవకమునకుం, బ్రత్యేకము లక్షణములు పన్నుగ నార్య
స్తుత్యములై హృద్యము లగు, సత్యుత్తమలక్షణముఁ బ్రియంబునఁ దేర్తున్ †

క. తరుణులుఁ బురుషులు నితరే, తరసంభోగేచ్ఛ లెలమి దలకొనఁగాఁ ద
త్పరమతిఁ దివురుట శృంగా, రరసజ్ఞులమతమునందు రతి యన నెగడున్.

— రతికి నుదాహరణము —

ఉ. మారుఁడు రూపవంతుఁడు, హిమద్యుతి చల్లనివాఁడు, రమ్యసం
చారవినోదశీలుఁడు వసంతుఁడు, వెండియు సద్గుణాఢ్యు లు
న్నారు మహీశు లెవ్వరును నాహృదయంబున కింపు గారు నా
కోరిక సర్వసేవ్యుఁ డగు గోకులనాయకుఁడే తలోదరీ.

క. క్రూరత లేని వికారా, కారాద్యము లెచటనైనఁ‡ గలిగిన వేళన్
బోరనఁ దోఁచెంచు మనో, హారివికాసంబు పేరు హాసం బయ్యెన్.

— హాసమున కుదాహరణము —

ఉ. శౌరి రఘుప్రభుండు రవిజాత పయోనిధి యంచు గోపికల్
తోరపుఁదీఁగెతోఁకలును దోఃపదయానముఁ బూని వానరా
కార మెలర్పఁ దాఁటుచును గంతులు వేయుచుఁ బాఱు లెంచి త
త్తీరనగంబులన్ § శిలలు దెచ్చి గుభుల్లున వేతు రార్చుచున్.

---

*కృత్యాదిపద్యములు లభింపలేదు. †దేల్చున్ ‡లెచటనైనన్ §త్తీరనగంబులన్ (ఇందలి పాఠభేదములు చెన్నపురి దొరతనమువారి లిఖితపుస్తకభాండాగారప్రతినుండి గ్రహింపఁబడినవి.)

క. విధివశమునఁ దన ప్రజకగు, నిధనాదులు వినినఁ దనదు నెమ్మనమున న
త్యధిక మగు నెగులు వొడమిన, నధీరమతిఁ బొగుల శోక మపగతశోకా!

— శోకమున కుదాహరణము —

ఉ. అన్న! సభాస్థలంబున దురాత్మకులై తలపట్టి యీడ్చి రం
దున్న ప్రభుల్ గనుంగొనఁగ నొల్వఁ దొడంగిరి చీర శూరులు
న్నన్ను నుపేక్ష చేసిరి యనాథఁ జుమీ కరుణింపు దిక్కు నీ
వన్న వధూటిమాట విని యక్షయ మంటివి నెత్తమాడుచున్.

క. ఏపున నితరుల ద్రోహా, లాపాదులు తనదుపీనుల౯ సోకినచో
నేపురుషునిమదిఁ బొడలుఁ బ్ర, కోపజ్వలన మది నెగడఁ గ్రోధ మనంగన్.

— క్రోధమున కుదాహరణము —

ఉ. తిట్టులు పెక్కు సైఁచితి మతి న్ననుజాధముఁ జేలక్రొవ్వెనో
యిట్టులు ధర్మరాజసభ నెగ్గులు పల్కిన దైత్యకోటి ము
ప్పెట్టులఁ దూలఁదోలు మదభీప్సితదర్శన మీసుదర్శనం
బెట్టులు సేయునో యిచట నిందఱుఁ జూతురుగాక చైద్యునిన్.

క. లోకోత్తరకృత్యంబులు, గైకొని యవి *యెడపకుండఁ గావించు దృఢా
స్తోక ప్రయత్న మది సుగు, ణాకర యుత్సాహ మనఁగ నభినుతి నొందున్.

— ఉత్సాహమున కుదాహరణము —

ఉ. బాణునిఁ గాతునంచుఁ బటుబాహుబలంబున నడ్డగించి యీ
స్థాణుఁడు దానునుం బ్రమథసంఘముఁ బన్నినఁ బన్నినీ రణ
క్షోణిఁ బరాక్రమస్ఫురణ చూపెద శత్రుని యేపు మాపెదన్
శోణితపట్టణంబు వెసఁ జొచ్చెదఁ ద్రుంచెద దైత్యహస్తముల్.

క. ఘోరము లగునత్యుగ్రా, కారాదులవలన మనసు కళవళపడఁగా
సైరింపరాక తూలుట, గూరయ భయ మనఁగ నెగడు నభయవిధాయీ.

— భయమున కుదాహరణము —

ఉ. మించుగఁ బాంచజన్య మెలమిం గరపద్మయుగంబునందుఁ గీ
లించి నిజాధరోష్ఠమున లెస్సగఁ గూర్చి మురారి లీలఁ బూ
రించిన గుండియ ల్వగిలి వ్రెక్కొను భీతి నశేషదైత్యులుం
జంచలచిత్తులై నలుదెసం జెడి పాఱిరి తద్ఘనధ్వనిన్.

---

*యడపకుండ.

క. మేదోమాంసాసృక్శ్వ, ల్యాదివివిధదుష్టదర్శనాదులవలనం
బ్రాదుర్భవించుహేయం, బేది యది జుగుప్స యనఁగ నెన్నికకెక్కున్.

— జుగుప్స కుదాహరణము —

ఉ. చిక్కిరి నేఁడు రక్కసులు నీ బలభగ్ననిముష్టిఘట్టనం
బుక్కటిమద్యముల్ రుధిరపూరము నొక్కటిగా బుగుల్కొనం
గ్రక్కుచు నీరధారఁ దెగి కండలు గుండెలుఁ గీకసంబులుం
దక్కక చిక్కు జీరువడి దగ్గఱ రాలెఁ బూతిగంధముల్.

క. క్షితిఁ గారణంబుకంటెను, వ్యతిరిక్తం బైనయట్టి యభినవకార్య
స్థితిదర్శనచేతోవి, స్మృతి* విస్మయ మనఁగ నుల్లసిల్లు ముకుందా.

— విస్మయమున కుదాహరణము —

చ. కొడుకుఁడ వైననీకు నిదె కొమ్మనుచున్ సెలవిం గరాంగుళిం
బిడి భువనప్రపంచము లనేకము లంగిటఁ గాంచె నందులోఁ
గొడుకున కుగ్గువెట్టు తనకోమలరూపము నొప్పఁ గాంచి య
ప్పడఁతి యశోద నివ్వెఱఁగుపాటు వహించె మనోగతంబునన్.

క. ఎరవగు† సంసారం బ, స్థిరముగఁ గని నిర్వికారచేతనుఁ డగు న
ప్పురుషుని సుఖదుఃఖాద్య, స్మరణము లోకంబునందు శమ మైచెల్లున్.

— శమమున కుదాహరణము —

చ. కటకట! రాజ్య మంత్యనరకం బట దేవపదంబు లన్నియుం
గుటిలవినాశభర్జనలకు న్పదవం బట యింక సౌఖ్య మే
మిటఁ గల దంచు సర్వమును మిథ్యగఁ జూచు బుధాళి లోనిసం
కటములు బాహ్యదుర్దశలుఁ గ్రాఁగు గదాధరరక్షణంబునన్.

క. స్థాయిత్వం బీభావని, కాయంబున కేమిట న్విఘాతము లేకు
న్ప్రేయ మగు వెండి యేమిటఁ, బాయక తలకొను రసానుభవ మనిరేనిన్.

వ. స్థాయిభావములు సజాతీయ విజాతీయంబులం జెడక దృఢవిభావ సదమలానుభావ సాత్త్వికభావసంచారికభావముల రసములై వర్తించు నందు సజాతీయ విజాతీయభావము లెట్టి వనిన.

క. అరయ సజాతీయములై, జరగు నిజస్థాయిభావజనితాంతరముల్
సారిది విజాతీయములై, జరగుఁ బరస్థాయిభావజనితాంతరముల్.

---

*విస్మృతి †ఇరవగు

వ. మఱి విభావం బెట్టి దనిన.

క. చను నాలంబన ముద్దీ, పన మనఁగా ద్వివిధమై విభావము మఱి యం
దున నాలంబన మన్నది, ననుపమసమవాయికారణము రసమునకున్.

వ. మఱియు నిమిత్తకారణం బగు నుద్దీపనవిభావం బెట్టి దనిన.

క. ఇల నుద్దీపన మొకటియు, నలి నాలంబనగుణం బనంగాఁ దచ్చే
ష్టలు నా దదలంకృతి యన, నలరుఁ దటస్థములు నాఁగ నగునలు దెఱఁగుల్.

క. తొలఁగను కార్యము మొదలం, గలసియుఁ జేయు సమవాయికారణ మది తాఁ
గలయక కార్యమొనర్చును, నలిఁ దొలఁగు నిమిత్తకారణం బనునది తాన్.

క. అనుభావంబు కటాక్షం, బును భుజవిక్షేపణంబు మొదలయి కార్య
త్వనిరూఢి నుల్లసిల్లును, విను స్తంభాదు లష్టవిధసాత్త్వికముల్.

క. తగు సంచారము లనఁగా, మొగి నిర్వేదాదిభావములు ముప్పదిమూఁ
డగు రసికులమతమున నవి, జగమున సహకారు లగుచు సన్నుతి కెక్కున్.

గీ. కారణముఁ గార్యమును సహకారిచయము, నైవిభావాదు లిట్లుఁ దగినతిశయిల్లు
నీసమూహంబు రసములం దెట్లియట్ల*, నడచుఁ దత్తద్రసానుగుణంబుగాఁగ.

ఉ. ఆదట వర్ధమానవిభవాతిశయంబున వార్ధులట్లు ర
త్యాదులు వీచులట్లుదయమౌ నడఁగుం బెరభావపంక్తి ని
ర్వేదముఖోపభోగరుచివృద్ధిరసం బది నాట్యసంగతిన్
మోదమెలర్ప సభ్యులమనోగతులం†దగు కార్యమై చనున్.

క. రసములవలనరసంబులు, పొసఁగఁగ నుదయించు ననియుఁ బూర్వోక్తముగన్
వసుమతి నొకరసమున కొక, రసము విరసమనియుఁ జనుపురాకృతకృతులన్

సీ. శృంగారమునఁ బుట్టెఁ జెచ్చెర హాస్యంబు గలుగు రౌద్రంబునఁ గరుణ మఱియు‡
వీరంబువలన భావింప నద్భుతమగుఁ బటుభయానకము బీభత్సఁ బొడముఁ
బరఁగు శృంగారబీభత్స లొండొంటికి హాస్యంబుఁ గృపయు నన్యోన్యరిపులు
రౌద్రాద్భుతములు పరస్పరద్వేషులు మిథ్యాహితు ల్వీరభయానకములు
త్రివిధలక్షణముల§ దీపించు నన్నియు, రూపమునఁ దలిర్ప రూపరసము
వాక్ప్రవృత్తిఁదోఁప వాగ్రసంబగుఁ గ్రియ, లందుఁ గానఁబడుఁ గ్రియారసంబు.

సీ. శృంగారముత్పలాంచితము విష్ణుఁడు రాజు1 తెలుపుహాస్యము గణాధిపుఁడు భర్త2
కరుణ కపోతంబు కాలుఁ డేలిక రౌద్ర మవ్యక్తరాగంబు హరుఁడు వరుఁడు

---

* కెల్లనిట్లు † మనోగతులం ‡ రౌద్రమునఁ బ్రఖ్యాతకరుణ § లక్షణములు 1. భర్త
2. ఱేఁడు.

వీరంబు గౌరంబు విభుఁడు వజ్రి భయానకము ధూమ్రరుచి మహాకాళుఁడీశుఁ
డసితంబు బీభత్స మధిపతి నంది యద్భుతము పీతము దయితుండు బ్రహ్మ
వర్ణముల నెల్ల మీఱి యశ్వాదిపరత, వెలయు నిర్వేదధృతిభావములను శాంత
మిల్లు రసవర్ణముల రసాధీశ్వరులను, గోరి యెఱుఁగుట రసికత గోపకృష్ణ.

క. ఎసఁగం దొమ్మిది విలస, ద్రసములు తత్తదధిదేవతాసహితముగా
రసశాస్త్రకోవిదులమా, నసములకు నుదాహరింతు నవపద్యములన్.

శృంగారరసము—

ఉ. శ్రీకుచకుంభకుంకుమరుచి స్మణికోచులు వైజయంతికా
స్తోకమరీచులుం గనకశోభితవస్త్రములు న్నిజోజ్జ్వల
శ్రీకి నవీనవిస్ఫురణఁ జేయఁగ గోపవధూసమేతుఁడై
గోకులవీథుల న్మెఱయు గోపకుమారుఁ డుదారలీలతోన్.

హాస్యరసము—

ఉ. నిక్కి జటాపుటస్థశశినిం దనతొండము సాఁచి పెర్చి యా
చక్కటి గౌరి సూడ నిలఁ జల్లినఁ బెక్కుముఖంబులై చనన్
గ్రక్కున శూలిహాస్తదశకంబున నాఁపినభంగి* చూచి వై
గ్రక్కదలంగ నవ్వుచును గంతులు వేసె గజాస్యుఁ డుబ్బుచున్†.

కరుణరసము—

చ. హరి నొకనాఁడునుం గొలువరా బహుబాధలఁ గుంద నుస్తులై
తిరి నరులార దిక్కుగలదే భవదుత్కటశోకబాష్పముల్
పొరిఁ బొరి నేఱులై మిగులఁ బొంగి సముద్రసమంబులయ్యెఁ దే
ప్పరముగ నంచు నారకులఁ బల్కె గృతాంతుఁడు గద్గరంబునన్.

రౌద్రరసము—

చ. కుపితకపర్దిదుర్దమతఁ గూలుఁ బురత్రయ మొండెఁ గాక యా
త్రిపురనిశాటకోపమునఁ దీఱుజగత్త్రితయంబు నొండె నా
విపులపరాక్రమం బొకని వీక్షణ నేర్చునె నాఁగ ఘోరతం
బపుడు త్రినేత్రుఁ డొక్క నిశితాస్త్రసువర్ణశరాసనాస్యుఁడై.

వీరరసము—

ఉ. స్రుక్కక చక్కనై నిలువు శూరుఁడ వైనను మార్కొనంగ నీ
వెక్కడఁ బోయెదంచుఁ గడు నేపున వృత్రుని బట్టి దాఁకె ను

* నాఁగినభంగి † డుబ్బుచున్.

క్రొక్కిన వజ్రధారల నహీనమయూఖము లంతరిక్షముఁ
దిక్కులు బిక్కటిల్లఁ నదితిప్రియపుత్రుఁ డుదగ్రలీలతోన్.

భయానకరసము—

ఉ. ఆలమునందు ఘోరదనుజావళిఁ గూల్చి నిజాస్యరేఖనా
భీలత దోఁప వాలు జళిపించుచు హుంకృతు లుల్లసిల్లఁగా
శూలికిఁ దత్పరాక్రమముఁ జూపెడువేడుక నేగునమ్మహా
కాళి విజృంభణంబుఁ గనఁ గాలునికైనను భీతిపుట్టదే.

బీభత్సరసము—

చ. దురమున నందికేశ్వరుఁడు దుర్దముఁడై నుఱుపంగ రాక్షసో
త్కరవరగాత్రముల్ మెదిగి కాళ్లును జేతులు నుత్తమాంగముల్
బరులును వీఁపులుం బిఱుదుఁ బ్రక్కలు రూపఱ సృగ్గిరొంటె* పైఁ
బురపుర ద్రింగుచుం† గదురు భగ్గున నామట నున్నవారికిన్.

అద్భుతరసము—

చ. చెలువుగఁ బచ్చిపూఁటఁ దగఁ జేసిన కుండనుదేహ మందులో
జల మనలంబు నాయనలసంఘము మీఁదట నోలి వాయు వి
‡ట్టలముగ నొక్కబట్టబయటం బదిలంబుగ నిల్పి పెక్కురూ
పుల సృజియించె బ్రహ్మ తలపోయఁగఁ జిత్రచరిత్రుఁ డెవ్వఁడన్.

శాంతరసము—

ఉ. మ్రొక్కిన వెక్కిరించినను మోదిన గందము దెచ్చి పూసినం
ద్రొక్కిన నెత్తికొన్నఁ గృపతోఁ గుడిపించినఁ బస్తువెట్టిన
న్నిక్కను స్రుక్కు లేక తరుణీజనులందును స్రాఁకులందుఁ దా
నొక్కవిధంబ కా మెలఁగుచుండు మహాత్ములఁ జెప్ప నొప్పగున్.

క. నవరసములయందును గా, రవమున శృంగారవీరశాంతాద్భుతముల్
భువి లోకోత్తరనాయకు, నవిరళమున నాశ్రయించు నది యె ట్లనినన్.

సీ. రసము నాయకసమాశ్రయమునఁ బ్రావీణ్యఁ దగునటు చేష్టల నైనఁ దత్క
థాకథనంబున నైన సామాజికప్రకరానుభావ్యమై పరఁగుచుండుఁ
బరగతంబయ్యు సద్భావనచే రసోదయవిశేషము విరుద్ధంబు గాదు
మఱియు నహాలతాద్యాదిమహిళా ప్రసంగంబు వినుచు సభ్యులు§ నిజవనితలందుఁ

*రొంటెపై †బొంగుచున్ ‡ట్టలముగనొక్క బయటం బదిలంబుగనిల్పియు వాని పెక్కురూ-
§సభ్యులు.

దలఁపు నిలుప* రసాశ్రయత్వంబు గలుగు† శ్రీ
ననుకరణమాత్రమై యుండు నాశ్రయంబు
గాదు, భావకత్వాదులు గలిగనేని
వాఁడు సామాజికులయట్టివాఁడ యగును.

క. ప్రకటనటుఁ డరయ సామా, జికసముఁ డగునేని వానిచే ననుభావా
దిక మెట్లొదవు ననిన వా, నికి నిది యభ్యాసజనితనిపుణత యయ్యెన్.

ఉ. వాసన నొప్పుప్రేమ మిరువంకల లే కొకవంకఁ జెప్పిరే
నేసతియైనఁ బల్వురకు నిచ్చయొనర్చుటఁ జెప్పిరేని త
ద్భాసురలీల మ్లేచ్ఛమృగపక్షిగతంబుగఁ జెప్పిరే రసా
భాసముగా నెఱుంగుడురు భావకు లిట్టివిధప్రయోగమున్.

వ. అందును.

క. అరయ సంజ్ఞాప్రకరణ, మీరీతిఁ దనర్చి వెలయు నిట రత్యాది
స్ఫారప్రకరణమును శృం, గారప్రకరణము నాయకప్రకరణమున్.

క. నవరసనాశ్రీనిధి, నవఖండమహీతలంబునకు నొడయఁ డాగిన్
నవనలినాసనజనకుఁడు, నవనిధిసదృశుండు సజ్జనవ్రజమునకున్.

గద్యము.

ఇది శ్రీవాణీవరప్రసాదలబ్ధవాగ్వైభవ తిక్కనామాత్యసంభవ సుకవిజన
విధేయ అనంతనామధేయ ప్రణీతం బైన రసాలంకారంబునందు‡
నవరసస్థాయిభావంబులును సజాతీయవిజాతీయంబులును
విభావానుభావసాత్త్వికభావసంచారికాభావంబులును
రసజన్మరసవిరోధాదులును సంజ్ఞాప్రకర
ణంబు నన్నది ప్రథమాశ్వాసము.

---

*నిలుపు †గలదు ‡రసాభరణ మని వాడుకలోను గ్రంథాదిని గలదు.

శ్రీరస్తు.

రసాభరణము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీయుతుఁడు భక్తలోకము, నోయుతుఁ డాధ్రువవిభీషణుల నాకల్ప
స్థాయిగ రక్షించిన కరు, ణాయుతుఁడగు ధ్రువపురీశుఁ డధిపతి మాకున్.

క. మును సాధారణరూపం, బునఁ బ్రకటస్థాయిభావముగఁ గ్రమగతిఁ జె
ప్పిన రతికిని సాధారణ, వినుతవిశేషంబు లిచట వివరింపనగున్.

మ. రతి దా నాయకనాయికాదిపరతన్ రంజిల్లు శృంగారమై
క్షితిలో దేవగురుద్విజాదిపరతం జెన్నొందు సద్భక్తియై
సుతమిత్రాశ్రితసోదరాదిపరతన్ సొంపారు వాత్సల్యమై
మిఱి చెప్పంగలదే రసస్థితికి జేర్మిం జూడఁగా నెయ్యెడన్.

వ. ఇట్టి శృంగారభక్తివాత్సల్యంబుల కుదాహరణము—

శా. ప్రేమం జూచిరి ప్రాణనాథుఁ డనుచున్ బింబాధరీరత్నముల్
స్వామిత్వప్రణిపత్తిమైఁ గొలిచి రోజం బౌరలోకంబు చే
తోమోదంబునఁ బుత్రభావనఁ గడుం దోతేర నంతన్ ఘన
శ్రీమీఱ న్వసుదేవదేవకు లోగిన్ సేవించి రావెన్నునిన్.

వ. మఱి తత్సజాతీయ విజాతీయంబు లెట్టి వనిన.

క. మొదల సజాతీయం బను, నది విభునకు నాయికాంతరాలోకనమై
పొదలు విజాతీయం బను, నది క్రోధాఖ్యంబు రెండు నహితము రతికిన్.

ఉదాహరణము—

ఉ. ఎన్నఁడు చూచె నన్ను నతఁ డింపుదలిర్పఁగ నాఁటనుండియు
న్నన్నన వెల్తిగాఁడు, పరమానవతీసతిపొంతఁ బోఁడు, ప్ర
చ్ఛన్నవిరోధి మజ్జనని చాయలువాఱఁగ నేమి పల్కిన
న్నిన్నక పోవుఁగాని తరుణీ మదిఁ గ్రోధము లేదు శౌరికిన్.

వ. మఱి విభావాదు లెట్టివనిన.

సీ. పరఁగ శృంగారవిభావంబులందు నాలంబనోద్దీపనలక్షణములు
నాలంబనంబు నాయకనాయికాకృతి రససమవాయికారణము దాన
ఘటకల్పనకు మృత్తికయుఁబోలె వెండి యుద్దీపనమ్మనునాల్గు తెఱఁగులందు
గురుతరాలంబనగుణము డా రూపయౌవనముఖ్యమై చేష్ట లనుపమాన

శ్రీరస్తు.

షోడశకుమారచరిత్రము*.

ద్వితీయాశ్వాసము.†

క. శ్రీమద్విరించితరుణీ, కోమలవీణానినాదకూలంకషవా
గ్భామాభిరామ సుకవి, స్తోమనుతౌన్నత్య యన్నసూరామాత్యా. ౧

వ. ‡ అక్కమలాకరుండు, బుద్ధిసాహాయ్యుండు ను వివేకనిధియు ను గాంతి
మంతుండు ను యశఃకేతుండు ను గరుణాకరుండు ను బ్రభాకరుండు ను
జిత్రకరుండు ను నీతిమంతుండు ను ననుమంత్రితనూజు లెనమండ్రును,
భీమభటుండు ను దీర్ఘబాహుండు ను దృఢముష్టి యు విక్రమకేసరియు
నను దండనాయకతనయులు నలువురును, మతిమంతుండును గళానిధియు
వసంతకుండు నను పురోహితపుత్రకులు మువ్వురును, బ్రాణమిత్రులై నిరం
తరంబును బరివేష్టించి కొలువ నొక్కనాఁడు. ౨

మ. చెలులుం దానును వేడ్కమీఱ విలసచ్ఛృంగారుఁడై తత్పురీ
లలితోద్యానములందుఁ బుష్పితలతాలాస్యంబు లీక్షింపుచు
న్గలకంఠీభ్రమరీనినాదము లగణ్యప్రీతి సంధిల్ల లీ
లలఁ జేసెన్ జనమేజయాత్మజుఁడు కాలక్షేప మేపారఁగన్. ౩

వ. ఇట్లు వినోదపరాయణుండై యొక్కశీతలతరుచ్ఛాయాతలంబున నెచ్చెలు
లుం దానును సుఖాసీనులై యున్న సమయంబున సాధకుం డొక్కరుండు
నిజేచ్ఛనరిగి వారలం గని చేరవచ్చిన నక్కుమారుండు వినతి నాతని నాద
రించి మీ రెవ్వ రెచటి కేగెద రని యడిగిన. ౪

క. సాధకుఁడ నేను. సుమహా,(సాధి) కు నొకసిద్ధుఁ గొలిచి యతనియనుపునన్
సాధింపఁ గడిఁదియగునది, సాధింపఁగ నిశ్చయించి చనుచున్నాఁడన్. ౫

సీ. అది యెట్టి దనిన వింధ్యాటవిలోపలఁ గరమొప్పు శింశుపాతరువుదండఁ
బాతాళవత్తుఁడన్నపన్నగేశ్వరుపాల వైడూర్యకాంతి యన్నాలు వహ్ని
దీధితి యనిమెడు దివ్యరత్నము గల దావాలు ధరియించి యాతఁ డేడు
దీవులు నేలు నాదివ్యరత్నముకడ నైనఖిలసిద్ధులు గల వధిప నేను
వాని నిప్పుడుసాధింపవలనుమెఱసి, యెంతుననుటయునలరిమహీశసుతుఁడు
సఖుల నీక్షించి వారల సమ్మతమున, నతనితో నిట్టు లనియె నత్యాదరమున.

---

* షోడశరాజకుమారచరిత్రము- షోడశనందనచరిత్రము- అనియుఁ గలదు.

† ప్రథమాశ్వాసము పూర్తి లేదు. గ్రంథపాఠములు మెండు.

‡ కమలాకరుఁడు జనమేజయుని రెండవకుమారుఁడు- కథానాయకుఁడు. § కర్త-

శా. ఏను న్మంత్రులఁ దోడువచ్చెదము నీ కీప్సార్థ యన్నర్ణ ధరి
శ్రీనాథాత్మజు నిచ్చ మెచ్చుకొనుచుఁ దివ్యౌషధిశ్రేణితో
స్నానంజేసి రసంబు తత్పదములం దొట్టించి యద్రిస్థలీ
యానోదగ్రత వారుఁ దానుఁ జని వింధ్యారణ్యదేశంబునన్. ౭

గీ. పాంసుసంఛన్న మైనకూపంబుఁ దడవి
దాని చేరువ శింశుపాతరువు క్రింద
నగ్నికుండంబుఁ బొడఁగని యచట నిలిచి
తనసచివులు రక్షకులుగాఁగ నియమమున. ౮

వ. సుస్థిరాసనాసీనుం డై సాధకుండు ఖదిరేంధనంబుల వేల్వం దొడంగిన-

క. బిగిచన్నులఁ దెలికన్నులు, నగుమోమును మెఱుఁగుమేనునయనానందం
బుగఁ బద్మనయన యొక్కతె, యగణిత విభ్రమముతోడ నరుదెంచుటయున్

సీ. అలినీలవేణీకచాంధకారంబుచే మనసాంధకారంబు పొదివికొనఁగ
నరుణారుణాధరయధరరాగంబుచే భావజరాగంబు పట్టుకొనఁగఁ
జంచలనేత్రదృగ్జాలంబుచేత దర్పకబాణజాలంబు పర్వికొనఁగ
నురుకుచకుచచక్రయుగముచే శంబరరిపుజైత్రచక్రంబు ద్రిప్పికొనఁగ
నుల్లముగరంగ వైశికపల్లవిలఁగ, ధైర్య మెడలంగ మంత్రతంత్రములుమఱచి
తలఁపుఁజూపునన గనఁదగిలియుండ,సంయమభ్రష్టుఁడైయుండెసాధకుండు.

వ. ఇట్లు సాధకుండు కామాతురుం డై మంత్రసామర్థ్యంబు గోలుపోయిన.

క. పారావతాత్మపనుపున, ఘోరతమం బడర భూతకోటులు భయదా
కారత సాధకుఁ బొదివి మ,హారవ మెసఁగంగ నార్చి యాగ్రహమొప్పన్.

వ. కడకాలు వట్టి దవ్వులం బడవైచిన వాని వెదక సంభ్రమించి యందఱు
నన్నివంకల నమ్మహాటవి దరియం జొచ్చి వెదకి వెదకి దిగ్భ్రమనొంది వచ్చిన
జాడ యెఱుంగక యొండొరులం బొడగానక తిరుగుచుండ భూపాలనంద
నుండు కొన్నిదివసంబులు చెలులం దడవి యొక్కనాఁ డొక్కయేటిదరి
నరుగుసమయంబున. ౧౪

ఉ. గ్రాహము తన్నుఁ బట్టినఁ గిరాతుఁ డొకండు ఘనార్తిఁ గూయుడు
న్సాహసమార నానృపతినందనుఁ డానదిఁ జొచ్చి యుద్ధతి
న్బాహుశితాసి దానివదనంబు రయంబున వ్రచ్చి బోయ న
వ్వాహిని వెల్వరించుటయు వాఁడు ముదంబెసఁగంగ నమ్రుఁడై. ౧౫

క. పూని యకారణబంధుఁడ, వై నాప్రాణములు గాచి తసమానకృపాం
భోనిధి నను నీదాసుని, గా నేలితి, రమ్ము నాయగారమ్మునకున్. ౧౬
వ. అని తా నేలెడి కిరాతపల్లికిం దోడ్తెచ్చి చని సముచితసంభావనంబు లొన
రించి నిజగృహంబులలో నొక్కరమ్యసదనంబున నునిచిన నుండి నాఁటి
నిశాసమయంబున రత్నదీపప్రభావిభాసితం బగుతన్నివాసంబు గలయం
గనుంగొనుచున్నపుడు దైవయోగంబున. ౧౭
చ. ఒకపురినెమ్మిఁ గాంచి ప్రియమొందఁగ బంధములూడ్చి పట్టి యం
గకములు దువ్వి దానిమెడఁ గట్టినరజ్జువు గాంచి వీడ్చినన్
శకునిసమాకృతిం దొరఁగి చయ్యన భీమభటాభిధానుఁ డై
ప్రకటవినీతి మ్రొక్కుటయు రాసుతుఁ డద్భుతమోదమగ్నుఁ డై. ౧౮
వ. అత్యంతసంభ్రమంబునం బరిరంభణం బొనరించి యతనిపునఃపునఃప్రణా
మంబు లాదరించి సమీపంబున నునిచికొని కరంబు కరంబునం గీలించి
నీ కీరూపంబునకుం గారణం బేమి యని యడిగినఁ గరంబు వినయంబున
న(తండ)తని కిట్లనియె. ౧౯
క. ఆపన్నగంబు కతనమున, నాపన్నత నిన్నుఁ బాసి యలజడి నశేనా
ర్యాపీడఁ బొంది యుజ్జయి, నీపురముం జేరి మేను నెఱిచెడి తూలన్. ౨౦
సీ. ఏ నొకముసలియింటికి నరిగి నా కాహార మొసరింపు మనుచుఁ బ్రీతి
వెలయించి భోజనవేళ యందాఁకను నది నన్ను శయనింపు మనిన శయ్య
నుండి చూచుచు నుండ నొకకొన్నియవలది ధరణిమీఁదటఁ జల్లెఁ దత్క్షణంబు
మొలచి గుబ్బన నేచి ఫలియింప సక్తువు గావించి యదియుఁ బాకంబుచేసి
యొక్కపాత్రంబులోపల నునిచి ప్రాఁత, యవలఁ బాకంబు గావించి యదియు నొక్క
కంచమునఁ బెట్టి యొకచీర గప్పి దాఁతి, నునిచి యది నీరు దేరంగఁ జనియె నంత.
వ. అది కపటకృత్యంబుగా నెఱింగి. ౨౨
గీ. పాత్రముల సక్తువులు వీఁకుపడఁగఁ బెట్టి, యంబరం బది కప్పినయట్ల కప్పి
యేను శయనతలంబున మేను సేర్చి, కన్నుమూసినపోలిక నున్న యంత. ౨౩
వ. ఆజంత యరుగుదెంచి నేఁ జేసినవిధం బెఱుంగక యత్యంతరయంబున.
క. నాపేర నిర్ణయించిన, యాపాత్రము నాకుఁ బెట్టి యవ్వలిపాత్రన్
వేపుచ్చుకొని భుజించుచు, నాపాపపుజంత మేఁక యయ్యె నరుడుగన్.
వ. దానిం గనుంగొని నివ్వెఱగందుచు నాకుం బన్నినయురుల నీవ తగిలితే

యనుచు నవ్వుచు భుక్తోత్తరంబున నొక్క రజ్జువున దానికంఠంబు బంధించి తిగిచికొనుచు నొక్కసూనరిగృహంబునకుం జని జట్టి యిచ్చెద ననిన వలని భార్య యెఱింగి నాచెలియలి నిట్లు చేసితే కాని మ్మని జంకించిన వెఱచి యయ్యజంబు విడిచిపెట్టి దేవాలయంబునకుం జని నిద్రించితి నడియు నదియ వైరంబుగాఁ బాటించి నాచొప్పునం జనుదెంచి యేను మయూరం బగునట్లుగా నీత్రాడు మత్కంధరాంతరంబున బంధింపంబోలు నేనును బర్హిభావంబు నొంది బోయలచేతఁ బట్టువడి యిచ్చటికి వచ్చి దేవరచేపడి తిర్యగ్భావనిర్ముక్తుండనై భవదీయదర్శనంబునఁ గృతార్థుండ నైతి నని పలికి యొక్కవిన్నపం బవధరింపు మని యిట్లనియె. ౨౭

సీ. వేగంబ యిచ్చట వెడలంగవలయుఁ గిరాతులుద్ధతులు ద్వారమున వెడలి
బోవంగఁ గనుఁగొన్నఁ బొలియింతు రీత్రాటివలన మయూరభావములు దాల్చి
యీగవాక్షమ్మున నేగుద మని నృపతనయుకంఠమున నాత్రాడు గట్టి
నెమలియైయపుడు రాకొమరుండు వెడలి త్రాడు మాక్షియాతనిచేతి కొసఁగంటయును
నాగుణము కంఠమునఁ గట్ట నాక్షణంబ, తానుబర్హియై వెడలి రాసూనుచేత
బంధనిర్ముక్తుఁడై యాత్మభావ మొంది, కడురయంబున నాపల్లె వెడలి వచ్చి.

వ. తనమతమున కుల్లసిల్లుమహీనాథకుమారుండును దానును గాననమార్గంబున నరిగి యరిగి. ౨౮

చ. దళమగుచీఁకటిం దెరువు దప్పి పదంబులు నొప్పిగూరినన్
సొలసి వనంబులోన నొకశుష్కమహీజముక్రింద నుండఁగా
లలితనిశాకిరాతమహిళాకచభారవిభాసితాబ్జినీ
దళమును బోలి తూర్పుదెసఁ దారకరాజు దయించె నత్తఱిన్. ౨౯

చ. నెలవొడుమంగఁ జిత్రముగ నీరసభూరుహ మాకువెట్టి మొ
గ్గల విరిపూవులం దనరి కాచి ఫలించినఁ దత్ఫలావళుల్
దళముగ నారు మోదమునఁ దర్పస మాదటఁ గ్రోలి దాన నాఁ
కలియును దప్పియుం దొలఁగఁగా ముద మందుచు నున్నయంతటన్ 30

గీ. ఆకుజము గుణాకరాఖ్యమిత్రుండగు, టయ్యును నద్భుతంబుఁ బ్రియముఁ దనర
నర్థితోడ నప్పు డాలింగనము చేసి, యిట్టు లగుటకుఁ గత మేమి యనిన.

సీ. ఆపాముకినుకచే నందఱుఁ బెడఁబాసి యడవులలో మిన్కుఁ దడవి తడవి
యిచ్చోట నొక్కమునీశ్వరుండు సమాధి నుండు టెఱుంగక యురక నేను

బ్రాహ్మణమిల్లి చెలులును రాసుతుండు నచట నెబ్భంగినున్నవా రెఱుంగఁ జెప్పు
మనుచుఁ గార్యార్థినై యుండఁ బ్రార్థింప జపవిఘ్నమునకు నాతపసి కినిసి
వట్టితరువవు గమ్మన్న వంతనొంది, వేఁడుటయు నాదరించి నీవిభుఁడుఁ జెలియు
నిచ్చటికి రాఁగలరు వారలేగుదేర, నెలమిఁ బొందిఫలింతు వాకెలమినొంద.

క. దళముగ ఫలింప నీఫలములరసముల వారు తృప్తిఁ బొందుదు నంతన్
ఫలవృక్షాకృతి విడుచుచుఁ, జెలువంబుగ వారిఁ గడిసి చెలఁగెద వనినన్.

వ. అక్షణంబ నీరసవృక్షంబ నైతి దేవర యిచ్చటికి విచ్చేయుకతంబున శాప
విముక్తుండనై తావకదర్శనంబున ధన్యుండనైతి నిప్పు డప్పరమమునీంద్రుం
డెం దేని యున్నవాఁ డనినం దద్దర్శనలాభప్రమోదతరంగితాంతరంగు లగు
చు నతండును దానును నొక్కపథంబున నరుగుసమయంబున, ౩౪

క. పొగలు దొడుగుక రొకమెల, నాగయుఁ దానును నభంబునం జనిజనిభూ
భాగంబున ముగురం* గని, వేగంబున నవతరించి వినతు లిడెనన్.

—। చిత్రకరునివృత్తాంతము ।—

వ. వీఁడె మనచిత్రకరుండు వచ్చె నిట్టిచిత్రంబును గలదె యని యుల్లంబున
నుల్లసిల్లుచు వానిం బరిపాటి నందఱుం బరిరంభణం బొనరింప నంగనయు
ముసుంగిడి తొలంగి యుండె నంతఁ దారొక్కరొడ నాసీనులై యున్నచోఁ
గమలాకరుండు చిత్రకరుని వదనంబునం జూడ్కి నిలిపి నీ కీఖేచరత్వంబు
మహత్త్వంబు నెట్లు గలిగె నని యడిగిన- ౩౫

మ. అహిరోషంబున నట్లు వాసి చని వింధ్యారణ్యమధ్యంబునన్
సహజస్ఫూర్జితతేజు లిద్ద ఱసురల్ సత్త్వాఢ్యులై కామిమ
స్పృహఁ దర్కింపఁగ వారిఁ జేరఁ జని గంభీరోక్తి వారించి దు
స్సహవాదంబున కెద్దిహేతు వనిన న్నాంతోరుసంరంభు లై. ౩౬

వ. భిక్షాపాత్రంబును నొక్కలాతంబును నొక్కపాగదోయియునిం జూపి- ౩౭

శా. ఈపాత్రంబు నిరంతరేప్సితఫలదం, బీయష్టి త్రాయంగ నే
రూపంబైనను నిక్కువంబ యగుఁ, జేరుం గోరుచోటన్నరుం
డీపాగ ల్దొడిగిన్న, మత్పితృధనం బీవస్తువు లీవని కై
కోపంబారఁగఁ బోరఁగావలసె మాకుం బాలుపోకుండుటన్. ౩౮

క. అనుటయు నతిమత్సరతం, బెనఁగెడు వారలను గాడుపెట్టి పఱచి తై
కొనియెద నీవస్తువు లని, మనమున నూహించి చతుర(మతి) మేపారన్.

---

* ముగుదంని- శబ్ద రత్నాకరము- ఉదాహరణము.

క. ఇరువురు సంగడి విడువక, పరువునఁ జనుచోటఁ గడవఁ బాఱెడువాఁ డీ
వరవస్తువులకు నొడయఁడు, సరభసగతి నరుగఁ జనిన సమ్మదమొదవన్.

క. ఏ విడువఁగ సమస్తమ్ములు, గావున నొండొరులఁ గడవఁగాఁ జాలక యా
దేవారులు దవ్వరిగిన, నావలఁ బాఱితిని నెమ్మనమున నలరుచున్.

క. త్వరతో యష్టియుఁ బాత్రయుఁ, గరమునఁ గబళించి పాదుకలు దొడిగి వేసం
బరగతి... నాయుజ్జక, పురమున కరిగితిఁ గుమారపుంగవ వినుమా. ౪౩

క. అందొక్క వృద్ధకామిని, మందిరమున విడిసి తదభిమతధనములు పెం
పొందఁగ నిచ్చియు నప్పురి, యందొప్పెడు కాంత గలదె యనియడుగుటయున్.

ఉ. రత్నరథుండు దానసురరత్నము మాపురిరాజు తత్సుతన్
రత్నవతీసమాఖ్య హరిరత్ననిభాలకఁ బోలుకన్యకా
రత్నము లేదు లోకమున రాజితలీలల నెల్లనుండు నా
రత్నగృహంబునం దనుచు రాసుత యుండెడు మేడఁ జూపినన్. ౪౫

వ. నాఁటినిశాసమయంబున మదీయపాదుకామహానుభావంబునఁ దదీయసౌధంబునకుం జని రత్నకళికాలోకం బగుతదంతరంబున. ౪౬

క. తొంగలిఱెప్పల మెఱుఁగులు, తొంగలిగొను మేనువదనతోయరుహంబుల్
రంగారఁ దల్పమున న,య్యంగన నిద్రింపఁ జూచి యాత్మగతమునన్.

క. నాగతి మున్ను నెఱుఁగదు, నేగతి మేల్కొనుపువాఁడ నీసతి నిద్రా
రాగము లగుచూపుల నను, రాగము వొడమునో యమర్ష రాగ మొదవునో!

ఉ. అగ్గలమైన మోహమున నల్లన నేనొకయింతడాసినన్
దిగ్గన మేలుకాంచి సుదతీమణి వింతదనంబు లేక తా
నిగ్గులు మీఱు కన్నుఁగవ నెయ్యపుఁ జూపులు సందడింపఁగా
డగ్గఱునేని నాకు నిట దక్కు మనోభవరాజ్యసంపదల్. ౪౯

క. అనుచుండ సౌధపాలుఁడు, తనప్రియ కొకకథను జెప్పి తద్వేళకు నా
కనుకూలంబై కడునిం,పెనయంగా నొక్క పద్య మిట్లని చదివెన్.

ఉ. లాలితరూపయౌవనవిలాసమనోహరవై తనర్చు నీ
లాలక నిద్రవోవఁ గని యాఁదటఁ గాఁగిట మేలుకన్పఁగాఁ
జాలక యాత్మఁ దక్కిన విచారములొందఁగ నూరకుండ నా
కూళఁడు కామరాజ్యమునకు న్వెలిగాఁడె తలంచిచూడఁగన్. ౫౧

క. అనుపలు కుపదేశము క్రియ, ఘనమోదము నిగుడఁ జేయఁ గదిరెడుతమకం
బునఁ గౌఁగిలించి యస్మా, నిని మెలుపారంగ నేను నిద్ర వెలిపినన్.
క. చంచలనేత్రము లమరఁగ, సంచలతయు సమ్మదంబు సంశయము మది
న్మించిన హాస్తస్వస్తిక, కంచుకి యగునింతి యొప్పు గడునలరింపన్.
ఉ. ఇచ్చ జనించు వేక్ష నొకయించుక వింతదనంబు సేయుమిన్
మచ్చిక లేక యుండియును మచ్చిక లగ్గలమైన బాలికిం
బొచ్చెము లేని సౌఖ్యములఁ బొందితి మేము రహస్యవేళలం
బచ్చనివింటి దేవరప్రభావము భావములం గరంపదే! ౫౪
వ. ఇట్లయ్యింతియు నేనును నత్యంతమోదంబునం గంతునిం గృతార్థునిం
గావించి తదనంతరంబ- ౫౫
క. నావృత్తాంతముఁ జెరుసు, నా వెలఁదికిఁ జెప్పి రాత్రి యంగనతోడన్
భావజకేళిం దేలుచు, నావిడిదల దివసన్తనంబు గడుపుదున్. ౫౬
ఉ. ఇప్పగిది ప్రహస్యముగ నేనొనరింపఁగ బోటు లొక్కనాఁ
డప్పువుఁబోఁడి చన్నుఁగవ నంగజముద్రలు గాంచి రాజుతోఁ
జెప్పకయున్నఁ దప్పనుచు శీఘ్రమునం జని యేకతంబునం
జెప్పినఁ గూఁతులాగునకుఁ జిత్తములోపల వంతమీఱఁగన్. ౫౭
చ. తనసుతవర్తనంబు విదితంబుగ నారయఁ బ్రోడనొర్తుఁ బం
చిన నది యేగుదెంచి యొకచెంగట నుండి రతాంతవేళ మా
నినియును నేను మైమఱచి నిద్దురవోవఁగఁ జూచి ప్రోడలీ
ల నెఱయ నాదుచేలమున లత్తుకరేఖలు వ్రాసి సచ్చుగన్. ౫౮
క. అంబుజముఖి యిట్టు లడియా, ళంబులు గావించి చెప్ప లాక్షాంకసమే
తాంబరుఁ బురిఁ దడవుండుర, యంబున నని రాజు భటచయంబుం బనిచెన్.
వ. ఆవృత్తాంతం బంతయు రాజసదనాంతర్వర్తినియగు నావృద్ధజంతచేత విని
యచ్చట నునికి యకార్యం బని నిశ్చయించి పాదుకాసమన్వితపాదుండనై
పాత్రయు లాతంబునుం గొని యాక్షణంబ కమలాక్షి యున్న సౌధంబున
కుం జని సకలంబు నెఱింగించి గమనోన్ముఖుండ నగుటయు నిన్నుం బాసి
నిమేషం బైనను బ్రాణంబులు నిర్వహింపనేర నీతోడన వచ్చెదఁ దోడు
కొని పొమ్మనిన నిమ్మగువం గరంబులం బొదివికొని గగనగమనంబున వచ్చి
వచ్చి యిచ్చట దేవరం గాంచి యానంద కందళితభావుండ నగుచు నవ
తరించితి ననుచు విన్నవించి, ౬౦

గీ. భక్ష్యభోజ్యలేహ్యపానీయచోష్యములు, సంకుమదపటీరచంద్రమృగమ
దములు పాత్రమహిమఁ దక్షిణమూర్తిన, పడసి నెచ్చెలులకుఁ బతికినొసఁగి.

వ. మఱియు సత్కుమారు నాలోకించి. ౬౩

క. నాయష్టిమహాత్త్వంబున, నీయెడ దేవరకు నుండ నిరవుగ సకల
శ్రీయుత మైతగుపట్టణ, మాయతముగ వ్రాయునాఁడ నని యుత్సుకుఁడై.

సీ. మణిహేమవిస్తారమందిరప్రాకార సౌధదేవాలయసంచయములు
ఘనసత్త్వబంధురగంధర్వసింధురదుర్ధమసుభటసందోహాళిములు
వరధరణీదేవవైశ్యశూద్రాదినానాజాతు లైనజనావళులును
నిరుపమలావణ్యసురుచిరగుణగణ్య పణ్యపుణ్యాంగనాప్రకరములును
సన్నుతగృహోపవనములు సర్వనిధులు, నెఱయ వ్రాసిన నన్నియునిక్కువంబు
లై త్రిలోకీపురీరాజ్య మనఁగఁ దగిన, పట్టణము వొల్చెఁ గన్నులపండువగుచు.

వ. ఇట్లు చిత్రంబుగాఁ జిత్రకరుండు పురంబు నిర్మించి దానికిం జిత్రపురం బని
పేరిడి యందు రాజమందిరంబునఁ గమలాకరకుమారుని సింహాసనాసీనుం
గావించి తానును భీమభటుండును గరుణాకరుండును, సముచితప్రకారం
బులం గొలుచుచు మణికనకభాసురనివాసంబుల విశిష్టవిభవంబుల నుల్ల
సిల్లుచున్నంత. ౬౫

చ. చెలువుగ నొక్కిలాతమునఁ జిత్రకరాఖ్యుఁడు పట్టణంబుగా
వలసినయట్టిరూపములు వ్రాయఁగ నన్నియు నిక్కువంబు లై
యలవడఁ దత్పురీరమణుఁడై కమలాకరుఁ డన్విభుండు భూ
వలయము నేలఁ జొచ్చె ననువార్త జగంబుల నెల్ల మ్రోసినన్. ౬౬

క. ఎసఁగిన యీవార్తలు విని, మసలక వేకదలి కాంతిమంతుండును బు
ద్ధిసహాయుండును మోదం, బెసఁగంగా నరిగి యానృపాగ్రణిఁ గనినన్.

క. ఆనెచ్చెలులం గని యా, స్థానంబున నున్నమంత్రితతియును దానున్
మానవపతి యెదురుగఁ జని, మేనలరం గౌఁగిలించి మించినవేడ్కన్.

వ. సింహాసనంబు చేరువ సముచితాసనాసీనులం గావించి వారివదనంబు లవ
లోకించి- ౬౭

గీ. మమ్ము బాసియరిగి ... ... దత్తుఁడను రాజపురిఁ జేరి తత్తనూజుఁ
డగువిజయసేనుతోడ సఖ్యమ్ముచేసి, యుచితవృత్తిమైఁ దిరుగంగ నొక్కనాఁడు.

శ్రీరస్తు.

సంస్కృతసూత్రాంధ్రవ్యాకరణమ్.

శ్లో. అస్తి కల్పద్రుమః కోపి జాతరూపలతావృతః
వేఙ్కటాద్రిశిఖారూఢః స్మరతాం పరమార్థదః.

(1) సంజ్ఞాపరిచ్ఛేదః.

శ్రేయః ప్రమేయవిజ్ఞానమ్.

సిద్ధి ర్లోకతః- తదుపదేష్టా స్వేష్టవ్యః. ఆంధ్రభాషాసంబంధినీ సిద్ధి ర్లోకవ్యవహారా దవగంతవ్యా-తర్హి శాసన మిద మనారంభణీయ మి త్యాశఙ్క్యాహ శాసన మితి.

శాసన మిదం దిక్ప్రదర్శనమ్—అజ్ఞాతదిశం దేశం జిగమిషోః పాన్థస్య మార్గం పృచ్ఛతః పురుషేణ కేనచి దేవం యాహీతి హస్తనిర్దేశేన దిశో దర్శనవ దిదం శాసన మధిజిగమిషూణాం ప్రథమప్రవృత్తా వుపకారకం భవతీ త్యర్థః.

సంస్కృతప్రాకృతే ప్రకృతీ- కేడియము=ఖేటకము; బాడిగ=భాటకము; కడియము=కటకము; వడియము=వటకము; కన్నియ=కన్యక; వన్నియ=వర్ణకము; ఆడియ=ఆనేకము.

ఏషా వికృతిః

తత్సమా తద్భవా దేశ్యా చేతి త్రిధా.

అచ్ఛా సంస్కృతసమేతరా

పఞ్చాశత్ సంస్కృతస్య వర్ణాః

ప్రాకృతస్య కతిపయన్యూనాః

అత్ర ద్వివిధా అదిదు ర్వర్ణా నైచావచో బిన్దుయుగమ్

కగచజయుగటడణతదనపబమయరలవ సహళాస్తు హలః

ఋగ్విసర్గయుఙ్ఙఞశషా స్సంస్కృతసమయోగినః

కచటతపాః పరుషాః

గజడదబా స్సరళాః

ఉభయేఽకఃపాః

హలః పరే స్థిరాః

చుస్తాలవ్యే తాలవ్యః

అన్యత్ర దన్త్యః

అక్కజాదిషు. (కంచంత- కాచాకు-పచ్చి క్వతాదీనా మక్కజాదిత్వా త్సాధుత్వ మవగన్తవ్యమ్)

రాజన్యవిభ(క్తౌటః)

ఇతో బహువచనే సంస్కృతసమస్యోపధా చోః-(ఇత ఉదన్తస్య ఉపధా తాలవ్యో తాలవ్యా నస్యాతామ్)

తౌ సవర్ణా-(దన్త్యతాలవ్యౌ సవర్ణౌ)

విభక్త్యాగమచాస్థానుద్ధృతిః- (ఆగమ విభక్తిటికాన్తచాస్థానుద్ధృతిః)

తదన్తం ద్రుతప్రకృతికమ్
అన్యత్కళా
ఙతి బిన్దుః
నస్థిరపరః
డుజీటః పూర్ణః
హ్రస్వ ఖణ్డస్య వా
ఇఁకాఁటచుఁడుషు
పవాదే ర్నిత్యమ్
సర్వత్ర రలసంయోగే సమాసపదే.
(రలసంయోగే ఇతికిమ్- మీఁదు
ఇత్యత్ర అతఏవ నపూర్ణః)
నదీర్ఘా త్సన్ధ్యః
అన్త్యాక్షరంటిః
అచః ప్రథమా త్సర్వమఙ్గం సమాసపదే.
యణాలఘుః (లఘుశ్చ)
ఏఐప్లుతో హ్రస్వః
చితోహలో ద్వే
జిత్యచి (జిత్యచి హలో ద్వే)
చితః ప్రథమస్య. (ప్రథమస్యకిం- పుడు
చో డస్య మాభూత్, అప్పుడు)
సర్వత్ర సంయోగే సమాసపదే-(ఎన
మతోమ్నయో ర్నకః పూర్ణబిన్దు
ర్నిత్యం స్యా త్తథా- ఎనమండు
ము, తొమ్మండుము.)
ఆశ్వాసాన్తే వివక్షితైకవిభక్త్యా విశే
షణై ర్మంగళం కుర్యాత్
తదుపర్యాడో విశేషాంతైః
అచః ప్రాణాః
ఏ జ్వక్రః
ఐ జ్వక్రతమః
హలః ప్రాణినః
ఛయః షడషాః

జశ స్సరభాః
శేషాః స్థిరాః
నోద్రుతః
ఋశావర్ణా రలతుల్యౌ
ప్రాసే బహుళమ్
పాదాద్యక్షరం వళిః
ద్వితీయం ప్రాసః
లగౌ గలౌ వహౌ
నహౌ సూర్యా
నలవగసలభరతా ఇన్ద్రాః
యాద్యాః ద్వికలాద్యా శ్చన్ద్రాః
వాదయశ్చ గణాః
ప్రత్యయో వర్ణకః
చుర్దవయో స్తాలవ్యః
అన్యత్ర దన్త్యః
అనుస్వారా ద్వర్ణకస్య టః (దష్టః)
దోడో న్యతరస్యామ్
నవసతౌ- (నస్థానా ద్దోడో అన్యతర
స్యామ్)
ధాతువ దన్యోపి
మహాన్తోఽస్త్రీతిర్యగ్డాః
పేలపిండిప్రభృతిషుములోపో దృశ్యతే.
కర్తృకర్మ్యోశ్చభ్య స్సకృత్
నత్రిసంయోగః
ద్విపూర్వలోపధా ల్లోపః
బహువచన ఇతి వక్తవ్యమ్ (అన్యథాపా
లులోపల నిత్యత్ర లత్వాపత్తిః-లో
పలనిత్యస్యాత్ర సుప్త్వాభావాత్.)

(2) సన్ధిపరిచ్ఛేదః.

అచోయ డచఃపరా దచి
ఉతోచి (ఉత స్థితిః)
విభక్తే రప్రథమాయా బహుళమ్
చువర్ణకస్య
అతః
ఇతః కిమాదేః
ప్రథమోత్తమయోర్వా
నిత్యం మధ్యమస్య
న క్త్వః
క్వాపి సవర్ణే దృశ్యతే
అచో అపదాదా వసంధ్యవకోః
ద్రుతలోపే
ఆమ్రేడితే ప్రాయః
అకా
కుత్వాదేః టే ష్టచ్
నిట్రాడు నిట్రాయి చెయ్యాదేర్లోపః- పదాదావే పేష్యతే- వాయిండి- హాలి బహుళం-
ప్రథమామాత్రా త్పరుషాణాం బహుళం గసడదవాః
నాచ్ఛికా ద స్రాసే సాంస్కృతికానామ్
జడసంబోధనకాకుభ్యోవా
సమాస ఇతి వక్తవ్యమ్- (అన్యథాకడు సలుకే త్యత్రాపి స్యాత్ - నచ ను కావ్యవధానాన్నభవతీతివాచ్యమ్. స్వాజ్ఞస్య స్వవ్యవధాయకత్వాభావాత్)
వీచికాపత్రికాభ్యాంసర్వ త్రో త్తరపదే.
పసుగొన్నె లిత్యాదిషు నప్రతిషేధః ఇతి వక్తవ్యమ్

ఊరుంగాయేత్యాదిషు నుగపి దృశ్యతే.
నిత్యం ద్వ్వ ః
దీర్ఘా ద్బహుళే వ
కొనుజే రనుప్రయుక్తస్య మః
సత ప్రకృతికా త్సగళాః
కన్యాదిభ్యో స్తులోపిభ్యః పరుషాణాం గజామతాః- (కజ్జైదరె ఇతివా కన్నె దరె ఇతివేతి సన్దేహః)
పేషు గతస్య బిన్దు ర్బహుళమ్
లో పో న్యత్ర
నాచి
ఉతః సుపో వా
సువర్ణకే అనాదేః- మేనోః క్వాపి. (పూఁబోఁడి)
నిత్యం సమాసే
న సోదరాదిషు-(సనుకి సోన్దరాదిషు)
షయి ద్రుతస్య పూర్ణబిన్దు రన్యతర స్యామ్
నచయ శ్చరి వికృతిః
ఊదృతో రందా నుగ్నిత్యమ్
ముత్పుకో ర్వా
నపదాదిహ్రస్వా త్ఖణ్డలోపా
వికృతిశ్చ పరుషాణాం ఖరి
ద్రుత స్యాచో వా లోపః
నిత్యం సమాసే
ద్రుతాత్
మధ్యమయోర్వా
నాచి
కువర్ణకాద్వా

సర్వత్రాత్రమేడి తేముజః-(నిచ్చనిచ్చలు, సారెసారెకు, తేపతేపకు, వారివారికి, వారివారిచేత, తమతమవలన, తడవతడవకు, ఇత్యాదిదర్శనాన్నాస్తః ఇత్యేవన్యాసః కర్తవ్యః)

కేషాంచి ట్లోః

సుపః

కడాదే రుగస్య టచ్

త్రోప్వాదే ర్లోపః- తోడ్రోవు, రారావు, రారాపిడి.

హ్రస్వో ద్విర్వచనే హల్యాచ్ఛికస్య నిత్యమ్

చః పరసవర్ణః

అనుకృతౌ విసర్గస్య లోపః

హలో ద్వే

దీర్ఘా ద్బహుళమ్

మః

ఓన్నమసో అతః

వువిషయస్య నిత్యం వుక్

నాసన్ధి ర్వాక్యవిరామే దోష ఇత్యాద్యాః

నుక్స్యట్టవిభక్తౌ

నిత్య ముదృతోః

జికిషష్ట్యో రచి సమాసే- (కొమ్ముకొనేత్యాదిదర్శనా ద్విధిరయం ప్రాయికశ్చ వక్తవ్యః)

హల్యస్మిన్నపి దృశ్యతే

కొమ్ముకొనేత్యాది దర్శనా దస్య క్వాప్యప్రవృత్తిః

అత ఉకనుస్య

చిఙుత్వాదా ట్లోపః

పోతౌ తద్ధితే

నఖరి కరుపాణాం వికారః

నస్వత్వం గురువిరామబంధాన్తే

ఏకపదేచ

లటిః

ముక్పుకో రన్తా దేకవచనే నేతి వక్తవ్యమ్

పత్యాదా వనుబిన్దా పూర్ణబిన్దు ర్బహుళమ్

పొదరిల్లు, బొమ్మరిల్లు, వాలురమ్ము, పాంపరమ్ము- ఇతి నిపాతసూత్రమ్. కొనిపోవోః కొంపోవుః, విజయముచేయో ర్వ్యంచేయుః- (అగమునే) కర్తణిపత్యకేషుయుచః పూర్ణబిన్దుర్వా.

నాచః

మతా న్నిత్యమ్

అదన్తానాం నిత్య ముంద్వాదయః

ప్రంతాదే రుత్తరపదే బహుళమ్- (ప్రంత, లేంత, క్రేంవ, పూవు, అవు) తథా స్యాస్మిన్నితి ప్రయోగతో వేద్యః-సూత్ర మిదం ప్రత్యాఖ్యాయ గణసూత్రం కర్తవ్యమ్.

శేషస్య క్రింద్రోః క్రీ నిత్యమ్

ముంగోర్వాదయః-(ముంగాలు, ముంకేయి, ముంగొంగు, ముంగురులు, ముందల)

కెంధూళి కెంజడ పూంబోండి

ను క్విరుపేషు

కుతశ్చి ద్ధలో ద్వే

నవాద్యా త్త్రార్యాదిషు

హ్రస్వాద్ద్వివర్వచనే హల్యాచ్ఛికస్య

చో హలి పరసవర్ణః
యస్యాపిదృశ్యతే ఢప్పి (ఢుక్)
ద్రుతస్యాపి లోపో న్యతరస్యామ్.

శేష స్యాంగలోపే అవిశిష్టస్య.
ఋతః షష్ఠ్యా ను ముత్తరపదే.
ఉతః... ...

---

(౪) అజన్తః పరిచ్ఛేదః.

మహాన్తో స్త్రీలిఙ్గడాః
తద్విశేషణాని-(అమహద్వ త్రిశాచా ద్యా గ్రహాభూతగణాస్తదా। క్లీబా మిత్రాదయః పుంవ ద్విభాషా మహదర్థకాః)
క్వాపి వ్యత్యయోపి దృశ్యతే
మిత్రాద్యాః క్లీబాః పుంవద్వా
డుమధ్యలో స్తుడేః
శిలి బిన్దుః
డుముపులవ స్సుసః
అసో నుః
చేతలోడా టాప్సః
కువర్ణకో యినాసహ కయిాత్యదేలో బుద్ధేః-(అత్యంతావ న్న సన్నతః-తథా నకీంష్యతే సతా-అయినాస హకో కయినితిని ర్దేశః-అత ఏవ తత్రసర్వాంశమాత్రస్య వతిన్న మూరీక్రియతే- సంఘాత్మగహాణాఫలంతు నకో నివృత్తిరితి ధ్యేయమ్)
కొఅకు కయి జేసః
వలన కంటె పట్టయో జసిసః
కు యొక్క లోపల జసుః
అంను నో జీపః-(అంనుక్-జీపః.)

నుక్ టాఫః-(టాబాదేశస్య-నుగాగమస్య స్యాత్)
ఉన్నతోరంఢా
నుక్వాకో ర్వా
న కయి పట్టి యొక్కానామ్
చేతలోడ లోపలానా మన్తస్య లోపః.
ఏకవచనస్య డుమలో వానిః-(ఏక ఇత్యనుక్తే లటాసహితాదపిస్యాత్ స్వాంగస్య స్వవ్యవధానకత్వాభావాత్)
క. దనుజాలయావుల వధుఃబుడు, ధన దిక్కున నునిచినాఁడు తత్కార్యము కై, మునకుం జోనలె నిద్రను, కనక్షూ చనదీరునేని యరుగు మచటికిన్.
ఏః కురువ్రకియాణామ్ (ఏః కునుపూనా మయుష్మదః)
ఇతోడుజేః నాదేశోనుమతిః
దీర్ఘస్య నామ్నో హ్రస్వః
నృథాయా వా
నపదా ద్యేకాచః
లు జసః
శసాదే ర్బహువచనస్య లట్
ఉలో జడా దేకత్వేసః

జడా దుతోం దో ర్ణః
ష మా మీ తమభ్యః
మన మేమో ర్వా- (మనల మానుల రుధిరం బిడి)
తస్య క్వాపి నగండా
షష్ఠీ సమాసే
నిత్యముద్వృతోః కౌ
డుజతో నిగ్నగా వేకవచనే
ఊదృతో ర్వా
మహతః పుంసి డుజ్
సోరితి పూరణీయమ్
అత ఉః
దీర్ఘపూర్వలోపధా త్సుసో లోరః.
అమహత్ క్లీబాభ్యాం సోర్మః
ముగసో వా
మోర్ఘ్నుబా (మోః-మ్-ంబా వా)
చరితాదిభ్యో బహుళం లోపః.
అనుపసర్జనస్య
స్త్రియః
ఇగ్లారాయుగ్భ్యసోనిః-(ఇగ్లైరాయుగ్భ్యః సో నిః ఇతి వక్తవ్యమ్-ఉకృ్చ్టసాను బంధస్య చ కేవలస్య చ ఉగిత్యనేన సంగ్రహాత్)
వృద్ధాదే ర్డుజో వా
సాన్యేతః సంస్కృతాత్స బుద్ధే రత్.
అనుపసర్జనస్య
అతః క్వాపి సంజ్ఞాయామ్ (అరగపి)
భృశాదే ర్మః వా
కుత్రచి దాద్యబహువచనవర్ణకయోః.
నిత్యం సురాభూమ్ని స్వర్గేషు.
స్త్రీవ దసిద్ధసమాసే
అసుర్లో వా

సర్వత్ర దూతాదయః
మహత్త్వే బహుళమ్
కంధరాదయః క్లీబవత్
బహువచనే నిత్య మిత ఉః
అచ్ఛిక స్యాపో త్తమస్య చేతః
నరలడో ఖధాష్ట్రార్థాదీనామ్
ఓగ్నోరుః
ఉగ్న్యహుళి మసౌ
పురో ర్మహతః
మహతో వుః
గోర్నిత్యమ్ (తౌగోర్నిత్యం)
జసాదే ర్వో గ్లోపః- జసాదేర్వో వా లోపః
శ్వా పాచ్ఛికస్య వుః
భువో భువిః (ఙ్కితౌ నిత్యమ్)
కద్రోః ఉవ జ్ఞాగమాతరి
ఋతో డః
విధాత్రాదే ర్వా
ఈవర్ణైః
అస్త్రీవిషయశ్చ ఋతో డః-(ఋకారాన్తస్య ప్రాతిపదికస్యడ ప్రత్యయస్యాన్న తు స్త్రీప్రత్యయవిషయస్య-స్త్రియామేవతస్య స్త్రీప్రత్యయ విషయత్వే న స్త్రియాం నస్యా దిత్యర్థః)
కర్త్రాదేరత ఉః
తస్య గోవ ద్వన కౌ
వర్గాదే ర్వా
రైగ్లావో రోద్వా
నావో నావః
ఉత స్సంబుద్ధే రః
ఉతితో రామ స్త్రిణే దీర్ఘో వా

దూరాద్ధూతే పుతః
మహదుత్సో ప్లుత్
నిత్య మార్గజ్ఞసః
మధ్యమయోగే వా
నగారోః
అనుప్రయుక్తస్య లారకో లోపః
హలన్తం స్వన్తం ప్రాతిపదికమ్
అన్త మహన్తతుల్యమ్
అకసర్వనామస్థానమ్
ఇశ్చ-(యద్వా అగికా సర్వనామస్థానమ్)
ఋగ్గలః
దీర్ఘాజ్జి ద్వా
మతుహం
ఋత్త్వగాదే రస్
విద్వదాదిమతుహో న్నిత్యమ్
హ్రృద్దివో ర్విద్వదాదిత్వం వక్తవ్యమ్
స్త్రీప్రత్యయవిషయస్య స్త్రీయాంనా-స్త్రీప్రత్యయం యథానుశాసనమ్-విశేష్యనిఘ్నశ్చ-పుం స్యమహత్తో మహత్యాం స్త్రీవ దాలుః-క్వచిద స్యస్యాపి-పేదాదేః- నిత్యమకః-బల్లిదాదేః- బాహుళికా న్నమస్య నిత్యం-మనుమరాలు-భీర్వాదిభ్యః.
దేవశర్మాదే రనుపసర్జనస్య డః
మహతో భగవదాదే రానజ్వా
ఆత్మేమనిచోః
పురోధసః
నిత్యం యువాదేః
వేధసః- (అనుపసర్జనస్యేకిం- పోషితదేవశర్ముండు, మహాత్ముఁడు, మహామహిముఁడు-అక్రోధనపురోధుండు, ఆరాధితపురోధసుఁడు, ప్రాప్తయువుండు, తోషితవేధసుండు, తోషితవేధుండు)
స్త్రీవద్ధః-పుంసి మహతో బ్రహ్మణః.
ప్రాకృత మప్రయుక్తమ్
ప్రకృతిద్వితయమ్
స్త్రీయాం బల్లిదా ద్యదన్తానా మాలు రనుప్రయుజ్యతే- ఇహాల్భ్యాం చ ర్వ్రకో రుట్- ఆలా వనుప్రయుక్తే.
రాజ్ఞ ఉక్
జగదింద్రజితో ర్లోపో వా
అపయః ప్రభృతే షః
నిత్య ముపసర్జనస్య
అత్ర మహతో నుపసర్జనస్య
అప్సరసామ్
హ్రృద్దివో రిక్ - (హ్రృద్దివోః-హ్రృది దివి ఇతిన్యాసః కర్తవ్యః)
నభవదాదే రత్రయోగః
స్త్రీవత్ జీత్

—| అచ్ఛికాః. |—

ఆచ్ఛికా బహవః స్త్రీసమాః
కేచన క్లీబసమాః
బల్లిదాదయః సంస్కృతతుల్యాః
తుకసాని ర్డుజ్ (మహతో డుజ్ జీతస్సమాసః అహమతో ముక్)
ఈకాభ్యాం తద్ధితాభ్యామ్- నిత్యం తద్ధితే- వన్నెకాఁడు, చిన్నెలాఁడి, తద్ధితే కిం, గిన్నియయుండు, అన్నెలరిమ.
మహతశ్చ మగాదేః
క్వా ప్యమహతః

ఇయసస్య పర్ణామ్నః (ఇయసస్య నామ్నః
టేః బహుళగ్రహణం కర్తవ్యమ్)
సన్ధి యాదేః
నిత్యం తద్ధితే
ఎహా టేర్లోపః
మాంతో హో నిరుః
కలన్యాదే ష్టేః కుక్
రేనుగోన్వో ర్గుద్
నిత్యం సమాసే
తా బహువచనే
లుక్పున్యాదేః
జామ్యాదే ర్వా
మాడాదే రతః
డలటరా ముతః
కోటః-(రోటిః)
లఘో రద్వయు క్తయో రలఘు ర్లః
అస్యమహతో డ్యక్ మగాదేః
తదేతదో ర్వా
పిత స్త్థితస్య
బంధు శ్శస్త్రవాచినో ర్మ్యకః
నిత్యం లః
డో బహువచనశ్లిష్టస్య
నళో ల్లో లలస్య రలోః
అస్యడు మహతో డ్యక్
తదేతదో శ్నిత్యమ్
జేడు శ్నిత్యమ్
అమహతః కామః (గిజిగాడు)
లోరాల్యాదే ర్డ్యః
ఉపవిభక్తే స్సలోరుణ్వా
జొపవిభక్తిసలో డుణ్వా
తేః
ఙ్వానిత్యం లోరః

పగతా దేర్మహతః
పగాత్తుపాత్ రటో తో వా
మహత స్సర్వనామ్నః
కాదలఘుః
అనాగమా త్త్వాపః-(అనాగమాత్త్వాపః
నిత్య మలఘుః-అతః చూపు)
చయో ర్వా
అత స్త్థితాత్ -(వేటకాఉ)
క్వాపిహలో రలయో రుశ్లిపా)క్వాపి
వ్యంజనా ద్రలయో రుశ్లిపా)
రాగమా న్నిత్యం రోలః

—। సర్వనామాని ।—

అన్ని ప్రభృతిసంఖ్యా స్సర్వనామాని
తదాద్యా స్త్రయ స్త్రికః
త్రికస్య తచ్ఛబ్దోను ప్రవిశ్యతే సుపి
ఇత ఏకవ దమహతః (ఇ దేకవ
దమహ త్వే)
సంఖ్యాయా అస్వార్థబాహుళ్యే (త
స్వార్థబాహుళ్యే సంఖ్యా)
నిర్గుణా ద్వితీయాదా
ము డేకవచనే
దాన దీన దేన ఇతి రూపాణాం కిం.
మానం ప్రణేతవ్యమ్
నిలో డుణ్ణస్యతరస్య మకో
మహతోపి జేషః
అనాగమా ద్రటో నిత్యం రిః (అసం
యుక్తరటో నిత్య మిః)
తదేతదో ర్బహువచనే రః
నిత్యం వు ట్సుపి
తే స్తకూ్వజాయా మేకవచనే
ముగ్గురికి నలుగురి కిటి.

కొంచెపుబుద్ధులు మానుము, వంచన కపటంబు విడిచి వనజదళాక్షుఁ
ఉంచుము చిత్తములోపల, నెంచిన మదియెఱుకగన్న యినకులకన్నా.
మనసును బ్రాణము నొక్కటఁ, బనుపడి భ్రూమధ్యమందుఁ బరిణతమైనం
గననగు నంతట బ్రహ్మం, బెనయఁగ మది నెఱుకగన్న యొఱుగుడికన్నా.
కనుదృష్టి లక్ష్యమందున, నెనయించినఁ గాని లేద యెఱుకయు సుఖముఁ
వినినంత బ్రహ్మమానా, యెనయఁగ మది నెఱుకగన్న యినకులకన్నా.
అది యిది యనియెడి దృశ్యము, లొదవక నిదమాదివృత్తిలో వెలిఁగెడిస
చ్చిదమృతనిర్మలగగనం, బిది యనరా యెఱుకగన్న యొఱుగుడికన్నా. ౮౮
కదలక యుండెడి పదమున, సదమలమతి మనసు నిలిపి శాంతాత్ముఁడవై
కుదురొందె బ్రహ్మతత్త్వం, బిది యనరా యెఱుకగన్న యొఱుగుడికన్నా. ౮౯
మది నాత్మతత్త్వమెఱుఁగుచు, సదమలచిత్తమున బహుళసంకల్పముల
న్మద మణఁచి సచ్చిదమృతం, బిదియనరా యెఱుకగన్న యొఱుగుడికన్నా.
మదమత్సరాదు లుడుపుచు, వదలని గురుపాదభక్తివాంఛాభిరతిం
బొదలుచు సచ్చిద్రూపం, బిది యనరా యెఱుకగన్న యొఱుగుడికన్నా.
మచ్చికమాయల సతతము, ముచ్చటగా నున్నచింత మొనయక నీవుఁ
అచ్చుపడ గురుని గనుటది, హెచ్చుటరా యెఱుకగన్న యొఱుంగుడికన్నా.
కంతుకము క్రియను సతతము, గంతులు వేయుచును దిరుగు కళిసపుఁ జిత్తం
బంతయు నణఁచినయప్పుడె, యెంతైనను సుఖమటన్న యొఱుగుడికన్నా.
సంచితము తెగును నిలువదు, నుంచిన లక్ష్యంబుమీఁద నుపరతి గన్నఁ
మించొకటి కానఁబడు జగ, మెంచఁగ మదియెఱుకగన్న యొఱుగుడికన్నా.
గంగకు యమునకు సందున, సంగతిగాఁ ద్రోవ గనిన సమరస మారా
రంగైన బ్రహ్మపదమున, నింగితమా నెఱుకగన్న యొఱుగుడికన్నా. ౯౧
బిందువు నాదముఁ గళయునుఁ, బొందుగ సరికూర్చినపుడె పొసఁగును జిత్తం
బందుకొను బ్రహ్మబోధం, బిందున మఱియెఱుకగన్న యినకులకన్నా. ౯౨
వింటివి నాదము గ్రక్కున, నుంటివి చిత్సౌఖ్యమందు నుపరతితోడఁ
అంటివి బ్రహ్మము నేనని, యింటన్మఱియెఱుకగన్న యినకులకన్నా. ౯౩
యమునను నుండెడిచిత్తముఁ, గ్రమమున గంగకును దార్చి కైవల్యముతో
సమనస్కం బొనరించుచు, సమలం బగు నెఱుకగన్న యొఱుగుడికన్నా. ౯౪

గంగను నుండెడి చిత్తము, సంగతిగా వాణియందు సమరసమై ని
  స్సంగత బ్రహ్మము తా నగు, నింగితముగ నెఱుకగన్న మెఱుగుడికన్నా.
గంగను యమునను సతతము, రంగుగ విహరింపుచున్న రమణిని వేగ౯
  శృంగాటము నెక్కించిన, నింగితముగ నాదమున్న మెఱుగుడికన్నా. ౫౬
బిందువు నొందిన చిత్తము, నందుకు నూర్ధ్వంబుగాను నమరిన ప్రభతోఁ
  బొందించి బయలు గనుచుం, దిందిరతో నెఱుకగన్న మెఱుగుడికన్నా. ౫౭
బిందువుఁ గనుఁగొనినంతనె, యందుకొనుం దిన్నగాను యూపోజ్యోత్యా
  పొందున బయలగు విశ్వ, మ్మిందిరకృప నెఱుకగన్న మెఱుగుడికన్నా. ౫౮
కోటరముఁ దూఱి వేగమె, పాటిల్లుచు నున్న కన్యభావము గనియా
  మేటగు నానందం బను, జేట న్విహరింపు మన్న యినకులకన్నా. ౫౯
చిత్తము నిలుచుట యరుదా, యిత్తఱిఁ జర మచర మెల్ల నీశ్వరుగానే
  బత్తిని నత్తిన చిత్తం, బెత్తఱిరా మెఱుగకన్న యినకులకన్నా. ౬౦
దృశ్యము దర్శన మొకటై, నశ్వర మగునిహము మఱచి నాదము గనుటే
  వశ్యము సహజానందం, బీశ్వరకృప నెఱుకగన్న యినకులకన్నా. ౬౧
చూపును మనసును నొకటై, ప్రాపించినయంతలోన ఫాలాగ్రమునం
  బ్రాపగు ప్రభ కనఁబడునా, యేపున మదిమెఱుకగన్న యినకులకన్నా.
అష్టాంగపూజ చేసిన, శిష్టత నీమనసు నిలిచి శివపద మొందు
  న్నష్ట మగు దృశ్య మత్తఱి, నిష్టముగా నెఱుకగన్న యినకులకన్నా. ౬౩
మూలపుబంధము నీవును, జాలఁగ బంధించి తేని సమరస మారా
  మేలగు చిత్తము నంతట, నీలీలను నెఱుకగన్న యినకులకన్నా. ౬౪
శృంగాటమందు సతతము, రంగుగ విహరింపుచున్న రమణిని నీవు౯
  సంగతిఁ బొందుట యరుదా, యింగితముగ నెఱుకగన్న యినకులకన్నా.
చూపులు రెండును నొకటై, ప్రాపించిన లక్ష్యమందుఁ బ్రజఁ గనవచ్చు౯
  నేపున నంతట బయలౌ, నీపగిదిని నెఱుకగన్న యినకులకన్నా. ౬౬
కోపము నుబ్బను గర్వము, నేపున దిగనాడి నంత నిం పొనరించుం
  జాపనవృత్తికిసహజం, బీపనుపున నెఱుకగన్న యినకులకన్నా. ౬౭
బిందువు నేత్రముమధ్యను, బొందుగఁ గూడుండునట్టి పోఁడిమి గని యా
  పొందునఁ జిత్తము నిల్పిన, నిందిర నీ కబ్బ రన్న యినకులకన్నా. ౬౮

తా నని యెఱిఁగిన యెఱుకే, తా నని మది నిల్పనేని తలఁ పుడిగి తగం
దా నగుఁ బరమానందం, బే నని మది యెఱుకగన్న యినకులకన్నా. ౬౯
గురువాక్యము సత్యంబుగ, నిరవొందఁగ నిల్పనేని యిందిర తనకుం
గరుణించి ముక్తిత్రోవను, నెఱిఁగించుర యెఱుకగన్న యినకులకన్నా. ౭౦
చిత్తము ప్రీతులు మఱచిన, నత్తుకొనుం దిన్నగానె యానందము, తా
నత్తఱి మఱపగు జగమిా, యెత్తున మదియెఱుకగన్న యినకులకన్నా.
మరిగినవిషయము లుడిగిన, నిరవొందఁగ బ్రహ్మబోధ నెఱుఁగఁగవచ్చున్
గుఱిగని విడువుము దానిని, నెఱిఁగినమది యెఱుకగన్న యినకులకన్నా.
వాయువు చలనము వాసన, వాయక యది కూడె నేని బ్రాపగు మన సా
చాయను గనఁబడు విశ్వము, నీయనువున యెఱుకగన్న యినకులకన్నా.
దేహంబు కీడుమేల్లను, దేహికిఁ బ్రాపించి యుండు దేహముతోడ
న్మోహము దిగవిడిచిన య, ద్దేహంబును జెందునన్న ధీయుని కన్నా. ౭౪
తన్నెఱుఁగు నెఱుక బ్రహ్మము, పన్నుగ నాయెఱుకఁ దెల్పు ప్రభుఁడే గురుఁడా
మిన్నగ వారిపదంబుల, నెన్నుచు మది యెఱుకగన్న యినకులకన్నా. ౭౫
నిరతంబు బ్రహ్మపదమునఁ, జరియించెడి యోగివరునిఁ జేరుఁ జగమ్ముల్
మఱవక బ్రహ్మము తానై, నిరవొందఁగ నెఱుకగన్న యినకులకన్నా.
జీవత్వ మొందినప్పుడె, భావింపఁగ దేహబాధ పాయకయుండున్
జీవుఁడు సంవిద్రూపము, భావించిన లేవురన్న భవములు కన్నా. ౭౭
జీవుఁడు చేసినకర్మము, భావింపఁగ దేహమగుచు భంగము నొందున్
జీవత్వ ముడిగి బ్రహ్మము, నీవై విహరింపు మన్న నిజముగఁ గన్నా. ౭౮
జీవుఁడు జగమున మరిగిన, వేవేగమె దేహమెత్తి విహరించునయా
జీవుఁడు తత్త్వముఁ జెందిన, నావెరవున బ్రహ్మమన్న యఱుగుడికన్నా. ౭౯
మారుతము మనసు నొకటై, సారెకుఁ గూడుండెనేని సమరస మొప్పం
జేరును బ్రహ్మపదంబున, నీరీతిని నెఱుకగన్న యినకులకన్నా. ౮౦
అంతర్లక్ష్యమునందున, మంతనతోఁ గూడి నీవు మార్గము గనినన్
సంతతము బ్రహ్మబోధం, బంతేరా యెఱుకగన్న యినకులకన్నా. ౮౧
నాసికముకొనను జిత్తశి, ఖాసిల్లును నందు నీదుభావము కుదురై
యాసచెడి నిల్చినంత న, దే సుఖమురా యెఱుకగన్న యినకులకన్నా. ౮౨

అన్నమయప్రాణమై తగుఁ, జెన్నుగఁ బ్రాణంబువలనఁ జెలఁగును మనసా
పన్నత జ్ఞానం బేకత, మెన్నఁగ నానంద మన్న యినకులకన్నా. ౮౩
నాసికముతుదను జూపులు, వేసారక నిల్పినేని వేగమె కళకుఁ
డాసును జిత్తం బంతట, నీసున మది మెఱుకగన్న యినకులకన్నా. ౮౪
స్థూలము కనుగొనఁదగు, లాలితముగ నందునాడు లలనయె సూక్ష్మం
బాలోఁగారణ మాంపై, ప్రేలెడికళ పురుషుఁ డన్న వినరా కన్నా. ౮౫
ఇంద్రియవృత్తులు మనసే, సందడిపడకుండ నిలిపి సమరస మొప్పం
బొందించుఁ దత్త్వమందున, నిందిరకృపయెఱుకగన్న యినకులకన్నా. ౮౬
వృత్తులు బన్నిన మనసగుఁ, బొత్తుగ నొకచోటఁ గూడి పొసఁగిన నెఱుకౌ
నిత్యము దానిని నెఱిఁగిన, యత్తఱి నది బ్రహ్మ మన్న యఱుగుడికన్నా.
కొందల మందఁగ నేటికి, సందేహము వీడి సంత సమరస మొప్పం
బొందును జిత్పద మందున, నిందిర నీ కబ్బురన్న యినకులకన్నా. ౮౮
సందేహ మేల వినుమా, పొందుగ నిన్నాళ్లఁ గూడి పొసఁగిన సుఖముం
జెందక విడువుము యంతట, నిందిరకృప గలుగునన్న యినకులకన్నా. ౮౯
ఎఱిఁగినపురుషుం డంతటఁ, దిరముగ మఱి యింటనున్నఁ దిరుగుచు నున్నం
బరతత్త్వంబునఁ జిత్తం, బిరవొందఁగ నిల్పురన్న యినకులకన్నా. ౯౦
తనువెల్ల వెదకనేటికి, గనుపాపలనున్నరూపు గనుఁగొనినంత
న్వినవన్న బ్రహ్మబోధం, బెనయించుర మెఱుకగన్న యినకుల కన్నా.
మాయపుజగమున సుఖ మని, యేమెడ విహరించుచున్న నింపొదవదయా
చేయుము గురుపదసేవను, నేయనువున నెఱుకగన్న యినకుల కన్నా.
తనువునఁ బుట్టిన మన మది, కనుఁగొని యది యణఁచి నీవు కాలాంతకునిం
గనుసన్న నెఱుఁగ ముక్తిర, మెనయఁగ మది నెఱుకగన్న యినకులకన్నా
ఇంతని విడిచినయంతనె, సంతోషముతోడ మనసు సమరస మానా
చింతలు వీడిన ఫల మిది, యెంతైనను నెఱుకగన్న యినకుల కన్నా. ౯౪
గంతులు వేయుచు సతతము, నింతులపొంతలను జేర నింపొదవదయా
సంతతము గురునిఁ గనఁదగు, నెంతైనను నెఱుకగన్న యినకులకన్నా.
ఇంద్రియవృత్తులు తానే, సందడిపడకుండ నిల్పి సమరస మొప్పన్
అందెడి తేజము తానే, యిందున మది నెఱుకగన్న యినకులకన్నా. ౯౬

అంతయుఁ దా నని యుండుమ, యంతకు మది నిల్వదేని నంతకు వెలియై
సంతోషమంది నిల్చిన, నంతేరా యెఱుకగన్న యఱుగుడికన్నా. ౯౭
జగమును బ్రహ్మము నందున, జగమందున బ్రహ్మముండుఁ జెందదు వానిన్
వగవక కనుమిా నీమది, నగణితముగ నెఱుకగన్న యఱుగుడికన్నా. ౯౮
కాయము నమ్మినయంతనె, మాయకు హిత వగుచుఁ జాల మమతలు గలుగుం
గోయుమి యరిషడ్వర్గం, బీయనువున నెఱుకగన్న యినకులకన్నా ౯౯
కనవలె విశ్వము మన మని, కొనవలె గురుపూజ సేసి కోమలపదముల్
మనవలెఁ జిత్పదమందున, నెనయఁగ మదినెఱుకగన్న యినకులకన్నా.
చిత్తము చిత్కళయందునఁ, బొత్తుగఁ గూడుండెనేని బొలఁతుకకృపచే
న త్తరు సంశయ మంతట, నెత్తెర యిది యెఱుకగన్న యినకులకన్నా.
యోగము వల్లనె చిత్తము, వేగమె కుమరొంది జ్ఞానవిభవముఁ గనురా
బాగుగ నంతయుఁ దానా, నీగతి మతి నెఱుకగన్న యెఱుగుడికన్నా.
కర్మము గతియే సత్యము, నిర్మల మగునీమబుద్ధి నిరతము దానిన్
అర్మిలి బెనఁగుచుఁ దిరుగును, మర్మము దైవంబుదాని మనుపురకన్నా.
కర్మమునఁ బుట్టి జీవుఁడు, కర్మము తనతోడుగాఁగఁ గాలము పుచ్చుం
గర్మవిహీనం బైనను, కర్మలమగు యోగమందు నిల్పురకన్నా. ౧౦౪
కర్మంబు నిండి యుండఁగ, నిర్మల మగుబోధనొంది నిలుకడఁగను నా
కర్మము విఫలం బైనను, మర్మము గని జ్ఞానసిద్ధి మనురా కన్నా. ౧౦౫
మనసు తిరంబుగ నిల్చినఁ, దనువెల్లను జ్ఞానమయము తలఁగక నిల్చుం
గనుసన్న నీవుగనుమిా, యెనయఁగ మది నెఱుకగన్న యినకులకన్నా౧౦౬
విశ్వం బంతయుఁ జిత్కళ, నశ్వర మగురూప మొంది నయ మెఱుఁగరయా
శాశ్వతపరమానందం, బీశ్వరకృప నెఱుకగన్న యినకులకన్నా. ౧౦౭
కరువలిఁ జూడఁగ బ్రహ్మం, బిరవొందఁగఁ గానిపించి యింపొనరించున్
మఱువక దానినిబొందుట, యెఱుఁగుర మది నెఱుకగన్న యినకులకన్నా౧౦౮
దేహం బంతయుఁ జిత్కళ, యూహింపుము మనసునిలిపి యుపరతి గనినన్
మోహము చెడికనఁబడురా,సోహంబని యెఱుకగన్న సొంపునఁగన్నా౧౦౯
మనసున వృత్తులు నిలిపెడి, యనువున్నది వినుము నీవు ననవరతంబుం
గనుఁగొని చిత్కళ యంతట, ననయించిననిల్పురన్న యినకులకన్నా. ౧౧౦

కర్మము చక్కన నైన, న్నిర్మలముగ యోగసిద్ధి నిరతము గల్గుం
గర్మము వితథం బైనన, కర్మము పొంతనె ఫలంబు గలుగుర కన్నా. ౧౧౧

బిందువు నాదము దేహము, పొందుగ నీరెంటి యందుఁ బొసఁగినకళ తాఁ
జెందిన బ్రహ్మము బయలే, యిందిర కృప నెఱుకగన్న యినకులకన్నా. ౧౧౨

వెలయును జిత్కళ యంతటఁ, దలపోయఁగ వేఱు లేదు తత్త్వమునందుం
బలు చింతలుడుగఁ దానై, యిలఁగనఁబడు నెఱుకగన్న యినకులకన్నా. ౧౧౩

చిత్తము చిత్కళఁ బొందిన, సత్తఁటి నీమనసు వృత్తి యీసుడిగి తగన్
హత్తును బ్రహ్మపదంబున, నెత్తెర యిది యెఱుకగన్న యినకులకన్నా. ౧౧౪

మనసును సుస్థిరమైనను, దనువు నదృశ్యంబు నొందుఁ దలఁపుడిగి తగం
గనఁబడుఁ దేజం బంతట, నెనయఁగ మది నెఱుకగన్న యినకులకన్నా ౧౧౫

గురుమాని బోధ చెప్పినఁ, బరఁగంగాఁ గర్మసిద్ధి ఫలమొనరించు
న్నిరతమ్ము నీమదినుంచుము, యెఱిఁగితివిర యెఱుకగన్న యినకులకన్నా ౧౧౬

కర్మగుణు తెఱుఁగుటకున్నై, మర్మము గ్రహచార మనుచు మార్గము దెలియ
న్నిర్మల బుద్ధులు దెలియుట, యర్మిలి నది తెలివిరన్న యనయముకన్నా ౧౧౭

నడుమఁ గొన్ని తప్పు లెక్కుడుగానున్న పద్యములు తీసివేయఁబడినవి. చివరఁ గొన్ని పద్యములు భావరహితములు, వ్యర్థశూన్యములు, కన్నాఁడని చివరఁ బెట్టి రచించిన యితరుల పద్యములు గలవు. అవియిందుఁ జేర్పఁబడలేదు. కవి పేరు లేదు, కన్నయ్యయేమో!

శ్రీరస్తు

తేర పా వ న శ త క ము.

— కర్ణాట తేరపకవి —

— సీ స ప ద్య ము లు —

శ్రీపార్వతీసూను సేవించి హరిపాదపద్మములకు మ్రొక్కి భర్గుఁ దలఁచి
శారదాభర్త కంజలిచేసి పద్మను గీర్తించి గిరిజకుఁ గేలుమొగిచి
పలుకులజవరాలిఁ దలచి సుపర్ణుని నుతియించి హనుమంతు మతిఁ దలంచి
వాల్మీకులకు బహువందనంబులుచేసి పారాశరుల నాత్మఁ బ్రస్తుతించి
సీసపద్యంబులను (జెప్పి వ్రాసి) చెలఁగ, శతక మొనరించి నీకిత్తుజగతి వెలయ
ననఘకర్ణాట తేరపావన నరేంద్ర, రమ్యగుణసాంద్ర దశరథరామచంద్ర ౧

శ్రీరామపదపద్మసారసంగ్రహమత్తమధుపాయమాన(సన్మానసుఁడను)
శ్రీరామనామ విశేష లేఖనసక్తకాయమానకరాంగుళాంచితుఁడను
అమలకర్ణాట (తేరప యనువాఁడను) నాంచారమాంబికా నందనుఁడను
బ్రాహ్మణాశీర్వాదపాత్రభూతుఁడ సూరిసేవనావా.........
......మనీషులలో పలఁ జేరుఁబొంది, నాఁడ నీకృపఁ గృతిచేసినాఁడఁ గోరి
నన్నుదయఁజూడు(మీకరుణాం)తరంగ, రమ్యగుణసాంద్ర దశరథరామచంద్ర!

మొదలఁ బురాణార్థములు వినితెలియఁగను గావ్యనాటకములగతులెఱుంగ
ఛందాదిలక్షణశాస్త్రంబు లెఱుఁగను సంధిసమాసోక్తిజాడలెఱుఁగ
(భావ)రసస్థాయిభావంబు లెఱుఁగను వృత్త్యలంకారప్రవృత్తు లెఱుఁగఁ
దత్సమతద్భవాంతర్గతాంధ్రమ్ముల భేదమ్ము లెఱుఁగ సమ్మోద మమర
నీపదధ్యానమున మతి నీకథావ, ధానమునఁ గైతచెప్పెదఁ బూని వినుము
అనఘ కర్ణాట తేరపావన నరేంద్ర, రమ్యగుణసాంద్ర దశరథరామచంద్ర 3

నిన్నెఱింగినుతింప నిగమాగమంబులు నేరవు బ్రహ్మాది నిఖిలదేవ
వరులెఱుంగఁగ లేరు వాచామగోచరచారిత్రుఁడవుసూటఁ గోరి నేను
నిన్నుఁ బూని నుతింపనేర్తునా నేర నట్లైన నూరక యుండ కాదరమున
నిన్నెన్నఁ బూనుట నేటికి నావాక్కు చెలఁగి పావనముగాఁ జేయఁగాదె
నిన్ను నెన్న నివాక్కులు నిన్నుఁజూడ, కన్నకన్నులుకన్నులా సన్నుతాంగ - యనఘ.

శ్రీరామ జయరామ సీతామనోహర కౌస్తుభమణిహార ఘనశరీర
తాటకాంతక పరంధామ కల్పితక్షేమ కామితప్రదనామ ఖలవిరామ
చిత్తగించి మదీయచిత్తమందువసించి నాకల్బిషము లోంచి నన్నుఁగావు
నీకన్న నన్యులీలోకంబునఁ గలేరు పాపంబులను బాప భయము లుడుపఁ
జపలచిత్తుండమత్తుండశఠుండనీచ,వర్తనుండ నెట్లు ప్రోచెదో(వరద)నన్ను-ననఘ
భానువంశాబ్ధి సంభవచంద్రమా హేమ రమణీయమణిదామ రామ రామ
బలవచ్ఛరౌఘనిర్దళితాసురస్తోమ రణరంగబలభీమ రామ రామ
మానిసన్నుతమహామహిమానుభవనామ రక్షితసుత్రామ రామరామ
కమనీయతరదేహకాంతినిర్జితకామ రాజితాభ్రశ్యామ రామ రామ
యాశ్రితాఖిలకల్పకారామరామ, సామగానక్ర...మరామరామ,యనఘ-
దండంబు నీకు వేదండసంరక్షక దండంబు కంజాతధవళనేత్ర
దండంబు నీకునస్మద్విజనస్తుతచర్య దండంబు సంతతౌదార్యధుర్య
దండంబునీకు మార్తాండవంశోద్భవ దండంబు కీర్తిసత్పిండితాశ
దండంబునీకుఁ గోదండకాండాన్విత దండంబు బ్రహ్మాండభాండజనక
దండమబ్ధిప్రభంజనోద్దామబాణ,దండమక్షయసాయకాంతరితతూణ-యనఘ-
మారీచదనుజవిదారణాస్త్రపరాకు భానువంశోత్తంస బహుపరాకు
తాటకాసుసమీరదదంశూకపరాకు పరమపావననామ బహుపరాకు
పాపభంజన జగత్ప్రథితచర్యపరాకు భవపాపమోచన బహుపరాకు
గాధేయసవనరక్షాదీక్షిత పరాకు పాషండమతదూష బహుపరాకు
పవనతనయానుమోదక బహుపరాకు, పంక్తికంధరసంహారబహు పరాకు-
దండంబు ఖండేందుమండనకోదండకాండఖండనబాహుదండ నీకు
వందనం బిందిరాసుందరీవదనారవిందసంగతదృష్టిశింద నీకు
జోహారు దేహాంతదేహవిమోహాభిదాహాభిధాననిధాననీకు
జేజె భూజోద్యాన రాజరాజద్గోత్రరాజకందర వేశ్మరాజనీకు
మ్రొక్కునిక్కుచెవుల్లక్కినెక్కుతూర్పు,దిక్కుదొరనేలువేల్పులదిక్క నీకు-ననఘ-
ఖలుఁడైన దయఁజూచికాతు వన్నందుకు రూపింపగాకాసురుండె సాక్షి
యరిపక్షుఁ డనియెన్న కాస్తీకరించుట కనుగతుండౌవిభీషణుఁడె సాక్షి
యాపన్నులగువారి నరసిరక్షించుటకును దండకారణ్యమునులె సాక్షి
హీనుఁడైనను జగన్మానితుఁ జేతు వన్నందుకు గుహుఁడె మున్ముందు సాక్షి
నీవు సర్వజ్ఞుఁడౌటనునిశ్చయించి, మెచ్చి ముద్రికహనుమకిచ్చిందె సాక్షి-

త్రిపురభీకరమహాదేవశరాసనభంగంబుచేసె నీబాహుబలము
క్షత్రకులాంతక జామదగ్న్య * * *
* * * * * * *
నీవైభవంబు
పరశురాముని భంగపఱచినప్పుడు చూడవలవదా నీరౌద్రకలితవృత్తి
సాకేతపురమహాసౌధాగ్రమునఁ జూడవలవదా నీభోగవర్తనంబు
కన్నుఁగవగల్గినందుకుఁ గాయమంది, ధాత్రిపైఁబుట్టినందుకు దండనుండి॥
కపులసైనికులుగాఁగైకొని వారిచేఁ బనులు చేయించిన ప్రాభవంబు
లఘువుగాఁ గొండఱాళ్ళను నీళ్ళఁదేలించియలఘుసేతువుగట్టినట్టి మహిమ
మానవాకృతిఁబూని దానవావలి నాజిఁ జంపివైచిన మహాసాహసంబుఁ
బాదరేణువుచేతఁ బాషాణ మింతిగా నోలిఁజేసిన యింద్రజాలవిద్య
నవరిదగ్గఱనేర్చితో యెఱుఁగమబ్బ, మాయకాఁడవు నిన్నెన్నమాతరంబె॥
ఘోరదరిద్రాంధకారంబడంప నీమంత్రంబు గ్రీష్మార్కమండలంబు
పరమపాపారణ్యభస్మంబుసేయ నీమంత్రంబు దావాగ్నిమహితకీల
నరుల సంసారాబ్ధిఁదరియింపఁజేయ నీమంత్రంబుదృఢయంత్ర మహితనౌక
ఘోరజాడ్యాహీంద్రవారం బడంప నీమంత్రంబు తార్క్ష్యసమాగమంబు
మహినినీనామమంత్రసమానమంత్ర,రాజమింక లేదుజనులకుఁదేజమొసఁగ॥
తపసినై నీనామజపముసేయఁగఁ గదా వాల్మీకి కడు దొడ్డవాఁడు నగుట
చెల్మి నీతోఁ గోరిచేసినందునఁ గదా యినజుండు కిష్కింధ కేలికగుట
దాసుఁడై నీయాజ్ఞ తలఁకొనిచేసినందునఁగదా హనుమంతుఁడనఘుఁడౌట
యెంచ నిన్నునాశ్రయించినందునఁగదా యవ్విభీషణుఁడుదీర్ఘాయుఁడగుట
కాకపోయిన వీర లీలోకమందుఁ
జెందుదురె యింతపదవి నిక్క జెందకున్న, యనఘ॥ ౧౫
మీనమై వారాశిలోన డాఁగినసోమకాసురుండను దైత్యు నరసి యందు
వధియించి మించి యవ్విధిచోదితంబుగా వేదంబులను దెచ్చి విధికినిచ్చి
బీజపూరితమునై తేజరిల్లెడునోడ మునుఁగకుండఁగఁబట్టి మునుపు మనువు
నందుపైనెక్కించి యఖిలలోకంబులుఁ బ్రళయకాలంబునఁ బ్రబలినట్టి
సాగరంబులునొక్కటై వేగముంప,నొక్కరుండవుభీతిలేకుండువౌర,యనఘ॥

విబుధు లంబుధి దర్వ విధిపంపునను బోయి మందరాచలము సమందగతిని
బెకలించి పలిమించి లకమకల్పషు చెత్తుకొనివచ్చి దానిసంలిన యెఱుంగ
కంబుధిలోనైన నది మునుంగఁగ దాని నెత్తిపట్టుటకు బత్తెమిలేక
కొండెత్తి మముఁబ్రోవు గోవింద గోవింద మాకెవ్వ రికదిక్కు లోకమందు
ననుచు వేల్పులు మ్రొక్కఁగా నపుడు కూర్మ
రూపమునఁ గొండమోయవే పేఁపునఁదు, ననఘ॥ ౧౯

మును హిరణ్యాక్షుఁ డంచనొప్పు నొకగొప్పరక్కసుండై తయును క్షుమిపాతి
వేల్పుల నని గెల్చి విశ్వమంతయుఁ దానె యేలుచుఁ ధరఁ జుట్టి కేలఁబట్టి
జలధిలోపలనైవఁ జనుచున్నఁ గనివాని వడినాఁచి త్రోవలోపల వరాహ
రూపంబు ధరియించి కోపంబుతోవాని నొప్పుఁ గొమ్మునఁ జిమ్మిదొమ్మిచేసి
రణములోమృతినొందించి ప్రణుతిచేసి, వేల్పులెన్నఁగఁబ్రోవవాపిశ్వమెల్ల,నన॥

కడఁగియంతట హిరణ్యకశిపుఁ డంచనువాఁడు హరిమీఁదఁబగఁబూనియరిగిసకల
దిక్కుల వెదకి తానెక్కడ నాతనిఁ గనలేక వేల్పుల గాసిచేసి
జగములేలుచునుండి సదమలాత్మకుఁడైన ప్రహ్లాదుఁడనుపుత్రవరుఁడుపుట్టి
హరిభక్తుఁడై జగంబంతయు హరినిండి యున్నవాఁ డనిన నెందుండెఁజూపు
మతనినని కంబముఁజూచినసందునృహరి,రూపమునఁబుట్టికొట్టవాపాపినతని,నన॥

వినుతింపఁ దగు విరోచనపుత్రుఁ డగుబలి బలవంతుఁడై జగత్ప్రభుతఁ బూని
సత్యధర్మముల కాస్పదుఁడునై శాస్త్రోక్త విధి జన్న మొక్కటి వేఁడ్కఁ జేయఁ
గశ్యపాత్మజుఁ డవై కడుగుజ్జరూపున నాతనిఁ జేరి విఖ్యాతిమీఱఁ
బుడమిమూఁడడుగు లప్పుడు దానముగఁగొని యఖిలలోకంబులనాక్రమించి
బలిని పాతాళమున నైచి బలవిరోధి
కఖిలసామ్రాజ్య మీయవా యవనివెలయ, ననఘ॥ ౨౦

భార్గవాన్వయ మతిపావనంబుగ జమదగ్నిమహాముని తపముపకును
శరచాపములు ఖండపరశువుఁ గరముల ధరియించి భూభారహరణమునకు
సంకల్పమొనరించి జగతీతలస్థితరాజలోకము నెల్ల నాజిలోన
మర్దించి మూఁడేడుమాఱులు తృప్తిచకుశపాణినై పితృగోత్రజులకు
రక్తమునఁదర్పణముచేసి రౌద్రవృత్తి,భూమికశ్యపునకుదారవోసినట్టి,యమల॥

పౌలస్త్యవంశసంభవరావణాదిరాక్షసబాధితామర సమితి దుగ్ధ
సింధుగర్భాంతరసీమభూభృత్కుండలీంద్రతల్పోపరి హేతుభూత

యోగనిద్రారతినుండిన హరిం జేరి తమపాటు దెల్పిన దశరథాభి
ధానవందనుఁడవై దశముఖు మర్దించి సీతతోఁగూడ సాకేతమందు
నుండుఁ బదునొకండు వేలేఁడు లందముగను,
బొప్పుటంచును రాముఁడై పుట్టితౌర, యనఘ! ౨౨

వసుదేవదేవకీవరగర్భమునఁబుట్టి రోహిణేయునితోడ మోహమమర
నందయశోద లానంద మొందఁగ మందఁదోలుచు గోపకులాలి గొల్వ
శకటతృణావర్త బకధేనుకాళింగ కంసాదివైరుల గర్వమడఁచి
పాండవహితముగాఁ బౌరవాన్వయులగు దుర్యోధనాదుల దురమునందు
ద్రుంచఁజేసి ధరిత్రిపై రామకృష్ణ
రూపములఁ దాల్చితౌర మున్నె పుడమిఁజాల, ననఘ. ౨౩

పరమైనధర్మంబు ధరనహింసయటంచు సకలాగమంబులు చాటుచుండ
హింసాస్పదంబులై యెలమిమీఱు మఖాదికర్మముల్బహుకష్టకరములనుచు
బౌద్ధాగమంబులు పాటించి తత్క్రియ సిద్ధంబుగాఁజేయ బుద్ధిదలఁచి
యొక్క జోలియు లేక యొకరితోఁగూడక యొకరితో మాటాడ కూరకుండి
ప్రజలు చెనుపాటుఁజూచుచు సుజనులెన్న
బౌద్ధరూపంబుఁబూనిన పరమపురుష, యనఘ. ౨౪

కలియుగాంతంబునఁ జెలరేఁగి యవనులు చలపట్టినక్రియా కలితధర్మ
కర్మముల్ నశియింపఁగాఁజేయుచును సాధుజనులబాధించుచు సంచరించు
వారిపైఁ గోపమవారితగతిఁజేసి వాజిపైనెక్కి దుర్వారఖడ్గ
ధారచే వారలతలలు డుల్లఁగఁజేసి దుష్టవర్తనజాత దోషముడుపఁ
గల్కితనమున జగములుగనినుతింపఁ, బెంపుదీపింప వెలసినవిమలచరిత, యన.

నాథభూతుఁడవై యనాథులకెల్లను బురుషోత్తముఁడవునై మూఁడులోక
ములు నేలువాఁడవై మునిచిత్తసేవ్యుఁడవై నీపదంబిచ్చు నంతదాత
వైదేవదేవుఁడవై నీవుండఁగా నల్పార్థముని మానవాధమాధ
ముని గొన్నిపల్లె లేలినవాని బేరుఁబెంపును లేనివాని గాపురుషు నొకని
సేవచేయుటకై కోరిపోవుచుందు, రయ్యయో యెంతమూర్ఖులీయవనిమేము, నన.

దేశదేశంబులఁ దిరిగి దుర్జనసేవచేసి దుష్టాన్నంబుమేసి కొండ
లాల్లె నీళ్లనుడాసి వేళ్ళతోఁ గుజములు పీకి వార్ధులు దాఁటి యేకతమునఁ
బుడమి వ్రచ్చుచు రాత్రులుమగనిశక్తితో మంత్రముల్చదువుచు యంత్రమూని

శవములమీఁద శ్మశానములోనుండి యాసచేఁ బనులిట్టు లానిచేసి
గాసిఁబొందిననొకగ్రుడ్డిగవ్వమైన, దొరకదాయెమజేమినీకరుణలేక, యనఘ॥
భిక్షమెత్తక తిని బీదనై యొకనాఁడు నదిపుట్టకుండిన నంబుద్రావి
పంచతిన్నెలమేను బఱచుక నైత్రోలుగప్పక పడియుండి కుప్పె తనకుఁ
జేదోడుగా నాఁకటి వాదోడుగా నీడ బంట్రౌతుగాఁ గాల్లి బండిగాఁగ
నూరచావడినుండి కోరుచుండును మహాదేశాధిపత్యంబు తెలివిలేక
మూర్ఖుఁడింతియకాక నీమూర్తిఁదలఁచి, నిన్నుఁబొందెదనఁడు తానింతయైన, నన
పుట్టినప్పటనుండి పొంచి బెబ్బులివలె మునురొప్పచుండు నీముసలితనము
జాడ్యమై నైరులచందాన దేహంబు బాధించుచుండు విరోధమూని
యేమూలడాగినఁ దామఱిపోనీక పట్టివేధించు నీపాడులేమి
భిన్నఘటంబునందున్న వారివిధాన నాయువు దిగజాఱు ననుదినంబు
నేమిసుఖమనుభవించెదరింకజనులు, వట్టికష్టమె నీవుచేపట్టకున్న, ననఘ.
తీవంచమోములదేవరమనవి మున్నాలించి వేల్పులయులమటలును
విని రక్కసుల మెక్కాదణిపదితేరులదొరకుట్టఁడై మునితోనఁబోయి
నల్లద్రావుడుమాఁక డుల్లనే సాతని జన్నంబునెఱవేర్చి చని బిఱాన
మినుసికదయ్యంబుమేటివిల్లునుమాఁడి నేలచూలిని బాళిఁ గేలువూని
యేలికలమిత్తిబాఁపనిమూలఁద్రోసి, నీముపెన్బొబ్బలుఁ జేరవే మోదమమర, నన.
అంతట మీయయ్య మంతనంబున నిన్ను నిలతేనిఁ జేయుట కిచ్చసేయు
నడిమిని కైకది సైఁపక నినుఁగాన కంపను దనచూలి నవనినేలఁ
బంపఁ బెన్మిటిని మున్పటిమాట నీటుగా వేఁడిన లేదనఁగూడ కలఁకు
పలవిఁపఁగని నీవు వనికి నయ్యిల్లాలుఁ దమ్ముఁడుఁ దోడురా నెమ్మినేగి
చిత్రకూటాచలప్రాంతచిత్రతోట, జాంతరంబున నుండవే యనుజభక్తి, నన,
గండకవేదండకాండారిఖడ్గశార్దూలభల్లూకాదిదుష్టజంతు
సంతానసంగతసరళతిందుకహరిచందనమందారకందరాళ
ముఖతరూత్కరవనమునిరక్షణాద్యృతి ఖరదూషణప్రముఖప్రశస్త
దనుజమర్దనధవనునకోపరావణప్రహితమాయామృగప్రహరణావ
సరసమాహృతసీతను నరసికొనుచుఁ, బంపఁజేరవె సుగ్రీవుపంపుసేయు, నన,
వరసమీరాత్మజవచనసంప్రీణిత సుగ్రీవుతో మైత్రి చొచ్చిచేసి
వాలినొక్కమ్మునఁ గూలనేసి తదీయపురికి సుగ్రీవుని దొరనుజేసి

నలుదిక్కులకు వానరుల సీత వెదకగాఁ బంపినవారిలోఁ బవనతనయుఁ
డంబుధిదాఁటి మహారంభమున లంకఁజొచ్చి యచ్చటసీత నచ్చువిూఱ
నరసిరక్కసులనుజంపిపురముగాల్చి,వచ్చిచెప్పినముదమందవామహాత్మ,యన.
అంతవానరులతో నతిశీఘ్రగతినేగి వారిధితటము నవారితముగఁ
జేరి సేతువుగట్టి ధీరాత్ముఁడై లంక ముట్టడివేయించి మొనసి కుంభ
కర్ణేంద్రజిన్ముఖ్య ఘనరాక్షసులతోడ రావణుఁ బరిమార్చి రావణాను
జన్మునకును రాజ్యసంపద నొసగూర్చి యనలముఖంబున జనకకన్య
నెలమిఁ గైకొని పుష్పకం బెక్కి యోధ్య
నేలవే తమ్ములనుగూడి యినకులేశ, యన. 3౪
పట్టాభిషిక్తుఁడై దిట్టతనీవున్న యవసరంబున నగస్త్యాదిమునులు
చనుదెంచి నినుఁగాంచి సంతోషమున నెంచి రావణకథ లెల్లఁగేవలముగ
వినుపించిపోయిన వెనుకరాజ్యముసేయుచుండి సీతను వనినుండఁ బనిచి
తురగమేధముచేసి ధరణిలో కవనిజ పోయినపిమ్మటఁ బుత్రకులకు
రాజ్యమిచ్చి సహోదరరాష్ట్రజనులు
గొలువ నిజపురిఁజేరవా కువలయేశ, యన. 3౫
అంకోలతరువు నయ్యంకోలబీజంబు లెలమితో మున్నాశ్రయించినట్లు
సూచికాజాలంబు లేచి చయ్యన నయస్కాంతోపలంబుతోఁ గలసినట్లు
మ్రోలనుండిన వృక్షమూలమునను జనించి యలరారు తీవె చెట్టల్లినట్లు
కాచ్చేటఁబుట్టిన యేఱులు నీటితోఁ గడునేగి వార్ధిలోఁ గలిసినట్లు
ఛేరి నిరుఁ బాయకుండెడు చిత్తవృత్తి
భక్తియని యెన్నఁబడు మానిపటలిచేత, ననఘ. 3౬
ఉదయంబునకు లేచి ముదముతో నీనామధేయంబుఁ బఠియించుదినముదినము
పరిశుద్ధుఁడైపోయి భక్తితో నీరూపు చూచిసంతోషించుమాపుమాపు
అనువేళలందు నీయాలయంబులు చుట్టి బడిబడివచ్చు నయ్యడుగులడుగు
లవనిసోకఁగ నీపదాంబుజంబులమ్రోల దండంబువెట్టినతన్నువుతనువు
కాకభత్క్యాన్నములుదిని కడుపువెంచి
తలఁచి నిర్గొల్వకుండినతనువుతనువె, యన. 3౭
కాశికాపురిఁజేరి కాయసంశుద్ధిగా విశ్వనాయకుని సేవింపలేదు
శేషాచలంబు సంతోషంబుగాఁజేరి వేంకటేశ్వరుని సేవింపలేదు

కాంచీపురంబున కంచిరగతివిూఱ వరదరాజును జూడనరుగలేదు
శ్రీరంగనాయకు సేవించుటకునెంచి శ్రీరంగమునుగోరి చేరలేదు
విూఱి నేఁజేయుపాప మేతీరునణఁగు
నీవు తప్పిన నా కెవ్వ రింక దిక్కు, అనఘ. 3౮

పాప మొనరింపనిసేయఁ బాఱరా దని యనియని బుద్ధిపూర్తిగా నదియెసేయు
నీత్రోవ నరుగరా దిదికష్టతర మని యనియని యాత్రోవ నరుగుచుండు
నీమాట లాడరా దిది మఱి చెడుగని యనియని యామాట లాడుచుండు
నీతిండి దినఁగరా దిదిదురన్నంబని యనియని యాతిండి దినుచునుండు
నరుఁడు నిలుపంగలేక దుష్కరపుమనసు
నతనిసేరిక్రిం ద్రోచెడో కుతలనాథ, యన. 3౯

పారంబులేని సంసారాటవిని జొచ్చి దిక్కెఱుంగక నేను దిక్కుగతులఁ
దిరుగుచు నిది దీని తెరువని యెఱుఁగక భ్రమియించుచుండుదు భ్రాంతిచేత
నిదిత్రోవ రక్షని యింపుతోఁ జెయ్యిచ్చి వెంటఁబెట్టక పోవ్వదంట లేఁడు
నీవు తప్పక నాకుఁ ద్రోవ చూపింపుము నాకు నీవేదిక్కు లోకమందు
నెందుకన్నను జెప్పెద ముందునీవు, దీనరక్షకనామంబుఁ బూనుకతన, నన.

నరుసాద్రిగుహాలలోపలనుండి తరులతాచ్ఛాదితవనకుంజసమితినుండి
యెండలో నెండుచుఁ జండమారుతహతిఁదూఁగుచు నీళ్లలోఁదోఁగుకొనుచు
వానలోఁ దడియుచుఁ గావలోమిడుకుచుమంచులోవణకుచుఁజంచలముగఁ
గొండలపై నేటిదండలఁ గోనలమేనుల నలయించి మించి తపము
చేయనేటికిఁదనయింటిచాయనుండి,మనసునిన్నంటఁజేసినఁగనఁడెముక్తి,యు.

మేఘంబునుండి భూమికి జాలువర్షధారల రీతి జడలు భూస్థలినివ్రాలఁ
బాదాగ్రమునవిల్చి పవను నిరోధించి యుపవాసముల మేను నొలఁగఁజేసి
ఖేచరీప్రముఖార్యసూచితముద్రలు చూచుచుఁ దమలోనఁ జోద్యమందు
చుందు రింతియెకాక ముందెందుఁజెడకుండు త్రోవఁజూడఁగ లేరు భావమందుఁ
బొందఁజేయుచు సచ్చిదానందమయుఁడ
వైననీమోక్ష మందరే మానివరులు, అనఘ. ౪౦

స్ఫటికోపలమువలె స్వచ్ఛుఁడౌనాత్మని గ్రమ్మకమ్మాయ వికారుఁ జేయ
నతఁడు తన్మయుఁడునై యామెతోఁగలయికమనసనుకొంచుకునుమమరమీఱఁ
గనిపించినంత నాతనయుఁడు తనతండ్రివలె జగంబంతయుఁ గలయ నిలిచి

రహీనవద్వారపురంబు లన్నియుఁ గట్టుకొని యిరువురాండ్రను దనుపరిగ్ర
హించివారలతోఁగూడి మించి తనకు, డీటు లేరనిగర్వించె దినదినంబు,నన.
అయిద్దఱాండ్రలో నాప్తురాలై ప్రవృత్తనుభార్య మగనితో నెనసియుండు
నెడతెగకుండ నిర్వృత్తను రెండవభార్య సకృద్భర్తృభావ మెఱఁగి
మెలఁగుచుండును నిట్టు లెలమినుండఁగఁ బ్రవృత్తికిఁబుట్టిరమ్మహాతేజులగుచు
మోహకామాదికపుత్రులు పలువురు పిన్నదానికిని వివేకముఖ్య
సుతులు పెక్కండ్రు జనియించి రతుల మతులు
నుర్విపై నిండి మోహాదు లుండిరప్పు, డనఘ. ౪౪
అంతమీఁదటఁ గనిష్ఠాత్మజు లరుదెంచి తాముండ నెలవు లిద్ధరణిఁగాన
కన్నిదేశములు వా రాక్రమించుటఁ జూచి కడునల్గి వారితోఁగలహమూని
పోరాడి బలిమిచే ధీరులై యొకకొన్ని పురములు విడిపించి భూరిశక్తి
నందంద వసియింప నదియు సైఁపక సైన్యయుక్తులై కామాదు లూరనూర
వెదకివారలఁదఱుముచు విశ్వమంత, తామయైనిండియుండి రెంతయుమదించి॥
కాముండు రతిఁగూడి ఘనసూనశరముల నలయించుచును లోకములఁ జరించెఁ
గ్రోధుండు హింసతోఁ గూడుక నొకరిపై నొకరల్గి పోరాడుచుండఁజేసె
లోభుండుతృష్ణతో లోలుఁడై యాడుచుఁబరులసొమ్ములమీఁద బాళిగొలిపె
మోహుండు భ్రాంతితో ముచ్చటాడుచువచ్చి యందఱకన్నిపై నాసనిలిపె
నప్పుడేమని చెప్పుదు నవనిలోన, నరులు చెడిభ్రష్టులైపోవుటిరవుమీఱ,నన.
ఇది రాత్రి యిది పగ లిది పర్వమని యెన్న కంగనాలింగితు లైనవారుఁ
గోపంబు చేసినఁ బాపమంచనక యందఱిమీఁదఁ గోపంబు నెఱపువారు
నొకరిసొమ్మెత్తుక నుఱుకరాదనక నందఱిసొమ్ము లెత్తుక నుఱుకువారుఁ
బుత్రదారాదికపోషణనిరతులై యెడఁబాయలేక లోనడలువారు
చి చెడిపోయి రెల్లెడవిశ్వమందు, నన॥ ౪౭
వేశ్యాలయంబుల విమలాసవాస్వాదగ ... ... లోఁ
బట్టెమంచము మీఁదఁ బవళించి రాత్రు లిప్పగిది
... ... జపమాలపూసలెన్ను
చాత్మవేత్తల మని యంతే ... ...
...రులమోసపుచ్చుచు భ్రాంతిగొల్పు, చర్థసంగ్రహ మొనరిం ౪౮
ఈరీతి ... ... చాగఁజూచి

వస్తువివేకుని వకదిక్కు శాంతుని నొకదిక్కు సంతోష ...
... ... చ్చియమనియమాదులఁ గ్రమముమీఱ
విద్యాసహాయులై ... ... రు
మఱియుఁ దనుగూడిరాఁగ నమ్మకముతోవి,
... ... జూచి కాముఁడులోలోనఁగరఁగఁ దొడఁగ
శాంతుని త ... ... ప్పడంగ
సంతృప్తుఁడెదురాఁ జనుదేరఁ గని లోభుఁడ ...
దూరంబుగాఁజూచి మోహుండుభీరుఁడై మూలఁదూఱ,
యందఱునుముక్తులైరి మున్నుందునొంది. ౭౯

తరునరపురజంతుపరిపూర్ణమగువిశ్వ మంత యసత్యమం చరసి భోగ
ములు మేఘగతతటిత్తులవలెఁ జంచలం బులునం చెఱింగి యంబుపుసతప్త
లోహంబుపైఁబడి లోలోన నడఁగిన ట్లాయువు తనువులో నడఁగిపోవు
నం చెఱింగియెఱింగి యహికంఠగతమునై భేకంబు దంశవ్యపేక్షఁజేసి
నటులు కాలాహిగ్రస్తుఁడై యజ్ఞుఁడాత్మ
భోగములుగోరుతనపోవుపోక దెలియ, కనఘ॥

సకలార్థములును నార్జనచేసి మనుజుఁడు దేహంబుఁ బోషించు దినదినంబు
నది దానికేకాక యాదేహికంటదు నతఁడు నిల్లెపుఁడో టాత్మజాను
జాదులేకస్థానజనితులైనను నదీకాష్ఠంబులట్టుల కలసి నంత
కూటంబువలె నుండి గుప్పునఁ దమతమ త్రోవలఁబోదురు తొలుతఁజేసి
కొనినకర్మంబులకు ననుగుణములైన
ఫలములందుచుఁ బుట్టుచుఁ బోలియుచుంద్రు, రనఘ॥ ౮౧

తరుమూలముననుండి జరుగునీడయుఁబోలి సిరి మూలనుండియు జరుగుచుండు
నీరుపైఁ గరడు జన్మించి లయించిన గతిఁ బుట్టి వయసందె కలసిపోవు
స్వప్నలబ్ధంబైన వసుసంచయముఁలీలఁ దరుణులపొం దలథ్యంబునొందుఁ
గట్టగాఁ దినఁ దటాకమువారిగతి నాయు వల్పమై దినగతి నరుగుచుండుఁ
దలఁప సంసృతి జగతి గంధర్వనగరు
మాడ్కినిమిషములో మాయమగుచుఁ బోవు, ననఘ॥ ౮౨

కేవలాహంకారభావంబుచే నను నాయిల్లు నాసేల నాధనంబు
నాబిడ్డ లని చాల నమ్మి యిమ్ములరక్త మాంసమజ్జాస్నాయుమయము నైనఁ